ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
6-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 219 పేజీలు: 10+4 వెల: 6.50

'భారత్‌లో ఉండి
రాజకీయ వ్యాఖ్యలు వద్దు'!
నా కుమారుడే
'సీక్రెట్ వెపన్: ట్రంప్
5

## భారత్‌లోనూ 'సింగపూర్'ల సృష్టి

### సింగపూర్ ప్రధాని వాంగ్‌తో భేటీ తర్వాత పిఎం నరేంద్ర మోడీ



గురువారం సింగపూర్ పిఎం వాంగ్‌ను ఆత్మీయ ఆలింగనం చేసుకున్న ప్రధాని మోడీ

**సింగపూర్‌సిటీ,సెప్టెంబరు 5:** సింగపూర్‌లాంటి అనేక నగరాలను తయారుచేసే లక్ష్యంతో భారత్ ఉందని, లక్ష్యసాధనలో సింగపూర్‌తరహా అనేక నగరాలను రూపొందించాలని భారతావని మొత్తం కోరుకుంటున్నదని ప్రధానిమోడీ అన్నారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో నిర్వహించిన ద్వైపాక్షిక చర్చల సందర్భంగా మోడీ మాట్లాడారు. రెండురోజులపర్యటననిమిత్తం సింగపూర్‌కు వచ్చిన మోడీ ప్రాంతీయ అంతర్జాతీయ అంశాలపై సుదీర్ఘ చర్చలుజరిపారు. మంత్రివర్గ రౌండ్‌టేబల్ సమావేశాలు కూడా జరిగాయి. వృత్తినైపుణ్యం, డిజిటైజేషన్, మొబిలిటీ, సెమికండక్టర్, అడ్వాన్స్ మాన్యుఫాక్చరింగ్, కృత్రిమ మేథ, హెల్త్‌కేర్; సైబర్ సెక్యూరిటీ రంగాల్లోపరస్పర సహకారానికి ఒప్పందం జరిగిందని అన్నారు. ఇక ప్రతినిధిబృందం స్థాయిలోకూడా చర్చలు పూర్తిగా కొనసాగాయని అన్నారు. భారత్ సింగపూర్‌లమధ్య అనేక ఒప్పందాలు, ఒడంబడికలు కూడా జరిగాయి. డిజిటల్ టెక్నాజీస్, హెల్త్‌మెడిసిన్, విద్యా సహకారం,

>>2

## నేటి తరం అద్భుత ఆవిష్కరణ 'ఎఐ'

### విప్లవాత్మక మార్పులకు కేరాఫ్ హైదరాబాద్

### దేశంలో కృత్రిమ మేధకు చుక్కానిగా తెలంగాణ

### గ్లోబల్ ఎఐ -2024 సదస్సును ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి

### 200 ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు: శ్రీధర్‌బాబు

### స్టార్టప్‌లు, దిగ్గజ టెక్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం 26 ఎంఒయులు



గురువారం హైదరాబాద్‌లో జరిగిన గ్లోబల్ ఎఐ సదస్సులో పాల్గొన్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్5:** సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అని కొనియాడారు. హైదరాబాద్‌లో హెచ్ఐసిసిలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గ్లోబల్ ఏఐ -2024 సదస్సుకు సిఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు 2వేల మంది వివిధ దేశాలకు చెందిన సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. మేకింగ్ ఏఐ వర్క్ ఫర్ ఎవరీ వన్' అనే థీమ్‌తో సదస్సును రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. తొలిసారిగా హైదరాబాద్‌లో ఏఐ గ్లోబల్ సమ్మిట్ జరుగుతోంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయని, అవి ఆశలతో పాటు భయాన్నీ కూడా తీసుకొస్తాయని తెలిపారు. సాంకేతికత,ఆవిష్కరణ లేకుండా సమాజంలో ఏ మార్పు జరగదన్నారు. మొదట రైలు,ఇంజన్ ఆవిష్కరణ తర్వాత ప్రపంచ పూర్తిగా మారిపోయిందన్నారు. విమానం ఆవిష్కరణతో ప్రపంచ స్వరూపమే మారిపోయిందని పేర్కొన్నారు. ఇదేక్రమంలో కరెంట్,బల్బు,టీవీ,కెమెరా,కంప్యూటర్–ఇవన్నీ ప్రపంచగతిని మార్చడంలోకీలక పాత్ర పోషించాయన్నారు.

>>2

## 'నామినేటెడ్' భర్తీకి కాంగ్రెస్ కసరత్తు



### పార్టీ బలోపేతానికి పని చేసినవారికే ప్రాధాన్యం

**హైదరాబాద్, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు మొదలు పెట్టింది. తెలంగాణలో అధికారంలోకి తీసుకొచ్చేందుకు పనిచేసిన కార్యకర్తలు నామినేటెడ్ పోస్టులపై ఆశలు పెంచుకొని కన్నులు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలు, ఆశాఢమాసం అంటూ ఇన్నాళ్ళు వాయిదా వేస్తూ వచ్చారు. మరోవైపు బిఆర్ఎస్ నుంచి వలస వచ్చిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి, కె.కెకు శాసనమండలి చైర్మన్ కుమారుడికి నామినెటెడ్ పోస్టు ఇవ్వడం కాంగ్రెస్ శ్రేణులలో అసంతృప్తి పెంచింది. కాంగ్రెస్ అదిష్ఠానం కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను గుర్తించి నామినేటెడ్ పదవులు ఏకపక్షంగా ఒకే వ్యక్తి నిర్ణయం తీసుకోకుండా సమిష్ఠి నిర్ణయాలను ప్రోత్సహించే దిశగా మార్గనిర్ధేశనం చేస్తున్నది. ఇందులోభాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శ్రీధర్‌బాబులు నామినెటెడ్ పదవులకు అర్హులను గుర్తించేందుకు ఎంపిక ప్రక్రియను చేపట్టనున్నారని తెలిసింది. రాష్ట్రంలో భారీ వర్షాలు వరదలు పడుతుండటంతో వీరంతా సహాయక,పునరవాస ప్రక్రియలో మునిగితేలుతుండటంతో నామినెటెడ్ పదవులు పొందే వ్యక్తులును ఎంపిక కొంత జాప్యం జరుగుతున్నా నాయకులు అదే పనిపై దృష్టిని కేంద్రీకరించినట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇప్పటి వరకు 37 మందికి కార్పొరేసన్ చైర్మన్ పదవులు ఇచ్చారు. మరో విడుత కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వడానికి సిద్దం అవుతోన్నది. సామాజిక సమతుల్యత పాటించి ఈ పదవులు భర్తీ చేయాల్సి ఉంది. నామినేటెడ్ పదవులు కోరుకునే కాంగ్రెస్ నాయకులు అధికంగా ఉండటంతో పార్టీ నాయకత్వం ఆచితూచి ముందుకు పోతున్నది. పార్టీ బలోపేతం చేసినవారికి మాత్రమే పదవులు దక్కాలని యోచనలో కాంగ్రెస్ కసరత్తు చేపట్టింది. ఎమ్మెల్యేలకు కూడా కార్పొరేషన్ పదవులు ఇచ్చేందుకు ప్రతిపాదనలు చేసినా హైకామాండ్ మాత్రం ప్రతి నాయకుడికి కార్యకర్తకు పదవులు ఉండాలని ఒకరికే రెండేసి పదవులు ఇవ్వడం తగదని హెచ్చరిస్తున్నది. హైకమాండ్ నిర్ణయం మేరకు ఎమ్మెల్యేలకు నామినేటెడ్ పదవులు ఇవ్వడం అంత సులభం కాదని ఢిల్లీలో అత్యంత కీలక నాయకుడికి సన్నిహితుడైన వ్యక్తి వ్యాఖ్యానించారు. ఆర్టీసి,పౌరసరఫరాలశాఖ,మూసి సుందరీకరణ తదితర

>>2



ఘటనాస్థలంలో పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆయుధాలు, ఇతర సామాగ్రి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో

## తూటాల మోత

### రఘునాధపాలెం ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి

### ఇద్దరు పోలీసులకు తీవ్రగాయాలు

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక ఏజన్సీలో సుధీర్ఘకాలం తర్వాత మావోయిస్టులు మళ్లీ తమ ఉనికిని చాటుకునేందుకు చేసిన ప్రయత్నం వికటించింది. మావోయిస్టుల సంచారంపై పక్కా సమాచారం అందుకున్న పోలీస్‌శాఖ భారీ ఎన్‌కౌంటర్‌కు తెరలేపింది. గురువారం తెల్లవారుజామున పినపాక ఏజెన్సీలోని రఘునాధపాలెం గ్రామసమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోలు మరణించారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మావోల కోసం కూబింగ్ నిర్వహిస్తూ పినపాక, గుండాల అటవీప్రాంతంలో సంచరిస్తున్న గ్రేహ్యాండ్స్ బలగాలకు మావోయిస్టు కమిటీ సభ్యులు తారసపడ్డారు. పోలీసులను గుర్తించిన మావోలు కాల్పులు

>>2


### ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై 'సుప్రీం' తీర్పు రిజర్వు

5

## వేరే రాష్ట్రాల్లో చదివితే నాన్ లోకలా?

### ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ప్రవేశాలు చేయాలి

### మెడికల్ సీట్లలో స్థానికత వివాదంపై హైకోర్టు తీర్పు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్5:** రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు సంబంధించి స్థానికత వివాదంపై పూర్తి స్థాయి వాదనలను విన్న హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. స్థానికులంతా స్థానిక కోటా కింద అర్హులేనని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టత ఇచ్చింది. స్థానికులు ఎవరనే అంశంపై సరైన మార్గనిర్దేశకాలు లేవని ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిర్ధారనకు సరైన మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ప్రవేశాలు కల్పించాలని హైకోర్టు తీర్పు వెలువరించింది. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని ఆదేశించింది. నీట్ మెడికల్ సీట్ల అడ్మిషన్ల నిబంధనలను సవరిస్తూ రూల్ '3ఏ' ను జత చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో 33ను జారీ చేసింది. ఈ సవరణ ప్రకారం 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు తెలంగాణలో తప్పనిసరిగా చదివి ఉన్నవాళ్లు మాత్రమే స్థానిక కోటా కింద వైద్య సీట్ల భర్తీకి అర్హులు. దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పలు పిటీషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావుతో కూడిన ధర్మాసనం విచారణ కొనసాగించింది. తెలంగాణలో పర్మినెంట్ అడ్రస్ ఉండి కేవలం రెండేళ్లు వేరే రాష్ట్రాల్లో చదివినంత మాత్రాన వాళ్లు నాన్ లోకల్ ఎలా అవుతారని ప్రభుత్వ న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. పిటీషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు బి.మయూర్‌రెడ్డి, డి.వి. సీతారామయ్య తదితరులు వాదనలు వినిపించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనల సవరణ వల్ల స్థానికలకే ఎక్కువ నష్టం వాటిల్లుతోందన్నారు. ఇతర రాష్ట్రాలవారితో పాటు భారతీయ మూలాలున్న ప్రవాసులు ఇక్కడ 4 ఏళ్లు చదువుకుంటే 85 శాతం స్థానిక కోటా కింద అవకాశం దక్కించుకుంటున్నారు. దీనివల్ల తెలంగాణలో పుట్టిపెరిగిన వారికి నష్టం వాటిల్లుతుందన్నారు. స్థానిక కోటా ఇక్కడ నివాసం ఉన్నవాళ్లకే అడుగుతున్నామని, చదువుకున్నవారు అన్న దానిపై అడగడం లేదన్నారు. ఉద్యోగులు బదిలీ కావడం వంటి

>>2

## వరద ప్రాంతాల్లో పర్యటనకు కేంద్ర బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్5:** భారీ వర్షాలు,వరదలతో రాష్ట్రం అతలాకుతలమైంది. వరదలతో మునిగిన ప్రాంతాలు ఇంకా కోలుకోలేదు. పలు జిల్లాల్లో ఇండ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. పలు కాలనీలు,పలు గ్రామాల్లోని బస్తీలు ఇంకా నీటిలో మునిగి ఉన్నాయి. పశు సంపద దెబ్బతిన్నది. 20కి పైగా ప్రజలు మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నష్టాన్ని స్వయంగా పరిశీలించి తెలుసుకునేందుకు కేంద్ర అధికారుల బృందం రానున్నంది. ప్రస్తుతం



గురువారం ఖమ్మంలో వరద బాధితులను పరామర్శిస్తున్న మంత్రి పొంగులేటి

ఏపీలో పర్యటిస్తున్న కేంద్ర బృందం అక్కడ పర్యటన ముగిసిన తర్వాత తెలంగాణ రాష్ట్రానికి రానుంది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో అపార నష్టం సంభవించింది. ఖమ్మం–మహబూబాబాద్ జిల్లాల మధ్య జాతీయ రహదారి పూర్తిగా ధ్వంసమైంది.వరద ఉధృతికి ములకపల్లి వంతెన పూర్తిగా కొట్టుకుపోగా రెండు జిల్లాల మధ్య ఐదు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. వందలాది ఎకరాల్లో పంటలు ధ్వంసమయ్యాయి. పొలాలు బాగు చేసుకుని మరోపంట వేయాలంటే తమ తరం కాదని,ఇలాంటి తరుణంలో ప్రభుత్వమే చేయూత నివ్వాలని

>>2

## తెగిన చెరువులకు మరమ్మతులు



### టెండర్ ప్రక్రియ మొదలు పెట్టండి: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:** భారీ వర్షాలకు తెగిన చెరువు కట్టలు, కాలువలు పునరుద్దరణకు సత్వరమే షార్ట్ టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఎర్రమంజిల్ కాలనీ జలసౌధలోని నీటిపారుదలశాఖ కార్యాలయం నుంచి అధికారులతో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.చెరువుల కాలువల మరమ్మతుకు పాలనపరమైన అనుమతులు గురువారం సాయంత్రానికి పూర్తి చేయాలని ఆయన సూచించారు. అనుమతులు పొందిన వెంటనే నిబంధనలు పాటిస్తూ ఆన్‌లైన్‌లో అప్లేచేయాలని మంత్రి ఆదేశించారు. వరదల వల్ల కలిగిన నష్టం పూర్తిగా అంచనా వేయాలని మరమ్మతులు అసంపూర్తిగా ఉండకూడదని నాణ్యతాప్రమాణాలు పాటిస్తూ పూర్తి స్థాయిలో చేయడానికి అవసరమైన నిధులు కేటాయించేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్దంగా ఉందని ఉత్తమ్ వివరించారు. విపత్తు సమయంలో నీటిపారుదలశాఖ ఉద్యోగులు కలిసికట్టుగా ఒక టీమ్ వర్క్‌చేయాలని ఎవరు కూడా విధులను ఉపేక్షించకూడదని ఆయన హితవు చెప్పారు. ప్రమాదసంకేతాలు కనపడితే వెంటనే పైస్థాయికి సమాచారం క్షేత్రస్థాయి సిబ్బంది తెలుపాలని క్షేత్రస్థాయి నుంచి వచ్చిన సమాచారం పట్ల పైస్థాయిలోఉండే అధికారులు ఉదాసీనత ప్రదర్శించకూడదని ఆయన హెచ్చరించారు. ప్రాజెక్టులకు చెందిన రెగ్యులేటర్లు, షెట్టర్లు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుఉండాలని మంత్రి ఆదేశించారు. జలాశయాల సామర్థ్యంకు అనుగుణంగా నీటి నిల్వలు నిర్వహించాలని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలి పారు. ప్రాజెక్టుల భద్రతకు పెను ముప్పు కలిగించే విషయం ఎవరు చెప్పినా సాంకేతి

>>2

## ప్రస్తుతం రాష్ట్రంలో ఓటర్లు 3,33,27,304

### జనవరి 1 నాటికి 18 యేళ్లు నిండేవారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి: సిఇఒ సుదర్శన్‌రెడ్డి



గురువారం హైదరాబాద్‌లో మీడియాతో సిఇఒ సుదర్శన్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్5:** జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి కోరారు. గత నెల 20న ప్రారంభమైన ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. బిఆర్‌కేఆర్ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.అక్టోబర్29న ముసాయిదా జాబితానుప్రకటించి.. నవంబర్28 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని,జనవరి 6న తుది జాబితా

>>2

## జలాశయాలకు జలకళ





### భారీ వర్షాలకు నిండిన పెద్ద, మధ్య, చిన్నతరహా జలాశయాలు

### తాలిపేరు 15 గేట్లు ఎత్తివేత

### ధవళేశ్వరం వద్ద పెరిగిన నీటి మట్టం

### ఎస్సారెస్పీ గేట్లు మూసివేత

### సింగూరులో తెరిచిన 2 గేట్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత వారంరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి,కృష్ణా వాటి ఉపనదులపై ఉన్న జలాశయాలు నిండు కుండల్లా మారినాయి. గోదావరి బేసిన్‌లో ఉన్న పదిమేజర్ ప్రాజెక్టులు28మీడియం జలాశయాలు పూర్తిస్థాయి నీటితో నిండాయి.కృష్ణా బేసిన్ కూడా జలకళతో సంతరించుకొంది. నిజాంసాగర్ జలాశయం మూడు గేట్లు ఎత్తి నీటిని మంజీరా నదిలోకి నీటిని వదులుతున్నారు. జలాశయం పూర్తి నీటి మట్టం 17.802 టిఎంసిలు కాగా అందులోకి 17.079టిఎంసిలనీరు వచ్చిచేరింది.సింగూరు ప్రాజెక్టు 4,6గేట్లు రెండింటిని మీటరున్నర పైకి ఎత్తి 16284క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు. 2822 క్యూసెక్కుల నీరు విద్యుత్ తయారీకి వదిలారు. మొత్తంగా సింగూరులో గరిష్ఠంగా నీటి నిల్వ సామర్థ్యం 29.917టిఎంసిలు కాగా అందులో 28.56టిఎంసిలు నీరు వచ్చి చేరింది. ఎస్సారెస్పీ లో గరిష్టంగా 80.5టిఎంసిలు కాగా అందులో 73.749 టిఎంసిలు నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం

>>2

## విద్యుత్ ఉద్యోగులు రూ.15 కోట్లు విరాళం

### అరబిందో ఫార్మా కంపెనీ రూ.5 కోట్లు, ఎఐజి నాగేశ్వర్‌రెడ్డి రూ.కోటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్5:** తెలంగాణలో వరదబాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రైవేటు సంస్థలు కూడా ముందుకొస్తున్నాయి. తాజాగా విద్యుత్ శాఖ ఉద్యోగులు తమ ఒక రోజు మూలవేతనం విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు.అన్ని స్థాయిల

>>2



గురువారం హైదరాబాద్‌లో గ్లోబల్ ఎఐ సదస్సును ప్రారంభిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు

# నేటి తరం అద్భుత ఆవిష్కరణ 'ఎఐ'

>> టెలివిజన్, కంప్యూటర్లు, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ చూడటం మన తరం చేసుకున్న అదృష్టమన్నారు. ఇవాళ ప్రపంచ సాంకేతికరంగంలో వచ్చిన అత్యుత్తమ ఆవిష్కరణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అని స్పష్టం చేశారు. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా కొంత భయం నెలకొంటుందని, అది మన జీవితాన్ని ఎలా మెరుగుపరుస్తుంది అనే విషయంతో పాటు ఉద్యోగాలు పోతాయా అనే భయం ఉండటం సహజమన్నారు. దేశ చరిత్రను పరిశీలిస్తే, గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని సరిగ్గా అనుసరించలేకపోయామన్నారు. భారతదేశ భవిష్యత్తు గురించి మనం ఆలోచిస్తే... విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదన్నారు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశామన్నారు. నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరిగిందన్నారు. ఆవిష్కరణలకు సిద్ధంగా లేదన్నారు. హైదరాబాద్‌లా మరే నగరం పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధంగా లేవన్నారు. ఇందుకు సంబంధించిన సవాళ్లను స్వీకరించడమే కాదు, భవిష్యత్తును సృష్టిస్తామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై మా చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదని, ఇప్పటికే ఆర్టిపిషియల్ ఇంటెలిజెన్స్ కోసం చాలా చర్యలు తీసుకున్నామన్నారు. సిటీ ఆఫ్ ది ఫ్యూచర్‌కి మీ అందరికి స్వాగతమన్నారు. మనమందరం కలిసి కట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం, ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప ఎఐ హబ్‌గా తీర్చిదిద్దే సంకల్పంతో మీరంతా భాగస్వాములు కావాలని సదస్సుకు హాజరైన వారిని ఉద్దేశించి పిలుపునిచ్చారు. ప్రసంగం ముగిసిన తర్వాల రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. రోడ్ మ్యాప్‌లో 25 కార్యక్రమాలను ప్రభుత్వం పొందుపరిచింది. అంతకు ముందు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విప్లవంలో ముందంజంలో ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ఈ విప్లవంలో కేవలం పాల్గొనడం మాత్రమే కాదు, దానిని నడిపిస్తోందన్నారు. రాష్ట్రం సంవత్సరానికి 11.3శాతం ఆర్థిక వృద్ధిని సాధించడంతో, మొత్తం రాష్ట్ర స్థూల ఉత్పత్తి(జిఎస్‌డిపి) 176 బిలియన్ డాలర్లుగా చేరందని, త్వరలోనే ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగం లక్ష్యంగా ముందుకు దీసుకెళ్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ఏఐ వ్యూహానికి కేంద్ర బిందువు హైదరాబాద్ సమీపంలో 200 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడిన ఏఐ సిటీ, ఇది ఏఐ పరిశోధన, అభివృద్ధికి అంకితం చేయబడిన హబ్‌గా రూపొందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు తెలంగాణను గ్లోబల్ ఏఐ చుక్కానిగా నిలబెట్టడానికి అత్యాధునిక కంప్యూట్ ఫెసిలిటీస్, విస్తృత డేటా సెంటర్లు, సుస్థిర కనెక్టివిటీని అందిస్తోందన్నారు. ఈ ఏఐ సిటీ నూతన ఆవిష్కరణలకు పుట్టినిల్లు అవుతుందని, టెక్నాలజీ శక్తి సామర్థ్యాన్ని దృఢంగా నిలపడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఏఐ సిటీలో ఒక స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించడానికి కూడా మేం ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఏఐ అభివృద్ధిని సమర్థవంతంగా నిర్వహించడానికి తెలంగాణ ఏఐ పాలన వ్యవస్థను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించిందని చెప్పారు., ఏఐ తప్పుదోవ పట్టించే సందర్భాలు, డీప్ ఫేక్స్, ఏఐ అధారిత తప్పుడు సమాచారాన్ని నిరోధించడానికి నియంత్రణలను కలిగి ఉండే విధంగా ఆ పద్ధతిని రూపొందిస్తునానమని వెల్లడించారు. ఏఐ ద్వారా తెలంగాణను ప్రపంచ మేధోశక్తి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు పటిష్టంగా రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఏఐ సిటీ నిర్మాణం పూర్తయ్యేంత వరకుశంషాబాద్ తెలంగాణప్రపంచ వాణిజ్యకేంద్రం 2 లక్షల చదరపు అడుగుల అన్ని సౌకర్యాలతో కూడిన కార్యాలయ స్థలాన్ని ఆధారిత కంపెనీ కోసం అందిస్తుంది ఏఐ ఆధారిత తెలంఆణ కింద పేర్కొన లక్ష్యాలను సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ ప్రైవేటు రంగ సంస్థలు, విద్యాసంస్థలు ,దిగ్గజ టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు, లాభాపేక్షలేని సంస్థలతో 26 అవగాహన పత్రాలు(ఎంఓయు) కుదుర్చుకుంది. ఈ అవగాహన పత్రాలను ప్రధానంగా7విభాగాల్లో కుదుర్చుకున్నారు. కంప్యూటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎక్స్‌లెన్స్ కేంద్రం, స్కిల్లింగ్, ఇంపాక్ట్ అసెస్‌మెంట్, స్టార్టప్ ఇన్నోవేషన్, జనరేటీవ్ ఏఐ, పరిశోధనసహకారం, డేటా ఆనోటేషన్‌అంశాలపై ఒప్పందాలనుప్రభుత్వం కుదుర్చుకుంది.

## 'సింగపూర్'ల సృష్టి

>> వృత్తినైపుణ్యం ఇండియా సింగపూర్ సెమికండక్టర్ ఎకోసిస్టమ్ భాగస్వామ్యం వంటి వాటిపై భారత్ సింగపూర్‌ప్రధానులు మోడీ లారెన్స్ వాంగ్‌ల సమక్షంలోనే ఒప్పందాలు జరిగాయి. అంతకుముందు ప్రధాని మోడీకి సింగపూర్ పార్లమెంట్ భవనంలో సాదరస్వాగతం లభించింది. ప్రధానిమోడీ, సింగపూర్ పిఎం వాంగ్‌లు ఇరువురూ కూడా మంత్రులు, ప్రతినిధులను రెండుదేశాలవైపు నుంచి పరిచయం చేసుకున్నారు. ప్రధాని మోడీ కూడా సింగపూర్ సందర్శకుల పుస్తకంలోసంతకం చేసారు. సింగపూర్‌ప్రీమియర్‌గా లారెన్స్ వాంగ్ బాధ్యతలు తీసుకున్న తర్వాత, ప్రధానిమోడీ మూడోసారి ప్రధానిగా పాలనపగ్గాలు చేపట్టిన తర్వాత తొలిసారి పర్యటనగా మోడీపర్యటన జరిగింది. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీరు మొట్టమొదటిసారిగా మా సమావేశంలో పాల్గొన్నారని వాంగ్‌నుప్రధాని అభినందించారు.

## జలాశయాలకు జలకళ

>> 73749 క్యూసెక్కుల వరద నీరు ఎస్సారెస్పీలోకి వస్తుండటంతో గేట్లు కిందకు దించేశారు. లోయర్ మానేర్ డ్యామ్‌లో 19.20టిఎంసిలనీరు వచ్చి చేరింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండంలోని తాలిపేరు మద్యంతర ప్రాజెక్టులోకి వరద పోటెత్తుతున్నది చత్తీస్‌గడ్ లో కురిసిన వర్షంకు భారీగా నీరు వచ్చి చేరుతోన్నది. 15గేట్లు ఎత్తి కిందికి 46వేల క్యూసెక్కుల నీరు కిందికి వదులుతున్నారు. తాలిపేరుతోపాటు చింతవాగు రోటెంత వాగు ఉద్రుతంగా ప్రవహిస్తున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి 44.3 అడుగుల ఎత్తు నమోదైంది. మొదటి ప్రమాదహెచ్చరిక కొనసాగుతూనే ఉంది. భద్రాచలం నుంచి కిందికి 974666 క్యూసెక్కుల నీరు పోతుంది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుతం గోదావరి 11 అడుగుల ఎత్తులో ప్రవహిస్తున్నది అందులోంచి 8.80లక్షల క్యూసెక్కులు సముద్రంలోకి వదులుతున్నారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టు జూరాలలో 8.43టిఎంసిల నీరు వచ్చిచేరింది. జూరాలకు 85వేల క్యూసెక్కులనీరు వరదగా వస్తుంటే బయటకు 77967 వదిలివేస్తున్నారు. శ్రీశైలంలో 213టిఎంసిల నీరు వచ్చిచేరింది. లక్షా 20వేల క్యూసెక్కుల నీరు శ్రీశైలం ప్రాజెక్టులోకి వస్తుంటే బయటకు లక్షా ఐదువేల క్యూసెక్కులు వదిలివేనస్తున్నారు. నాగార్జునసాగర్‌లో 305టిఎంసిలనీరు ప్రస్తుతం ఉంది. ప్రాజెక్టులోకి 45043క్యూసెక్కుల వరద వస్తుంటే బయటకు 39524క్యూసెక్కులు వదులు తున్నారు. పులిచింతలలో గరిష్ఠనీటి మట్టం 45.77టిఎంసిలకుగాను 43.16టిఎంసిలు నీరు వచ్చిచేరింది. పులిచింతలకు 44352ఇన్‌ఫ్లో వుంటే ఔట్‌ఫ్లో 16వేల క్యూసెక్కులు ఉంది.

# 'నామినేటెడ్' భర్తీకి కాంగ్రెస్ కసరత్తు

>> పదవులు ఎవరైతే ఎంపి, ఎమ్మెల్యే టికెట్టు పొందే అవకాశం కోల్పోయారో వారికి కట్టబెట్టాలని హైకమాండ్ ఖరాఖండిగా రాష్ట్రనాయకత్వంకు సూచించినట్లు తెలిసింది. నామినేటెడ్ పదవులతో పాటు విద్యాకమిషన్ వంటి వాటికి కూడా ఛైర్మన్లు నియమించాలని నిర్ణయంతీసుకొన్నారు. జెఎన్‌యులో పనిచేసే తెలంగాణకు చెందిన ఒక విద్యావేత్తకు విద్యాకమిషన్ ఛైర్మన్ ఇవ్వడానికి రాహుల్‌గాంధీ సుముఖతతో ఉన్నట్లు తెలిసింది. బిసి కమీషన్ ఛైర్మన్, సభ్యుల నియామకంలో కూడా గత పదేళ్ళుగా పార్టీ కోసం పనిచేసిన వ్యక్తులకు ప్రాధన్యాత ఇవ్వాలని ఏ ఎండకు ఆ గోడు పట్టే ఆశాధభూతులను నిర్థాక్షిణ్యంగా తోసివేయాలని హైకమాండ్‌స్పష్టమైన సూచనలు ఇవ్వడంతో కొత్త ముఖాలు తెరపైకి వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులతోపాటు పలు విశ్వవిద్యాలయాల విద్యార్థులకు నామినేటెడ్ పోస్టులలో ప్రాధాన్యత ఇచ్చి వారి రాజకీయ ప్రస్థానంకు అవకాశం కల్పించే ప్రయత్నం కాంగ్రెస్ చేయబోతున్నది. రైతు కమీషన్ ఛైర్మన్‌గా కోదండరెడ్డి ఉండటంతో ఆ కమీషన్ సభ్యులను వివిధ సామాజిక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించేలా ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి, ఉత్తమ్ సమావేశమై కసరత్తు చేసినట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి. దాదాపు 15 యూనివర్సిటీలకు కూడా వైస్ చాన్స్‌లర్‌లను నియమించాల్సి ఉంది. సమాచార కమీషన్, మానవహక్కుల కమీషన్ కోసం అన్వేషణ చేస్తున్నారు. పిసిసి నూతన అద్యక్షుడి ఎంపిక అనంతం కార్పొరేషన్‌ఛైర్మన్‌లు ఇరత నామినేటెడ్ పదవులు చేపడితే బావుంటుదని కొంత మంది పార్టీ నేతలు అభిప్రాయపడతూన్నారు. పొరుగున మహారాష్ట్రా ఎన్నికలు ముగిసే వరకు టిపిసిసి అధ్యక్షనియామకం కొత్తగా చేయకపోవడమే ఉత్తమమని కాంగ్రెస్ హైకమాండ్ అభిప్రాయంతో ఉన్నది. ఏదీ ఏమైనా కొత్త టిపిసిసి నియామకం చేయడానికి బిసి ఎస్‌సి ఎస్‌టి వర్గాల నుంచి నలుగురు అభ్యర్థులతో జాబితాను హైకమాండ్ రూపొందించుకొని దగ్గర పెట్టుకొంది ఎప్పుడు ఎవరిపేరును టిపిసిసి అధ్యక్షుడిగా తెరపైకి తెస్తోందో అనే ఉత్కంఠత కాంగ్రెస్ శ్రేణుల్లో నెలకొంది.

# కొత్తగూడెం జిల్లాలో తూటాల మోత

>> ప్రారంభించడంతో పోలీసులు ఎదురు కాల్పులు నిర్వహించారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన కమిటీ సభ్యులు, దళనాయకులు ఆరుగురు మృతిచెందగా ఇరువురు గ్రేహ్యాండ్స్ కానిస్టేబుల్స్ తీవ్రంగా గాయపడ్డారు. కాల్పులు ఆగిన అనంతరం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించగా.. భారీ ఆయుధ సామాగ్రితో ఆలీవ్‌గ్రీన్ దుస్తులతో ఉన్న ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు కనుగొన్నారు. సంఘటనా స్థలంలో మావోలు వాడిన రెండు ఏకే 47, ఒక ఎస్‌ఎల్‌ఆర్, ఒక 303 రైఫిల్, ఒక పిస్టల్‌తో పాటు లైవ్ మాగ్జిన్, రెండు కిట్‌బ్యాగులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో గాయపడ్డ గ్రేహ్యాండ్స్ సిబ్బందిని ప్రత్యేక అంబులెన్స్ ద్వారా భద్రాచలం ఏరియా ఆస్పత్రికి వైద్యచికిత్సల కోసం తరలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, గ్రేహ్యాండ్స్ ఓఎస్‌డీ రెహమాన్ సంఘటనా స్థలాన్ని సందర్శించి ఎన్‌కౌంటర్ జరిగిన తీరును బలగాలను అడిగి తెలుసుకున్నారు. గ్రేహ్యాండ్స్ డీఐజీ స్టీఫెన్ రవీంద్ర ఆధ్వర్యంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లుగా సమాచారం. అత్యంత విశ్వసనీయ వ్యక్తులు అందించిన సమాచారంతో పక్కా పథకంతో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌కు పథకం జరిగినట్లుగా తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల్లో భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ సభ్యుడు లచ్చన్న, ఆయన సతీమణి తులసీ అలియాస్ పూనెం లక్కీలతో పాటుగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన కోసీ, దుర్గేష్, గంగాల్‌లతో పాటు పాల్వంచ-మణుగూరు ఏరియా కమాండర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గారం గ్రామానికి చెందిన రాముతో పాటు మరో గుర్తుతెలియని వ్యక్తి ఉన్నట్లు మావోయిస్టు పార్టీ ధృవీకరించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికారికంగా ఆజాద్ పేరిట ఓ లేఖను కూడా విడుదల చేసింది.

**అధికార కాంగ్రెస్‌పార్టీ మంత్రులే ఎన్‌కౌంటర్‌కు బాధ్యత వహించాలి : ఆజాద్**

ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టు పార్టీ నిర్మూలణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న పోటాపోటీ ఎన్‌కౌంటర్లలో మావోయిస్టు పార్టీకి చెందిన అనేకమంది పోరాటయోధులు తమ ప్రాణాలు త్యాగం చేస్తున్నారని, రాజ్యం కోసం, రాజ్యంతో పోరాడి వేలాదిమంది ఇప్పటికే అమరులయ్యారని, పార్టీని నిర్మూలించడం కోసం రెండు ప్రభుత్వాలు చేస్తున్న హత్యలను ప్రజలు గమనిస్తున్నారని, బూటకపు ఎన్‌కౌంటర్లకు, దాడులకు మావోయిస్టు పార్టీ భయపడదని, రఘునాధపాలెం ఎన్‌కౌంటర్లో జిల్లాకు చెందిన అధికారపార్టీ మంత్రులే ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. ఈనెల 9న రఘునాధంపాలెం ఎన్‌కౌంటర్‌కు నిరసనగా జిల్లా బంద్‌కు పిలుపునిచ్చానట్లు ఆజాద్ పేర్కొన్నారు. ప్రజాస్వామిక వాదులు ఈ ఎన్‌కౌంటర్‌ను తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. సుధీర్ఘకాలం తర్వాత భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో జరిగిన ఈ భారీ ఎన్‌కౌంటర్ ఏజెన్సీ ప్రాంతాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. రెండు దశాబ్ధాల క్రితం మావోయిస్టుపార్టీకి ఉత్తర తెలంగాణలో పెట్టని కోటగా ఉన్న పినపాక ఏజెన్సీలో ఇటీవల కాలంలో ఆపార్టీ కార్యకలాపాలకు పూర్తిగా తెరపడిందని, ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో ఈ భారీ ఎన్‌కౌంటర్ స్థానికంగా సంచలం రేపింది.



మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం న్యూఢిల్లీలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# తెగిన చెరువులకు మరమ్మతులు

>> అంశాలకు అనుగుణంగా మీరు నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదలశాఖ ప్రత్యేక కార్యదర్శి రాహుల్‌బొజ్జ, ప్రశాంత్‌జీవన్‌పాటిల్, ఇఎన్‌సి అనీల్‌కుమార్, నాగేందర్‌రావు, హరేరాం, నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యాదాస్, డిప్యూటీ ఇఎన్‌సి కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి ఉత్తమ్‌ను కలిసిన అతుల్ జైన్**

జలసౌధలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కెఆర్‌ఎంబి ఛైర్మన్ అతుల్‌జైన్ మర్యాదపూర్వకంగా కలిశారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అతుల్‌జైన్‌కు ఇండోర్‌ప్లాంట్‌ను అందజేశారు. జలసౌధాలో ఉదయం 11గంటలకు వీడియోకాన్ఫరెన్స్ కోసం మంత్రి రాగా ఆయన వచ్చినారు.

# ప్రస్తుతం రాష్ట్రంలో ఓటర్లు 3,33,27,304

>> ప్రచురిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3,33,27,304 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు 8 లక్షల దరఖాస్తులు రాగా, వాటిలో 2.45లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, బిఎల్‌ఓలకు శిక్షన పూర్తయిందని, ఓటరు కార్డు, ఆధార్ లింక్ దాదాపు 60శాతం పూర్తయిందని తెలిపారు.

**పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఓటర్ల జాబితా షెడ్యూల్‌లో మార్పులు**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఓటర్ల జాబితా ప్రచురణకు సంబంధించి షెడ్యూల్‌లో మార్పులు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో షెడ్యూల్ మార్పు చేసి ఈనెల 13న ఓటరు ముసాయిదా జాబితాను విడుదల చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా ప్రచురించిన అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా వార్డు వారీగా గ్రామపంచాయతీ ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించేందుకు ఆగస్టు 21న నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకారం, ముసాయిదా ఓటర్ల జాబితాలను ఈనెల 6, తుది జాబితాను 21న ప్రచురించాల్సి ఉంది. కానీ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయి సిబ్బంది, సహాయక చర్యలు, పునరావాసం, పునరుద్ధరణ చర్యలలో నిమగ్నమై ఉన్నందున రాష్ట్ర ఎన్నికల సంఘం పరిస్థితిని సమీక్షించి, ప్రకృతి వైపరీత్యాల నివారణ చర్యలకు ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా పరిపాలన అంతరాయం కలిగించకూడదని భావించి వార్డుల వారీగా జాబితా, తయారీకి సంబంధించి రీ షెడ్యూల్ చేసింది. అయితే రీ షెడ్యూల్ ప్రకారం జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

- ముసాయిదా గ్రామ పంచాయతీల ఫోటో ఓటర్ల జాబితా తయారు చేసి, వార్డు విభజన సూచిస్తూ గ్రామపంచాయతీ, మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శనను సెప్టెంబరు 13
- జిల్లాఎన్నికల అధికారుల జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం సెప్టెంబరు 18
- మండలస్థాయిలో సంబంధిత ఎంపిడిఓలు రాజకీయపార్టీ ప్రతినిధులతో సమావేశం సెప్టెంబరు 19
- రూరల్ అసెంబ్లీ ఓటర్లను వార్డు, గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలకు పునర్వ్యస్థీకరించడంపై అభ్యంతరాల స్వీకరణ సెప్టెంబరు 14 నుంచి సెప్టెంబరు 21వ తేది వరకు
- డిపిఓల ద్వారా అభ్యంతరాల పరిష్కారం సెప్టెంబరు 26
- జిల్లా పంచాయతీ అధికారి ద్వారా వార్డు విభజనను సక్రమంగా సూచించే గ్రామపంచాయతీల ఫోటో ఓటర్ల జాబితా తుది ప్రచురణ సెప్టెంబరు 28న ప్రచురించనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 06-09-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
తదియ మ.3.01
హస్త ఉ.9.24,
వర్జ్యం సా.6.27-8.16,
దు.ఉ.8.31-9.21, 2) మ.12.39-1.29
శుభసమయం : ఉ.9.15-10.00,
సా.4.50-5.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఎదురైన అవరోధాలు, తొలగి ఊరటచెందుతారు. స్వల్ప ధనలాభం.

**వృషభం :** కోర్టుకేసుల నుండి బయట పడతారు. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.

**మిథునం:** ముఖ్యమైన క్రయ విక్రయాలు నిదానంగా పూర్తిచేస్తారు. ప్రయాణాలలో పరిచయాలు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది. ఇంటా బయటా ప్రోత్సాహం.

**సింహం:** దూర ప్రాంతాలనుండి వచ్చిన వార్తవల్ల కొంత ఊరటచెందుతారు. వస్తుసేకరణ.

**కన్య :** బంధువుల తాకిడి పెరుగును. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెరుగుతాయి. వివాహయత్నాలు సాగిస్తారు.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** శ్రమాధికంతో ముఖ్యమనైన పనులు పూర్తిచేస్తారు. బాధ్యతలు నెరవేరుస్తారు.

**మకరం:** నూతన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు.

**మీనం :** పరపతి పెరుగుతుంది. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రూ.15 కోట్లు విరాళం

>> ఉద్యోగులు, పింఛనర్ల ఒక రోజు మూలవేతనం రూ.15 కోట్లు సిఎం సహాయనిధికి అందించనున్నట్లు విద్యుత్ ఉద్యోగుల జేఏసీ తెలిపింది. తెలంగాణ ఎస్‌బిఐ బ్యాంకు ఉద్యోగులు సైతం తమ ఒక రోజు వేతనం రూ.5 కోట్లు సిఎం సహాయ నిధికి విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు ఎస్‌బిఐ సిజీఎం రాజేశ్‌కుమార్, డిజిఎం జితేందర్‌శర్మ, ఏజీఎం దుర్గాప్రసాద్, తనుజ్ రూ.5కోట్ల చెక్కును సిఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. అరబిందో ఫార్మా కంపెనీ కూడా రూ.5 కోట్లు విరాళం ఇచ్చింది. సంస్థ ప్రెసిడెంట్ అండ్ ఎండీ కె.నిత్యానందరెడ్డి, డైరెక్టర్ మదన్ మోహన్‌రెడ్డి సిఎంను కలిసి చెక్కును అందించారు. ఎన్‌సిసి లిమిటెడ్ కంపెనీ తెలంగాణకు రూ. కోటీ, ఏపీలో వరద బాధితులకు రూ.కోటీ విరాళం ఇస్తున్నట్లు ప్రకటించింది. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.1 కోటీ విరాళంగా ఎఐజి హాస్పిటల్స్ యాజమాన్యం అందించింది. ఈ మేరకు సిఎం, డిప్యూటీ సిఎంలకు హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి చెక్కును అందజేశారు. వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.5లక్షలు విరాళంగా అంబికా గ్రూప్స్ అందించింది. ఈ మేరకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసి గ్రూప్స్ డైరెక్టర్ అంబికహనుమ చెక్కును అందజేశారు.

## నాన్ లోకలా?

>> పరిస్థితుల్లోనూ... అలాగే మెరుగైన విద్య కోసం... ఇంటర్ మరో రాష్ట్రంలో చదువుకున్న తెలంగాణ విద్యార్థి స్థానికుడు కాదనడం సరికాదన్నారు. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ... తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతోనే ఈ జీవో తీసుకువచ్చినట్లు తెలిపారు. నిబంధనలు తీసుకువచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ వివాదానికి సంబంధించి ఇరుపక్షాల వారు పలు సుప్రీంకోర్టు, హైకోర్టుల తీర్పులను ధర్మాసనం ముందుంచారు. వాదనలను విన్న ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది.

## పర్యటనకు కేంద్ర బృందం

>> బాదిత కర్షకులు కోరుతున్నారు. వరద మిగిల్చిన విషాదం వల్ల కనీసం పొలాల్లో అడుగుపెట్టే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో ఇసుక దిబ్బలు, రాళ్లు, రప్పలు తప్ప ఏం లేకుండా పోయిందని, వాటిని బాగు చేసుకోవాలంటే కనీసం ఎకరానికి రూ.50వేల ఖర్చు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యపేట జిల్లా కూచిపూడి గ్రామం వరద తాకిడికి విలవిలలాడింది. దాదాపు 200ఇళ్లుముంపునకు గురయ్యారని, ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు. ఆంధ్రా సరిహద్దులోని రామాలయం భూమిలో ఉన్న చెరువు వర్షాలకు పొంగుతోంది. ఫలితంగా భద్రాచలం శివారులోని కాలనీ వాసులు ఏ సమయంలో వరద ముంచెత్తుతుందోనని అరచేతుల్లో ప్రణాలు పెట్టుకుని బిక్కుబిక్కు మంటున్నారు. ఒవైపు గోదావరి, మరోవైపు చెరువు వరద చూసి భయం గుప్పిట్లో గడుపుతునానరు. 2రాష్ట్రాల అధికారులకు తమ గోడువెళ్ల బోసుకున్నా పట్టించుకున్నవారే కరవయ్యారని వాపోతున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 180965
2nd Prize Rs.7000/- 38750
3rd Prize Rs.3500/-
07498 20802 51044 51474 63257
63441 82867 89087 91390 93716
4th Prize Rs.200/-
4036 4218 5817 6388 6615
8205 9237 9260 9873 9877
5th Prize Rs.100/-
0834 1275 2326 2921 5385
5395 7033 7183 9847 9931
6th Prize Rs.50/-
0144 1311 2826 4410 5713 8387
0170 1359 2840 4430 5865 8599
0234 1371 2842 4566 5871 8653
0321 1531 2851 4836 6428 8720
0346 1580 3153 4895 6463 8724
0384 1591 3191 4949 6517 8734
0403 1615 3211 5013 6803 8735
0409 1698 3561 5085 7137 8755
0432 1782 3598 5095 7315 8860
0446 1812 3604 5100 7594 8920
0458 1849 3728 5248 7903 8931
0468 1993 3785 5350 7929 9052
0737 1995 4011 5382 7965 9178
1081 2063 4123 5391 8016 9517
1135 2088 4173 5399 8115 9989
1204 2131 4314 5472 8140
1283 2401 4340 5627 8282

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 552181
2nd Prize Rs.7000/- 66837
3rd Prize Rs.3500/-
05732 11104 27862 36020 47033
49712 53264 55460 67381 71750
4th Prize Rs.200/-
0523 1941 2619 3161 3727
3967 4648 4863 5497 6596
5th Prize Rs.100/-
0508 1308 1726 1882 3074
3564 4740 4902 8002 8393
6th Prize Rs.50/-
0276 2452 4311 5506 6692 8484
0722 2635 4479 5564 6753 8595
0829 2688 4506 5577 6868 8614
1060 2781 4622 5643 6999 8672
1082 2795 4636 5729 7223 8684
1277 2824 4696 5734 7357 8704
1320 2849 4763 5803 7493 8720
1333 2934 4796 5847 7580 8806
1781 3021 4901 5933 7597 8951
1845 3205 4921 5949 7614 8993
1904 3277 4941 6079 7999 9005
1919 3383 4973 6173 8022 9420
1954 3569 4981 6281 8028 9450
1990 3610 5049 6343 8305 9453
2113 3850 5285 6478 8348 9634
2166 4014 5329 6525 8363
2432 4306 5489 6675 8442

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 885145
2nd Prize Rs.7000/- 42295
3rd Prize Rs.3500/-
01492 08430 23459 37835 39013
53457 66918 67468 72634 86059
4th Prize Rs.200/-
1729 2045 4002 4701 5138
6241 7116 7797 8177 8925
5th Prize Rs.100/-
0509 2288 2310 2583 3209
3241 4817 5243 6762 8716
6th Prize Rs.50/-
0119 1400 2763 4209 5555 7925
0134 1418 2920 4250 5623 8014
0140 1463 3028 4269 5772 8432
0225 1496 3036 4290 5819 8813
0415 1587 3049 4308 5912 8818
0506 1638 3102 4361 6012 8879
0572 1733 3124 4381 6040 8953
0636 1856 3170 4417 6044 9043
0700 2002 3312 4420 6126 9191
0816 2040 3516 4749 6157 9280
0857 2094 3535 4753 6204 9402
0948 2273 3541 4788 6564 9419
1000 2311 3765 4888 6947 9554
1021 2384 3784 4892 6955 9700
1029 2607 3887 4942 7268 9723
1268 2645 3969 5129 7679
1270 2694 4162 5169 7680

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 941299
2nd Prize Rs.7000/- 51592
3rd Prize Rs.3500/-
06781 18562 40086 44988 46347
64948 65803 78941 91293 96889
4th Prize Rs.200/-
1712 2288 2821 3344 4313
4683 4745 6295 7459 9471
5th Prize Rs.100/-
0261 0427 1806 2435 2578
3897 7279 7430 7995 9963
6th Prize Rs.50/-
0046 1255 2717 4448 6565 8381
0103 1284 2722 4930 6606 8388
0150 1383 2827 5029 6645 8553
0200 1419 2856 5076 6708 8650
0208 1489 2872 5251 6722 8731
0405 1552 3012 5320 6838 8733
0421 1667 3035 5558 7156 8774
0563 1684 3266 5650 7316 9020
0586 1711 3314 5674 7364 9169
0598 1784 3426 5818 7464 9211
0701 1851 3675 6111 7575 9256
0890 1888 3681 6117 7673 9412
0966 2117 3774 6218 8049 9689
1007 2286 3977 6244 8084 9690
1026 2349 3991 6246 8090 9995
1186 2361 4242 6332 8096
1253 2409 4378 6447 8104

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 643195
2nd Prize Rs.7000/- 85518
3rd Prize Rs.3500/-
07002 15973 31245 43648 44552
48196 53655 57670 69362 77189
4th Prize Rs.200/-
2377 3137 3295 3853 4780
5079 5258 5596 8064 9365
5th Prize Rs.100/-
0117 1769 2918 3887 4115
4155 5451 7926 8291 9682
6th Prize Rs.50/-
0037 1520 3071 4707 6737 8414
0082 1565 3222 5016 6909 8424
0113 1596 3225 5270 6969 8565
0240 1629 3334 5437 7064 8621
0262 1750 3356 5513 7070 8763
0325 1849 3408 5940 7128 8781
0441 1885 3498 5955 7274 8941
0484 1947 3683 5968 7339 9087
0620 1962 3721 6018 7370 9096
0655 1996 3809 6059 7464 9180
0687 2039 3946 6063 7737 9278
0777 2177 4257 6224 7844 9386
0838 2259 4327 6238 8104 9474
0885 2408 4332 6485 8171 9602
0959 2514 4369 6513 8237 9841
1295 2701 4370 6675 8271
1303 2847 4500 6714 8405

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 879531
2nd Prize Rs.7000/- 89045
3rd Prize Rs.3500/-
01293 09736 18108 22458 31365
54998 61991 82523 86339 88930
4th Prize Rs.200/-
0567 0959 1315 5060 6825
7227 7325 8880 8911 9191
5th Prize Rs.100/-
1012 1031 2881 4316 4447
4630 4701 5874 6094 6406
6th Prize Rs.50/-
0042 2169 3568 5233 6472 8695
0091 2191 3600 5258 6549 8725
0295 2364 3840 5332 6613 8881
0300 2497 3859 5348 6799 8972
0389 2503 3880 5454 6911 9158
0513 2553 4046 5496 7088 9206
0566 2834 4118 5640 7268 9218
0898 2852 4228 5775 7409 9343
1091 2871 4279 6119 7490 9357
1396 2930 4348 6132 7637 9374
1404 3236 4353 6164 7684 9515
1695 3320 4388 6318 8191 9538
1880 3449 4474 6348 8333 9751
2040 3454 4518 6383 8385 9758
2090 3462 4926 6397 8386 9913
2116 3541 4964 6405 8430
2157 3551 4982 6445 8475

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 528642
2nd Prize Rs.7000/- 57005
3rd Prize Rs.3500/-
18028 20397 22844 29510 32832
40782 79159 83133 86043 95204
4th Prize Rs.200/-
1774 3373 3654 4291 4348
4906 5243 6728 7237 9042
5th Prize Rs.100/-
0919 1134 1652 2718 3679
5940 5999 6808 9664 9951
6th Prize Rs.50/-
0051 2093 3759 5316 6471 8396
0148 2175 3862 5432 6645 8436
0258 2225 3900 5451 6677 8613
0390 2267 4026 5650 6715 8694
0530 2306 4055 5699 6996 8780
0649 2407 4135 5775 7144 8862
0880 2414 4197 5794 7148 8907
1147 2518 4315 5838 7181 9000
1179 2569 4318 6041 7266 9160
1276 2652 4607 6047 7288 9463
1458 2733 4686 6153 7428 9471
1592 2889 4900 6166 7573 9542
1663 2905 4996 6257 7590 9649
1721 3141 5026 6325 7601 9650
1792 3167 5044 6366 7971 9726
1839 3168 5182 6377 8316
1858 3355 5236 6386 8362

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 616927
2nd Prize Rs.7000/- 41397
3rd Prize Rs.3500/-
16911 23968 25483 31187 36986
37694 49606 52499 84677 88920
4th Prize Rs.200/-
1248 1556 1720 1887 4733
5311 6366 6708 7223 8314
5th Prize Rs.100/-
0459 1297 3531 5240 6482
6646 8388 8635 9214 9308
6th Prize Rs.50/-
0272 2401 4115 5744 7049 8467
0275 2804 4167 5771 7187 8519
0367 2834 4664 5871 7188 8614
0675 2910 4705 5893 7283 8719
0961 2959 4799 5904 7295 8754
1281 3012 4968 6022 7477 8815
1316 3064 4988 6047 7493 8834
1364 3080 5038 6122 7543 8839
1511 3275 5098 6259 7548 9074
1599 3382 5122 6329 7837 9262
1642 3744 5178 6388 7988 9294
1729 3772 5307 6409 8173 9522
1839 3896 5354 6592 8225 9557
1845 3963 5429 6690 8240 9620
1884 3987 5503 6786 8262 9660
1961 4060 5526 6805 8277
2360 4067 5534 7023 8417

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 738343
2nd Prize Rs.7000/- 78823
3rd Prize Rs.3500/-
02484 16313 18560 19568 24878
44177 57766 58325 61041 65005
4th Prize Rs.200/-
0863 1518 3141 4210 4579
4762 5809 7542 7772 9740
5th Prize Rs.100/-
0255 0577 2056 2068 3980
4403 4517 7276 7422 7619
6th Prize Rs.50/-
0080 1193 3752 5095 6233 8643
0119 1473 3803 5101 6432 8666
0230 1509 3888 5169 6463 8690
0277 1549 3941 5228 6645 8700
0288 1986 4119 5251 6705 8722
0424 2152 4335 5430 6710 8871
0558 2299 4533 5518 6839 8903
0578 2305 4571 5538 6950 9134
0640 2331 4740 5562 7106 9195
0666 2374 4757 5639 7179 9398
0775 2644 4909 5640 7332 9731
0780 2738 4920 5732 7517 9820
0856 3002 4977 5767 7556 9824
0901 3179 4983 5821 8034 9885
0914 3365 4988 5864 8311 9990
1072 3374 5004 6031 8452
1075 3606 5030 6140 8512

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 685362
2nd Prize Rs.7000/- 54149
3rd Prize Rs.3500/-
13197 32438 32533 41132 55111
75711 80944 81134 87520 90758
4th Prize Rs.200/-
4379 5233 5356 6347 7510
8583 8921 9058 9479 9555
5th Prize Rs.100/-
2104 3217 3666 3856 4160
4503 5670 6153 6519 9307
6th Prize Rs.50/-
0009 1679 2883 4627 6454 8319
0150 1739 3000 4700 6538 8332
0195 1777 3188 4730 6577 8417
0296 1905 3315 4958 6630 8548
0389 1949 3332 5049 6755 8911
0541 2220 3436 5154 7137 9316
0670 2226 3517 5263 7260 9361
0702 2237 3685 5329 7347 9362
0823 2283 3858 5414 7355 9452
0856 2299 3999 5739 7678 9616
1047 2340 4234 5965 7737 9667
1187 2386 4339 5967 7857 9796
1193 2466 4412 6106 8070 9887
1328 2508 4423 6199 8092 9911
1417 2546 4426 6367 8166 9919
1493 2609 4483 6384 8225
1590 2811 4488 6440 8238

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 742912
2nd Prize Rs.7000/- 75549
3rd Prize Rs.3500/-
18292 29605 31174 42499 53690
64519 64947 86512 97152 97940
4th Prize Rs.200/-
0946 1633 2146 3370 5011
5109 5881 6198 6308 6793
5th Prize Rs.100/-
1959 3291 3556 3736 5241
6328 6424 6835 8467 9420
6th Prize Rs.50/-
0143 1160 2789 4784 6395 8091
0233 1284 2795 4813 6458 8137
0241 1325 2997 5108 6477 8206
0244 1450 3329 5163 6485 8211
0312 1451 3368 5279 6568 8775
0383 1512 3379 5407 6771 8829
0426 1786 3533 5417 6885 8854
0429 1788 3620 5477 6986 8902
0487 1883 3651 5683 7097 9270
0531 1914 3747 5829 7218 9288
0537 2019 3787 5901 7229 9304
0599 2055 4269 5977 7743 9602
0642 2314 4325 6068 7772 9609
0656 2426 4589 6089 7810 9862
0795 2434 4612 6154 7825 9929
0920 2482 4643 6213 8028
0972 2727 4678 6372 8062

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 396310
2nd Prize Rs.7000/- 85715
3rd Prize Rs.3500/-
17161 17538 28530 39597 41572
41752 52349 63256 63568 74706
4th Prize Rs.200/-
0048 0165 1197 1775 2926
7288 7423 8495 9050 9554
5th Prize Rs.100/-
0147 0553 1731 1945 2346
4637 8526 9429 9848 9876
6th Prize Rs.50/-
0357 2331 3537 5087 7071 8374
0378 2358 3541 5366 7173 8561
0435 2364 3902 5378 7212 8625
0556 2384 4186 5632 7277 8706
0569 2424 4228 5659 7332 8707
0581 2465 4282 5805 7348 8748
0741 2525 4286 5846 7356 9102
0835 2634 4327 5946 7361 9185
1031 2721 4367 5952 7394 9304
1189 2834 4546 6041 7635 9585
1263 2975 4548 6120 7663 9742
1659 3134 4804 6303 7828 9746
1810 3152 4858 6348 8179 9798
1835 3312 4861 6618 8183 9853
1886 3381 4955 6849 8287 9871
2274 3416 4978 6862 8319
2298 3494 4987 6977 8361



# గాంధీ ఆస్పత్రిని సందర్శించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

## మంత్రిని అడ్డుకున్న బిజెపి నేతలు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** కొముర‌మ్ జిల్లా ఆసిఫాబాద్‌లో ఆదివాసి మహిళపై జరిగిన దాడి, హత్యాచారం ఘటనలో గాంధీ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలును, వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు గురువారం మంత్రి సీతక్క గాంధీ ఆసుపత్రికి వచ్చారు. విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు అమె కారును అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. బాధితులకు సహాయం అందించడానికి వసే డబ్బులు ఇచ్చి కేసును డైవర్ట్ చేస్తున్నారని బిజెపి నాయకులు ఆరోపించడం సరైంది కాదని మంత్రి సీతక్క మండిపడ్డారు. బాధితురాలికి ట్రైబల్ కమీషన్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కును మంత్రి సీతక్క అందజేశారు. గిరిజన మహిళపై దాడికి పాల్పడ్డా నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. బాధితురాలికి న్యాయం చేస్తామని సీతక్క హామీ ఇచ్చారు. బిజెపి నాయకులు రాజకీయ లబ్ధి కోసం ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జైనూర్ ఘటన నిందితుడ్ని కఠినంగా శిక్షించాలి

### మతం రంగు పులమొద్దు.. సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** జైనూర్ ఘటన నిందితున్ని కఠినంగా శిక్షించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కొమురంభీమ్ జిల్లా జైనూర్ మండలంలో మహిళను ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపరచి, హత్యాయత్నానికి పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి సరైన వైద్యం అందించడంతోపాటు.. ఆమె కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణతో జైనూర్‌లో ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం నెలకొందని.. ఈ సమయంలో ప్రజలు సంయమనం పాటించాలని తమ్మినేని విజ్ఞప్తి చేశారు.

రాజకీయ పార్టీలు ఘటనకి మతం రంగు పులుమొద్దని, వైశమ్యాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టొద్దని తమ్మినేని వీరభద్రం విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

# 2 కోట్లు విలువైన సెల్‌ఫోన్లు స్వాధీనం

### సిఇఐఆర్ ద్వారా 591 ఫోన్లు జప్తు

### బాధితులకు అందించిన రాచకొండ సిపి సుధీర్‌బాబు

**నేరేడ్‌మెట్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలిస్టేషన్లలో తస్కరించిన 591 సెల్‌ఫోన్లను సిఇఐఆర్ ద్వారా స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఎల్బీనగర్ జోన్‌లో 339, భువనగిరి జోన్‌లో 103, మల్కాజిగిరి జోన్‌లో 149 సెల్‌పోన్లు రికవరీ చేసామన్నారు. ఎల్బీనగర్ జోన్ పరిధిలో పనిచేసే నరేందర్ ఎస్సై, కానిస్టేబుల్ మల్లికార్జున్, జవహర్‌లాల్, మల్కాజిగిరి జోన్‌లో పనిచేసే సతీశ్వర్ ఎస్సై, కానిస్టేబుళ్ళు రఘురామ్‌రెడ్డి, అంకమ్‌రావు, శ్రీనివాస్, భువనగిరి జోన్ పరిధిలో పనిచేసే హెడ్ కానిస్టేబుళ్ల మధుసూదర్‌రెడ్డి, శ్రీనివాసన్, కానిస్టేబుళ్ల మహ్మద్, సైదులు, తదితర సిబ్బంది చాకచక్యంతో ఈ సెల్‌ఫోన్లను స్వాధీనం చేసు కోవడం జరిగిందన్నారు. స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లను తిరిగి బాధితులకు అప్పగించామన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో హైదరాబాద్ తరువాత రాచకొండ పోలిస్ కమీషనరేట్ పరిధిలో ఎక్కువగా సెల్‌ఫోన్లు స్వాధీనం చేసామన్నారు. సెల్‌ఫోన్లు తస్కరించిన వెంటనే సంబంధిత పోలిస్టేషన్‌లో తమ ఫోన్‌కు సంబంధించిన ఐఎంఈఐ నెంబరు సహాయంతో కేసు నమోదు చేయాలన్నారు. అలా చేయడం వల్ల భవిష్యత్తులో వారి ఫోన్లు వారికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసికి క్రైమ్స్ అరవింద్, అదనపు కమీషనర్ డీసిపి క్రైమ్స్ శ్రీనివాసులు, సీసీఎస్, ఐటి సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తితో విద్యాబోధన చేయాలి

### స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని విద్యాబోధన చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్పీకర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి, తాండూరు, చేవెళ్ల ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, యాదయ్య, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవితో కలిసి జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 39 మంది ఉపాధ్యాయులను స్పీకర్ సత్కరించారు. అనంతరం స్పీకర్ మాట్లా డుతూ మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తదితర మహనీయులు విద్యా ప్రాముఖ్యతను గుర్తించి ఎన్నో అద్భుతాలను సృష్టించారని గుర్తు చేశారు. ఆ మహనీయులను స్మరించుకుంటూ విద్య పట్ల ఆసక్తిని పెంచాలన్నారు. మాతృ దేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అన్నట్లు ఉపాధ్యాయుల పట్ల సమాజంలో ఎంతో గౌరవం ఉందని చెప్పారు. ఏ దేశ భవిష్యత్తయినా తరగతి గదుల్లోనే ప్రారంభమవుతుందన్నారు. సమాజానికి ఉపయోగపడే గురువుకు ఎంతో గుర్తింపు ఉంటుందని జీవితాలను మలుపుతిప్పే శక్తి గురువులకే ఉంటుందని కొనియాడారు. మనకు విద్యాభోదన అందించి మన ఎదుగుదలకు కారకులైన గురువులను స్మరించుకోవలిసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తాను చదువుకున్న రోజుల్లో లెక్కల మాస్టారు జోసెఫ్ సేవలను స్పీకర్ నెమరువేశారు. రాష్ట్రంలో 26వేల పాఠశాలల్లో 20 లక్షల మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని, ఇందులో ఎక్కువగా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకుంటారని ఆయన తెలిపారు. విద్యాభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్‌లో 21వేల కోట్ల నిధులను కేటాయించిందని స్పీకర్ వివరించారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో 20 ఎకరాలకు స్థలానికి తగ్గకుండా భూములను ఎంపిక చేసి సమీకృత పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రూపకల్పన చేస్తుందని చెప్పారు. ప్రైవేటు రంగాలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తూ.. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు త్రిసభ్య విద్యా కమిషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. రాష్ట్రంలో పరిశ్రమల నెల కోల్పడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, పరిశ్రమలు రావడం వల్ల నిరుద్యోగ యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. ఆడపిల్లలు కూడా విద్యపట్ల ఆస్తికిని పెంచుకోవడంతో పాటు ఉద్యోగాల్లో రాణించేందుకు ముందుకు రావాలని స్పీకర్ సూచించారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యేలు, కలెక్టర్

# సంస్కారం అడ్డువస్తోంది.. మేం పదేళ్ల సిఎంను నిందించగలం

### కెటిఆర్, హరీశ్‌రావు.. మీ సామాజిక మాధ్యమాలను అదుపులో పెట్టుకోండి.. ఎక్స్ వేదికగా కాంగ్రెస్ సలహా

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** 'మాకు సంస్కారం అడ్డువస్తుంది. మా పార్టీ విలువలు కాపాడుకుంటూ ప్రజాస్వామికంగా విమర్శలు చేస్తున్నాం.. మేం కూడా గత పదేళ్ళ సిఎం పరిపాలనతీరును కూడా మీ స్థాయిలో దిగజారి నిందించగలం కెటిఆర్, హరీష్‌రావు మీ సామాజిక మాధ్యమాలను అదుపులో పెట్టుకోండి" అని ఎక్స్‌వేదికగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సలహా ఇచ్చింది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిపై మీ సామాజిక మాధ్యమాలు దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అంటూ ట్వీట్ చేశారు. కెసిఆర్ పదేళ్ళు అధికారంలో ఉండి ఏం పీకాడు!? అధికారం ఉన్నప్పుడు పీకింది ఏం లేదు ? కోల్పోయిన తరువాత కూడా కెసిఆర్ పెద్దగా పీకిదేంలేదు అని మేం అనగలం. మీరు ఇలాంటి వాటిని ప్రోత్సహించడం వెనుక మీ పార్టీ విధానలు, నాయకత్వం, మీ ఆలోచనలు ఎలాంటివో అరం అవుతున్నాయి. ఒక పార్టీ అధికారిక ఖాతాలో రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోండి. వరద బాధితుల సహాయంకు ప్రతిపక్షాలు కూడా ముందుకు రావాలని సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన విడియోను ట్విట్టర్ లో పోస్టు చేసి, రేవంత్‌రెడిని అన్ని మేమే చేస్తే నువ్వు ఏం పీకుతావని ?! బిఆర్ఎస్ పార్టీ అధికార ఎక్స్ ఖాతాలో ప్రశ్నించడం కాంగ్రెస్‌కు కంటగింపుగా మారింది.

# వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం వరదబాధితులకు సాయం చేయడానికి వెళ్తే దాడిచేసి కేసులు

### మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



వరద బాధితుల కోసం సరకులు తీసుకెళ్తున్న వాహనాలను పంపిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు తదితరులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గత నాలుగైదు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఖమ్మం వరద బాధితులకు సరుకులు పంపే వాహనాలను గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలనా కాదు రాక్షస పాలన నడుస్తుందన్నారు. బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనం వరద బాధితులకు అందిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ తీసుకున్న నిర్ణయం లాగానే మిగతా పార్టీల నాయకులు సహాయం చేయడానికి ముందుకు రావాలన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం వరద బాధితులను పరామర్శించి సహాయం చేయడానికి వెళ్తే దాడి చేసి కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. ఖమ్మం వరద బాధితులు ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్‌కు వస్తునన స్పందన చూసి ఓర్వలేకనే దాడులు చేస్తున్నారన్నారు. సిఎం తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయ పడారని పేర్కొ న్నారు. ఇండ్లు వరద నీటిలో మునిగిపోయిన బాధితులకు రూ. 2లక్షల సహాయం అందిం చాలన్నారు. ఖమ్మం, మహబూబ్‌బాద్‌లో వరదల మూలంగా తీవ్ర నష్టం జరిగిందని సిద్దిపేట నుంచి ఉడుత భక్తిగా సహాయం చేస్తున్నట్లు వివరించారు.

కాగా సిద్దిపేట వీడియో జర్నలిస్టులు వరద బాధితులకు తమ వంతు సహాయం అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ధర్మవరం బ్రహ్మం, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు, వంగ తిరుమల్‌రెడ్డి, వరాల సురేష్. కాటం రఘురాం, వజీర్, మోయిజ్, మేర సత్తయ్య, గ్యాదరి రవి, గుండ్ల యోగి, వినోద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ**

జిల్లా కేంద్రంలోని విపంచి కళ నిలయంలో గురువారం నియోజకవర్గంలోని 500 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని ఇవ్వడం లేదని వెంటనే ఇవ్వాలన్నారు. కాగా చెక్కుల పంపిణీ సందర్భంగా ప్రజాప్రతినిధులను తప్ప ఇతరులను పోలీసులు అనుమతించలేదు. బిఆర్ఎస్ నాయకులు వెళ్ల డానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డు కున్నారు. దీంతో ఇరువురిమధ్య తోపులాట జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా భారీగా పోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు.

### బిసి గురుకుల వ్యవసాయ డిగ్రీ కాలేజీలో

# లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు

### 13లోగా దరఖాస్తు చేసుకోవాలి

### బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వనపర్తి, కరీంనగర్ జిల్లాల్లో ఉన్న బీసీ గురుకుల మహిళా వ్యవసాయ కళాశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన విధులు నిర్వహిం చేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ నెల 13లోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్‌తోపాటు వనపర్తిలోని బీసీ మహిళా వ్యవసాయ కళాశాలల్లో బీఎస్సీ (హానర్స్) కోర్సులో అగ్రానమీ(2), లైవ్ స్టాక్ అండ్ ఎనిమల్ హస్బండ్రీ(2), జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్(2), ఎంటోమోలజీ(2), అగ్రికల్చర్ ఎకనామిక్స్(2), ప్లాంట్ పాథాలజీ(2), అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్(2), పోస్టులకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు గురుకుల సొసైటీ కార్యదర్శి తెలిపారు.

అభ్యర్థులు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ లేదా ఎంఎస్సీ(అగ్రికల్చర్) చేసి ఉండాలి. లైవ్ స్టాక్ అండ్ ఎనిమల్ హస్బండ్రీ పోస్టుగాను సంబంధజత విభాగంలో పీహెచ్‌డీ లేదా ఎంవీఎస్సీ చేసి ఉండాలని తెలిపారు. పీహెచ్‌డీ, నెట్ అర్హత కలిగి ఉన్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. పీహెచ్‌డీ కలిగి ఉండి ఫుల్‌టైం పనిచేసే టీచింగ్ అసోసియేట్స్‌కి ఎంఎస్సీ కలిగి ఉండి ఫుల్‌టైం పనిచేసే టీచింగ్ అసోసియేట్స్‌కి, పార్ట్ టైమ్ టీచింగ్ అసోసియేట్స్‌కి తగిన విధంగా గౌరవ వేతనం ఇవ్వబడుతుందని కార్యదర్శి సైదులు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 13వ తేదిలగా తమ పూర్తి వివరాలను ఎంజేపీకే ఆర్ఎన్ఏజీబీఎస్‌సీ2022జీమెయింట్‌కి తమ బయోడాటాను పంపిం చాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 7680941504 నంబర్‌లో సంప్రదిం చాలని గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ప్రకటనలో పేర్కొన్నారు.

# లాసెట్‌లో చేరడానికి నేడు తుదిగడువు

### మొదటి విడతలో 5,363 మందికి సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపులో సీటు పొందిన వారు ఆయా కాలేజీల్లో చేరడానికి నేడు(సెప్టెంబర్ 6) తుది గడువు. రాష్ట్రంలో మూడు సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో కన్వీనర్ కోటాలో 6324 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 5363 సీట్లను కేటాయించారు. లాసెట్-2024కి కౌన్సెలింగ్‌కి సంబంధించి జులై 24న నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. ఆగస్టు 5 నుంచి 24 వరకు అభ్యర్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తు సమయంలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను ఆగస్టు 25న ప్రకటించగా.. అర్హులైన వారు 27, 28 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి గడువును ఇచ్చారు. వెబ్ ఆప్షన్లకి ఎడిట్ చేసుకోవడానికి ఆగస్టు 29, 30 తేదిల్లో అవకాశం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపును ఈ నెల 2న కేటాయించారు. 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో కన్వీనర్ కోటాలో 6324 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటి కోసం 14,817 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వారిలో 5363 మందికి మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ట్యూషన్ ఫీజు చెల్లించి ఆయా కాలేజీల్లో నేటి (సెప్టెంబర్ 6) సాయంత్రం వరకు చేరాల్సి ఉంటుంది. మూడు సంవత్సరాల లా కోర్సులో 4285 సీట్లు అందుబాటులో ఉండగా.. 3901 సీట్లను కేటాయిం చారు. అలాగే 5 సంవత్సరాల లా కోర్సులో 2039 సీట్లు అందుబాటులో ఉంటే.. వాటిలో 1462 సీట్లు కేటాయించారు. మొత్తంగా 6324 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉంటే.. వాటిలో మొదటి విడతలో 5363 సీట్లను కేటాయించారు. కాలేజీల్లో చేరడానికి నేడు తుది గడువు.

# సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఎంపి మల్లు రవి నెల వేతనం వితరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎంపి మల్లు రవి తన ఒక నెల వేతనంను గురువారం అందజేశారు. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ప్రజలు అల్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధితులను ఆదుకోవాలని పిలుపు ఇవ్వడంతో తాను తన నెల వేతనం అంద జేస్తున్నానని మల్లురవి తెలిపారు. లక్షా 90వేల రూపాయల విలువగల చెక్ ఆయన ముఖ్యమంత్రి సహానిధికి అందజేశారు. కేంద్రప్రభుత్వం కూడా వెంటనే స్పందించి ప్రకృతి వైపరీత్యంతో దెబ్బతిన్న ప్రజలను ఆదుకోవడానికి ముందుకు రావాలని ఆయన కోరారు.


తెలంగాణ ప్రభుత్వం
అందోల్-జోగిపేట మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం (సంగారెడ్డి జిల్లా)
టెండర్ ప్రకటన
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నిట్ నం.లు E1/1007/2024, తేది: 04.09.2024. మొత్తం పనుల సంఖ్య: 02 నం. పనులు, పట్టణ ప్రగతి, సాధారణ నిధి, మొత్తం E.C.V: రూ.12,58,311.08. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ, సమయం: 05.09.2024 ఉ.11.00 గం. ఆపై. బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: tender.telangana.gov.in వీక్షించండి. బిడ్ తెరుచు తేదీ, సమయం: tender.telangana.gov.in వీక్షించండి. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in/ వద్ద చూడవచ్చును. ఫోన్: 7702175374. mcandolejogipet@gmail.com
సం/- కమిషనర్, అందోల్-జోగిపేట మునిసిపాలిటీ
DIPR.No.3775-PP/CL/Advt/1/2024-25, తేది: 05.09.2024



IREL (ఇండియా) లిమిటెడ్
(ఒక భారత ప్రభుత్వ రంగ సంస్థ - అణుశక్తి విభాగం)
మనవలకురిచి, తమిళనాడు, ఇ-మెయిల్: purchase-mk@irel.co.in
An ISO 9001, 14001 & 45001 యూనిట్, ఫోన్: 04651-200402
CIN: U15100MH1950GOI008187
Ref: MK/P. ADVT/2024-25/04 తేది: 29.08.2024
టెండర్ ప్రకటన
IREL మనవలకురిచి యూనిట్, ఈ క్రింది వాటికి టెండర్ కోరుతోంది.

| టెండర్ నం. | వివరణ |
|---|---|
| GEM/2024/B/5338732 | 5.0 tph కౌంటర్ కరెంట్ టైప్ రోటరీ డ్రైయర్ యొక్క సరఫరా, స్థాపన, కమిషనింగ్ మరియు నిరూపణ |

బిడ్డర్ టెండర్ డాక్యుమెంట్‌ను https://gem.gov.in, https://www.irel.co.in మరియు CPP పోర్టల్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
పై టెండర్‌కు ఏవైనా సవరణ/పొడిగింపు పై వెబ్‌సైట్‌లలో మాత్రమే ఉంచబడును.
CBC 48147/12/0004/2425 CGM & Head, MK



BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD – 2
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD -500001
AT: HYDERABAD
Case No.O. A. / 338/ 2020
Indusind Bank Limited, Secunderabad Branch
Laxmi, 1-8-448, S.P. Road,Begumpet, Secunderabad.
Rep. by its Deputy Vice President and Authorized Signatory
Devaraj Varadaraj, S/o Devaraj, ..... Applicant
AND
K.Hari Babu and Others .... Defendants
SUMMONS BY WAY OF SUBSTITUTE SERVICE / PAPER PUBLICATION
TO,
2. GAL Logistics Pvt Ltd., rep. by its Managing Director K. Hari Babu, Flat No. 502, Diamond House, H.No. 6-3-663/E, Amrutha Hills, Punjagutta, Hyderabad-500 082.
Take notice that the above applicant has instituted an application under section 19 of Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for recovery of **Rs.95,31,122.25/-** together with interest, costs and other reliefs.
In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.
You are hereby directed to appear on **21.10.2024 at 10.30 AM** before the Registrar, Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Palace heights Building, Abids, Hyderabad, in person or by an Advocate duly instructed as to why the reliefsprayer for should not be granted.
Take notice that in case of default the application will be hear and determined in your absence.
GIVEN UNDER MY HAND AND SEAL OF THIS TRIBUNAL ON THIS THE 2nd DAY OF SEPTEMBER 2024
DEBTS RECOVERY TRIBUNAL-II
FIRST FLOOR, TRIVENI COMPLEX,
PALACE HEIGHTS BUILDING, ABIDS, HYDERABAD-500 001.


# రఘునాథపాలెం ఎన్‌కౌంటర్‌కు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### ప్రతీకారం తీర్చుకుంటాం

### 9న జిల్లా బంద్‌కు సహకరించాలి

### మావోయిస్టు బికె-ఎఎస్ఆర్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్

**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టు పార్టీకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. గత కొన్ని నెలలుగా ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యానికే పరిమితం అయిన ఎన్‌కౌంటర్లు తాజాగా తెలంగాణ ప్రాంతంలో చోటుచేసుకోవడం సంచలనం రేకెత్తించింది. దండకారణ్యంలో వరుసగా జరిగిన ఎన్‌కౌంటర్లలో అనేకమంది మావోలు నేలకొరిగారు. ఛత్తీస్‌ఘడ్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్ల నుంచి ఇంకా తేరుకోని మావోయిస్టు పార్టీకు తాజాగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెం అటవీ ప్రాంతంలో గురువారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టు పార్టీ సభ్యులు మృతిచెందడంతో అలజడి రేగింది.

తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టు పార్టీ ఉనికి కోల్పోయిందని ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో తలదాచ్చుకుని అడపాదడపా సరిహద్దు ప్రాంతంలో అలజడులకు పాల్పడుతూ ఉనికి చాటుకుంటున్నారని పోలీసు ఉన్నతాధికారులు పలు సందర్భాల్లో వెల్లడించారు. సరిహద్దు ప్రాంతంలో మావోల కట్టడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన పూసుగుప్ప, వద్దిపేట, తిప్పాపురం, చెలిమెల, చెన్నాపురం ప్రాంతంలలో బేస్ క్యాంపుల నిర్మాణం చేపట్టి నిఘాను కట్టుదిట్టం చేశారు. దీంతో ఈ ప్రాంతంలో మావోయిస్టుల అలజడి కొంతమేర తగ్గుముఖం పట్టింది. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ పట్టు కోల్పోతున్న తెలంగాణ ప్రాంతంలో పార్టీకి పూర్వవైభవం తీసుకు రావాలని చర్యలు చేపట్టింది. ఒకప్పుడు మావోయిస్టుకు కంచుకోటగా ఉన్న ప్రాంతాలలో పాగా వేసేందుకు పావులు కదిపింది. అందులో భాగంగా మణుగూరు పాల్వంచ ఏరియా కమిటీలను ఏర్పాటు చేసింది. ఆయా కమిటీ సభ్యులు ఆడపాదడపా దండకారణ్యం నుంచి గోదావరి దాటి ఇల్లందు, గుండాల, మణుగూరు, పాల్వంచ అటవీ ప్రాంతం కేంద్రంగా చేసుకుని తమ కార్యకలాపాలు కొనసాగిస్తుంది. మావోయిస్టు పార్టీ మణుగూరు, పాల్వంచ ఏరియా కార్యదర్శి లచ్చన్న ఇల్లందు, గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి భద్రు నేతృత్వంలో పార్టీ కార్యకలపాలు కొనసాగిస్తున్నారని నిఘా వర్గాలు పసిగట్టాయి. గత కొంతకాలంగా నిఘాను కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలో దామెరతోగు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో కూంబింగ్ చేపట్టిన పోలీసులకు మావోయిస్టులకు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో అప్పుడు భద్రు దళంలో దళసభ్యుడు అశోక్ మృతిచెందగా దళం తప్పించుకుంది. గోదావరి దాటి మావోయిస్టు పార్టీ కార్యకలాపాలపై నిరంతరం నిఘా వేసిన నిఘా వర్గాలకు బుధవారం కరకగూడెం రఘునాథపాలెం అటవీ ప్రాంతంలో కూబింగ్ చేపట్టిన గ్రేహౌండ్స్ స్పెషల్ పార్టీ పోలీసులు బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో మణుగూరు, పాల్వంచ, ఏరియా కమిటీ కార్యదర్శి కుంజా వీరన్న అలియాస్ లచ్చన్న, అతని భార్య పూనెం లక్కీ తులసి, కొవ్వాసి రాము, పొడియం కోసయ్య (కోసి స్వగ్రామం చర్ల మండలం కొండెవాయి గ్రామం), దుర్గేస్‌లు మృతిచెందగా మరో మావోయిస్టు మాసయ్య తప్పించుకున్నట్లు తెలిసింది. అతని కోసం కూంబింగ్ జరుగుతున్నట్లు ఎస్పీ రోహిత్‌రాజ్ మీడియాకు వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన కొద్దిసేపటికే మావోయిస్టు పార్టీ భద్రాద్రికొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరిట పత్రికలకు లేఖ విడుదల చేశారు. కాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎటువంటి ఎన్‌కౌంటర్లకు ఆస్కారం ఉండదని ఈమేరకు లోపాయికార ఒప్పందాలు జరిగినట్లు ఊహాగానాలు వినిపించాయి. అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన సాగిస్తుందని, ఈ పాలన ఎటువంటి ఎన్‌కౌంటర్లకు ఆస్కారం ఉండకపోవచ్చునని మావోయిస్టు పార్టీ మేధావులు భావించారు. ఇదే క్రమంలో కొంతకాలంగా స్థబ్ధతగా ఉన్న ఈ ప్రాంతంలో నిల్సో రాధ హత్య దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. చర్ల మండలం చెన్నాపురం గ్రామ సమీపంలో ఆమెను హత్యచేసి ఆంధ్ర, ఒడిస్సా స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట లేఖ విడుదల చేసి పోలీసులకు సవాల్ విసిరినట్లు అయ్యింది. చింది.

**నెత్తుటి బాకీ తప్పదు .. ఆజాద్**

రఘునాదపాలెం ఎన్‌కౌంటర్‌కు ప్రభుత్వం జిల్లా ముగ్గురు మంత్రులు బాధ్యత వహించాలని మావోయిస్టు పార్టీ భద్రాద్రికొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ గురువారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. ఈ ఎన్‌కౌంటర్ బదులు తీర్చుకుంటామని నెత్తుటి బాకీ తప్పదన్నారు. రఘునాథపాలెం ఎన్‌కౌంటర్‌కు నిరసనగా 9న జిల్లా బంద్‌కు పిలుపు నిచ్చారు.

వార్త

మనిషి ఆకలితో ఉన్నప్పుడు అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మరిచిపోతాడు.

-అవ్వైయార్

# సంక్షోభంలో యువజనం!

ధర్మాధర్మాలు తెలియవని కాదు, ఒకటి ఒంట బట్టడం లేదు, మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్టుగా ఉంది యువతవిషయంలోపాలకులు వ్యవహరిస్తున్నతీరు. దేశంలో కోట్లాదిమంది యువతీ యువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నారని పెద్దలకు తెలియందికాదు. వారిలో నూతనోత్సాహంనింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖున్ని చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలగూర్చి పెద్దలకు క్షుణ్ణంగా తెలుసు. అయినా ఆవైపు అడుగులు వేస్తున్నట్లు హామీలు, ప్రకటనలు చేస్తున్నారే తప్పఆచరణలో చూపించలేకపోతున్నారు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మదనపడతారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించినవేగంతో శస్త్ర సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునికమానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు, ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాలవెనుక యువ శక్తి పాత్ర కీలకమైందనే విషయం కాదనలేం. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయవలసిన పవిత్ర బాధ్యత కూడా యువజన భుజ స్కంధాలపై ఉంది. ఇందుకోసం పాలకులు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారు. కానీ అవిఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. మారిన కాలానుగుణంగా పరిస్థితుల దృష్ట్యా ప్రధానంగా మన విద్యావిధానంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఎన్నో అధ్యయనాలు వెల్లడించినా ఆ కోణంలో సంపూర్ణ చర్యలు చేపట్టలేకపోతున్నారు. చాలా మంది విషయంలో చదివే చదువుకు, జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఈపరిస్థితి రానురాను పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పెద్దపెద్ద చదువులు చదివిన ఎందరో మెరికల్లాంటి విద్యార్థులు చిన్నచిన్న ఉద్యోగాలకు ఎగబడుతున్నారు. మరో జీవనోపాధి దొరక్క ఉన్నంతలో జీవించేందుకు అవసరమైన ఏదో ఒక ఉపాధి దొరికితే చాలుఅనే లక్ష్యంగా వారు ఈ ఉద్యోగాలకు క్యూలు కడుతున్నారు. తాజాగా మొన్న హర్యానా ప్రభుత్వం కాంట్రాక్ట్ స్వీపర్ ఉద్యోగాలకు ప్రకటనలు ఇచ్చింది. హర్యానా కౌన్సిల్ రోజ్‌గార్ లిమిటెడ్ (హెచ్‌కెఆర్ఎన్) ఈ ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానించింది. విస్తుపోయేలా ఆరువేల నూట పన్నెండు మంది పోస్టుగ్రాడ్యుయేట్లు, ముప్పైతొమ్మిదివేల తొమ్మిది వందల తొమ్మిది మంది గ్రాడ్యుయేట్స్, లక్షా ఇరవై వేలమంది అండర్ గ్రాడ్యుయేట్స్ దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగం పొందిన వారు ప్రభుత్వ విభాగాల్లోనూ, బోర్డులు, కార్పొరేషన్లు తదితర కార్యాలయాల్లో ఊడ్చడం, శుభ్రంచేయడం లాంటి పనులు చేయాల్సి ఉంటుంది. అందుకు సిద్ధపడే పట్టభద్రులు, పోస్టుగ్రాడ్యుయేట్స్ సిద్ధపడ్డారంటే నిరుద్యోగ పరిస్థితి ఏస్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో గ్రామాల్లో రోజువారీ కూలికి వెళుతున్నారు. చిన్నచిన్న ఉద్యోగాలకు కూడా ఎగబడుతున్నారు. అంతే కాదు ఆ ఉద్యోగాల కోసం లక్షలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధపడుతున్నారంటే ఊహించుకోవచ్చు. ఇలా దళారుల చేతిలో మోసపోయినవారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్యం, ఆర్థిక, సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. ఈ ఉద్యోగాలకోసం పోటీపడుతున్న నిరుద్యోగులు లక్షల సంఖ్యలో ఉన్నారు. దేశవ్యాప్తంగా చూస్తే కోట్లల్లో ఉన్నారని చెప్పొచ్చు. గ్రామాల్లో ఉన్న యువత అన్ని పనులు పక్కనపెట్టి నగరాలకు, పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. ఇందుకు వేలాది రూపాయల వ్యయం చేస్తున్నారు. దీన్ని సొమ్ము చేసుకునేందుకు కోచింగ్ సెంటర్లు తమ శక్తికొద్దీ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ పోటీపరీక్షలు ఆలస్యమయ్యే కొద్దీ కోచింగ్ సెంటర్లకు అంత లక్ష్మీప్రసన్నం అవుతుంది. మరొకపక్క ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా దళారుల ప్రమేయం లేకుండా ఈఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేందుకు అటు రాష్ట్రప్రభుత్వాలు, ఇటు కేంద్రప్రభుత్వం కూడా శతవిధాల ప్రయత్నంచేస్తున్నది. అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లుచేస్తున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈదళారులు ఏదోఒక రూపంలోఎక్కడో చోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. గతంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన అత్యంత కీలకమైన పరీక్షలకు సంబంధించి ఏకంగా ఆ కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులేచేతివాటం ప్రదర్శించారు. ప్రశ్నపత్రాలు సంపాదించి వ్యాపారమే చేశారు. దాదాపు వందమందికిపైగా ఈ కేసుకు సంబంధించి పోలీసులు అరెస్టుచేశారు. న్యాయస్థానాల్లో కేసులు నడుస్తున్నాయి. అయితే అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలనేది సాధ్యమయ్యేపనికాదు. ఎవరు అధికారంలో ఉన్నా అందరికి ఉద్యోగాలు కల్పించలేరనేది కాదనలేని వాస్తవం. అలా కోరుకోవడం కూడాఏమాత్రం సమంజసం కాదు. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా రోజురోజుకు యువజనుల్లోనిరుత్సాహం పెరిగిపోతున్నది. ప్రధానంగా రాష్ట్రప్రగతికి పట్టుకొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతపరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకొని దుర్భరపరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు కళ్లు తెరవాలి. యువతీయువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ప్రభుత్వ వైఖరిలో మార్పురావాలి. యువజన సంక్షేమకార్యక్రమాల్లోనూ, స్వయంఉపాధి పథకం అమలులోనూ అవినీతి, అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించాలి.

> సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.



సెనెకా

> అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాల నివ్వవు.



ఆస్కార్‌వైల్డ్

# ప్రజావాక్కు



## పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలి

గృహ అవసరాల కోసం విద్యుత్ శక్తి సరఫరాలో హెచ్చు తగ్గులు నివారించుటకు ప్రతి వాడలలో వినియోగదారుల అవసరం, వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని తగు సామర్థ్యంగలకరెంటు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు, చేస్తున్నారుకూడా. దీని వలన వినియోగదారులకు నాణ్యమైన కరెంటుసరఫరా జరుగుతున్నదనడంలో సందేహం లేదు. కానీ ఈ ప్లింత్ ఏరియా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసిన స్థలంలో సరైన రక్షణ కవచాలు ఏర్పాటు చేయడం లేదు. నిర్వహణ లోపంవలన భూమిపై చిన్న చిన్న పిచ్చిమొక్కలు చెట్లుపెరుగుతున్నాయి. కొంతమంది వ్యక్తులు సామాజిక బాధ్యతను విస్మరించి అక్కడ చెత్తాచెదారం వేయడం జరుగుతున్నది. ఫలితంగా క్రిమికీటకాలకు స్థావరంగా మారుతున్నది. దోమలువ్యాప్తిచెందడానికిదోహదం చేస్తున్నది.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## నాయకుల్లో మార్పు రావాలి

మహిళలు, యువతులు అర్ధరాత్రి స్వేచ్ఛగా బయట తిరగగలగటం అనేమాట అటుంచి పట్టపగలుఆఫీసులు, ఆస్పత్రులు, స్కూళ్లు, కాలేజీలు, ఆఖరికిఇంట్లో ఉండే మహిళ సైతం ఎప్పుడేం జరుగుతుందో, తనని ఎవరేంచేస్తారో అనే సంశయంతో బిక్కుబిక్కుమంటు బతుకుతున్న పరిస్థితులు దేశంలో ఉన్నాయి. అధికార పార్టీకి చెందిన వారు చట్టసభల్లో మహిళలను ఉద్దేశ్యపూర్వకంగా అవమానిస్తున్నారు. తమను ఎవరూఏమీ చేయలేరనే ధైర్యంతో మహిళలను, యువతులను లైంగికంగా వేధిస్తూ వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. వారికి పాలకపార్టీ వారు సహకరిస్తున్నారు. ప్రజలకు ఆదర్శంగాఉండవలసిన నాయకులెన్నోతప్పులు చేస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలంప్రారంభమైన నేపథ్యంలో మలేరియా, డెంగీ, టైఫాడ్ వంటి వ్యాధులు ప్రజలను భయపెడుతున్నాయి. వర్షపు నీరు రోడ్లపై సైడ్ కాలువలలో నిలువ ఉండడంతో దోమల గుడ్లు పెట్టి ఎక్కువ పునరుత్పత్తి అయ్యే అవకాశంఉంది. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ డ్రైనేజీని క్లీన్ చేస్తూ బీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల మందు కొట్టాలి. అధికారుల ప్రజల సమిష్టి కృషితో సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చు.

-కె.నారాయణస్వామి, నల్గొండ

## ప్రకృతిని అంచనా వేయలేం

ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అధికార పీఠంలోకి రాగానే నష్టాలు, కష్టాలు వరదలు వచ్చాయని, బెజవాడ నగరం వరదల్లో మునిగిపోయిందని, దానికి కారణం గత ప్రభుత్వం వైఫల్యం అని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. నీరు పల్లమెరుగు నిజము దేవుడెరుగు అనే సామెతను మరిచిపోయారు. నీటిప్రవాహం ఆపుతూ జనావాసాలు ఏర్పాటుచేస్తూ రియల్ఎస్టేట్ వ్యాపారానికి కొమ్ముకాస్తూ అదే జీవిత ధ్యేయంగా పెట్టుకున్న మనుషులు, ఉద్యోగుల సంఘాల జేఏసీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల ఉపాధ్యాయుల ఒకరోజు మూలవేతనాన్ని విరాళంగా ప్రకటించడం చాలా విచిత్రంగానూ, బాధగానూ అనిపిస్తూ ఉంది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## అనుమతులు ఇవ్వకూడదు

వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలు రసాయనాలతో చేసిన వినాయక ప్రతిమలు కాకుండా మట్టి వినాయకులను మాత్రమే పూజించాలి. ఈ యేడాది ఎలాగూ సమయం అయిపోయింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టి వచ్చే యేడాది నుండి రాష్ట్రంలో ప్లాస్టర్ ఆఫ్‌ప్యారిస్ విగ్రహాల తయారీ, విక్రయాలను నిషేధించాలి. మండపాలు ఏర్పాటుసమయంలో మట్టి విగ్రహాలు పెట్టేవారికే అనుమతులు ఇవ్వాలి. అప్పుడే ప్రజలు మట్టి విగ్రహాలవైపు దృష్టిపెడతారు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ అంటే దాదాపు అది విషపదార్థంతోనే సమానం. మనకు అన్నీ ఇస్తున్నా మట్టిని పూజించడం మానేసి విష పదార్థాన్ని పూజించడం ఎంతవరకు సమంజసమో ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

-పద్మనాభుని మణిదీప్, హైదరాబాద

## మెరుగుపడుతున్న దౌత్య సంబంధాలు

భారత్ తన చుట్టుపక్కల ఉన్న దేశాలను మచ్చిక చేసుకోవడానికి విశ్వమిత్ర పేరుతో చేతులు చాచుతోంది. ఇప్పటికే చర్చల సంప్రదింపుల ద్వారా చైనా, కాలాధాన్ ప్రాజెక్టు ద్వారా మాల్దీవులను తనలో ఇముడ్చుకున్నది. ఇప్పుడు భారత్ మలేషియాతో డిజిటల్ ఆర్థిక బంధానికి తెర తీసింది. ఈ డిజిటల్ ఆర్థిక అనుసంధానత వల్ల దళారీ వ్యవస్థపోవడంతోపాటు పారదర్శకత పెరుగుతుంది. మరోవైపు డిజిటల్ ఇండియా లక్ష్యం నెరవేరుతుంది. దానితోపాటు విద్యసాంస్కృతిక రంగాలు రక్షణ, ఆర్థిక, విదేశీవాణిజ్యం లాంటి చాలారంగాల్లో ఒప్పందాల ద్వారా ఉభయ తారకం ఒనగూరుతుంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# మానవాళికి శత్రువులు మాదకద్రవ్యాలు

**రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు డ్రగ్స్‌పై సీరియస్ చర్యలు తీసుకుంటామని అంటున్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ఆలోచనలు, అలవాట్లు గమనిస్తూ ఉండాలి. తప్పులుంటే సవరించాలి. అవసరమైతే డాక్టర్ సలహామేరకు చికిత్స అందివ్వాలి. ఎవరైనా మత్తుకు బానిసలై ఉంటే వారికి డ్రగ్స్ అడిక్షన్ కేంద్రాలు, మానసిక వైద్యుల ద్వారా చికిత్స అందించి, మామూలు స్థితికి వచ్చేటట్లు చేయాలి. బాధ్యతలు నేర్పుతూ మంచి పౌరులుగా ఎదిగేటట్టు చూడాలి. కుటుంబ సభ్యుల మధ్యమంచి వాతావరణం ఉండేటట్లు చూడాలి. మార్కులు, ర్యాంకుల కంటే పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. సెల్‌ఫోన్ల వాడకం మీద, వారు చేసే స్నేహాలపైనా, వారు చూసే వివిధ వెబ్‌సైట్లు పరిశీలన చేస్తూ ఉండాలి. రేవ్ పార్టీలు, రిజార్ట్ పార్టీలు, కొత్తకొత్త పార్టీలు జోలికి పోకుండా నియంత్రణ చేసుకోవాలి.**



ఐ.ప్రసాదరావు

దక్షిణాది రాష్ట్రాల్లో మత్తుమందు వాడకం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి వాడకం అధికంగా జరుగుతుంది. తరచూ పట్టుబడడం కనపడుతుంది. ఇక ఇటీవల ఖమ్మంలో మత్తుకు బానిస అవ్వొద్దని తండ్రి మందలిస్తే సాక్ష్యాత్తు ఆ తండ్రినే కడతేర్చాడు ఒక కొడుకు. రకరకాల అఘాయిత్యాలు, దాడులు, ఆత్మహత్యలకు కారణం మాదకద్రవ్యాలు వాడకంఅని తెలుస్తోంది. భవిష్యత్తులో మంచి సమాజం ఏర్పడాలి అంటే తక్షణమే మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలపై ఉక్కుపాదం మోపాలి. ప్రపంచ జనాభాలో 22 శాతం జనాభా మత్తు మందులకు బానిసలుగా గత దశాబ్దకాలంలో చేరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 296 మిలియన్ల మంది డ్రగ్స్ వాడుతుండగా, వీరిలో 36మిలియన్ల మంది తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. 40 శాతం యువత మత్తులో మునిగితేలుతుంది. 315 మిలియన్ అమెరికన్ డాలర్ల డ్రగ్స్ వ్యాపారం జరుగుతోంది. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారుతోంది. ఇకనైనా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రస్తుత ప్రపంచంలో ఉగ్రవాదం తరువాత అంత 'పెను సవాలు'గా పరిణమిస్తున్న సమస్య మాదకద్రవ్యాల వినియోగం. పురాతన కాలం నుండి చాలా దేశాల్లో ఈ సమస్య ఉన్నప్పటికీ కొద్దిమందికి మాత్రమే పరిమితమై, రెండు, మూడు రూపాల్లో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే లభ్యమయ్యే పరిస్థితి ఉండేది. అయితే నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రకరకాల మాధ్యమాలు, పద్ధతుల ద్వారా పట్టణాల నుండి మారుమూల ప్రాంతాలకు అందుబాటులోకి వచ్చింది. దీంతో ముఖ్యంగా యువత బలి అవుతుంది. మత్తుకు అలవాటుపడిన వారు శారీరకంగా మానసికంగా అనారోగ్యాలకు గురై మరణాలు పెరుగుతున్నాయి. ఈ ఊబిలోంచి యువతను బయటకు తీసుకువచ్చేలా అందరికి డ్రగ్స్ వాడకంవల్లకలిగే నష్టాలుతెలిపి అవగాహన కల్పించాలి. యువత ముందు సరదాగా, హుషారు కోసం అలవాటు పడి, తరువాత బానిసలై శారీరక మానసిక బాధలు అనుభవిస్తూ జీవితాన్ని అర్థాంతరంగా ముగిస్తున్నారు. నిజం తెలిసినా మార్పులేని, మరువలేని వారిగా ఉండటం జరుగుతుంది. దీనికి అలవాటుపడిన వారు శారీరక, మానసిక నియంత్రణ కోల్పోవడం జరుగుతుంది. విలక్షణ శైలి ప్రదర్శిస్తారు. శరీర భాగాలు మెదడు, మూత్రపిండాలు, నాడీ వ్యవస్థ, గుండె, లివర్, జీర్ణవ్యవస్థ సున్నిత భాగాలు బాగా దెబ్బతిని మృత్యుకౌగిటలో మునిగిపోతున్నారు. ఆర్థికంగా చితికి, అయినవారికి దూరమై బతుకు బుగ్గిపాలు అవుతున్న మత్తు బానిసలు ఎందరో. మనదేశంలో మాదకద్రవ్యాలకు ఏడు కోట్ల ముప్పైలక్షల మంది బానిసలైనట్లు మరో అంచనా. సరిహద్దు దేశాలు అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్ నుంచి విరివిగా మత్తు పదార్థాలు మనదేశంలో రహస్య మార్గాల్లో చేరుతున్నట్లు సమాచారం. జల, వాయు మార్గాల ద్వారా చీకటి వ్యాపారాలు చేస్తూ, మత్తు సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారు. ఈ చీకటి సామ్రాజ్యంలో అనేక చిన్న, పెద్ద వ్యక్తుల సంబంధాలు ఉన్నట్లు భోగట్టా. ముఖ్యంగా మారిజువానా, చరస్, నల్లమందు, హెరాయిన్, బ్రౌన్‌షుగర్, యన్.పి.యస్ తదితర మత్తుమందులు మనదేశంలో ఎక్కు



వగా వాడుతున్నారు. పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, కేరళ, త్రిపుర రాష్ట్రాలలో ఎక్కువ మత్తు మందు వినియోగంలో మందు వరసలో ఉండగా, క్రయవిక్రయాలు హైదరాబాద్, చెన్నైలో ఎక్కువగా జరుగుతున్నాయి అని గణాంకాలు చెబుతున్నాయి. చైనా, పాకిస్థాన్ నుండి సరిహద్దుల్లో కొన్ని కోట్ల రూపాయల విలువైన మత్తు మందులు మనదేశ సిబ్బంది తరచూ పట్టుకుంటున్నారు. అంతేకాకుండా ఆఫ్రికా దేశాల నుండి అనేక రకాల మత్తుమందులు వస్తున్నాయి. తరచూ హైదరాబాద్‌లో పట్టుకోవడం జరుగుతుంది. గంజాయి స్వాధీనం చేసుకుంటున్నారు. మారుమూల ప్రాంతాల్లో పండిస్తూ, అనేక ప్రాంతాలకు ఎగుమతి చేస్తూ తరచూ పట్టుబడుతూ ఉండడం నిరంతరం మనం చూస్తూనే ఉన్నాం. మనదేశం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్జ్టన్స్ చట్టంచేశారు. దీనిని ఆధారంగా కఠినచర్యలు తీసుకుంటున్నారు. ఈ డ్రగ్స్ ముక్కు, నోరు, ఇంజెక్షన్ ద్వారా తీసుకుని మరో ప్రపంచంలో తూలుతున్నారు. రసాయనిక పూతతో మాత్రలు, చూర్ణం, ద్రవాలుగా సుమారు ఏడువందల రూపాల్లో మత్తు బాబులు స్వీకరిస్తున్నారు అంటే ఆశ్చర్యం కలుగుతుంది. నూతన ప్రసార మాధ్యమాలు వాట్సాప్, వివిధ వెబ్‌సైట్లు ద్వారా ఈ దందా నడుపుతున్నారు. ముఖ్యంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు ఈ మత్తు పదార్థాలకు బానిసలు చేసి మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఈ వ్యాపారి వర్ధిల్లునట్లు చేసుకుంటున్నారు. పెద్ద పెద్ద నగరాలు పట్టణాల్లోనే కాకుండా చివరికి చిన్న పల్లెల్లో చిల్లర దుకాణంలో కూడా కొన్ని చోట్ల లభ్యం అవుతుంది. మనదేశంలో సోదాలు చేసే క్రమంలో అక్రమంగా దొరికే మాదకద్రవ్యాల్లో అరవై శాతం ఒక్క పంజాబ్ రాష్ట్రంలో దొరుకుతూ ఉండడం గమనార్హం. అక్రమ మాదకద్రవ్యాల కేసుల్లో దొరికిన వారిని విదేశాల్లో ముఖ్యంగా చైనా, సౌదీ అరేబియా, సింగపూర్, అమెరికా లాంటి దేశాల్లో ఉరిశిక్షను అమలు చేస్తున్నారు. మనదేశంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్, ఎన్ఫోర్స్‌మెంట్ పోలీసులు శాఖలు వారు కేసులు నమోదు చేస్తున్నారు. ఇంకా పదునైనా చట్టాలు తయారు చేసిపటిష్టంగా అమలు చేయాలి. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముప్పైఐదు మిలియన్ల మంది మాదకద్రవ్యాలకు బానిసై, అనేక రుగ్మతలతో బాధపడుతున్నట్లు తెలిపారు. ఈ మత్తు పదార్థాలకు బానిసలై బలహీన క్షణాల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మనదేశంలో వీధి పిల్లలు కూడా ఎక్కువగా మత్తుకి బానిసలవుతున్నారు. ధనిక వర్గానికి చెందిన వారు కూడా ఈ మత్తులో మునిగిపోతున్నారని తరచూ మీడియా ద్వారా వెలుగు చూస్తున్నాయి. 2019లో జరిగిన ఆత్మహత్యల్లో 98.2 శాతం మత్తుకు బానిసైనవాళ్లే అని నివేదికలు చెబుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు డ్రగ్స్‌పై సీరియస్ చర్యలు తీసుకుంటామని అంటున్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ఆలోచనలు, అలవాట్లు గమనిస్తూ ఉండాలి. తప్పులుంటే సవరించాలి. అవసరమైతే డాక్టర్ సలహామేరకు చికిత్స అందివ్వాలి. ఎవరైనా మత్తుకు బానిసలై ఉంటే వారికి డ్రగ్స్ అడిక్షన్ కేంద్రాలు, మానసిక వైద్యుల ద్వారా చికిత్స అందించి, మామూలు స్థితికి వచ్చేటట్లు చేయాలి. బాధ్యతలు నేర్పుతూ మంచి పౌరులుగా ఎదిగేటట్టు చూడాలి. కుటుంబ సభ్యుల మధ్యమంచి వాతావరణం ఉండేటట్లు చూడాలి. మార్కులు, ర్యాంకుల కంటే పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. సెల్‌ఫోన్ల వాడకం మీద, వారు చేసే స్నేహాలపైనా, వారు చూసే వివిధ వెబ్‌సైట్లు పరిశీలన చేస్తూ ఉండాలి. రేవ్ పార్టీలు, రిజార్ట్ పార్టీలు, కొత్త కొత్త పార్టీలు జోలికి పోకుండా నియంత్రణ చేసుకోవాలి. పిల్లల సాధక బాధకాలు తెలుసుకుని సమస్యలు విని, స్నేహితులు వలే తల్లిదండ్రులు మెలగాలి. మత్తుమందులకు చిత్తుకాకుండా, మంచి పౌరులుగా తమ పిల్లలను తీర్చిదిద్దుటలో తల్లిదండ్రులు ప్రధాన బాధ్యత తీసుకోవాలి. •

# దేశాభివృద్ధిలో పోషకాహారం పాత్ర కీలకం

డిజె మోహనరావు

ఆరోగ్యవంతులు కలిగిన దేశంలో అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఆరోగ్యంలో పోషకాహారం కీలకపాత్ర వహిస్తుంది. పౌష్టికాహార లోపం భారంతో మనదేశం గణనీయమైన సవాలును ఎదుర్కొంటోంది. ఈ సమస్య దేశంలోని సామాజిక, ఆర్థిక సాంస్కృతిక వ్యత్యాసాల సంక్లిష్ట మిశ్రమంతో ముడిపడి ఉంది. పోషకాహార లోపం అనేది ఐదేళ్ల కంటే తక్కువైన పిల్లల్లోను, గర్భిణీ స్త్రీలలోనూ, యుక్త వయస్సు వారిలో ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ఒక సంవత్సరం వ్యవధిలో రోజువారీ కనీస ఆహార శక్తి అవసరాలను తీర్చడానికి తగినంత ఆహారాన్ని పొందలేకపోవడాన్ని పౌష్టికాహార లోపం అని అంతర్జాతీయ సంస్థలు నిర్వచించాయి. పోషకాహార లోపాన్ని వేస్టింగ్ (ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం), స్టంటింగ్ (వయసుకు తగ్గ ఎత్తు లేకపోవడం) తక్కువ బరువు కలిగి ఉండడం, విటమిన్లు మినరల్స్ లోపాలు అనే నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార భద్రత పోషకాహార స్థితి తాజా నివేదిక 2024ప్రకారం దేశజనాభాలో 55.6 శాతం ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో లేదు. ఐదేళ్ల వయస్సు కంటే తక్కువ ఉన్న పిల్లల్లో వేస్టింగ్ 18.7 శాతం, స్టంటింగ్ 31.7 శాతం, తక్కువ బరువు 27.4 శాతం పిల్లలు ఉన్నారని తెలిపింది. 15 నుండి 49 మధ్య వయస్సు మహిళలో పోషకాహారలోపం 18.7శాతం ఉంది. దేశ జనాభాలో సరైన ఆహారం లభ్యంకాక 16.6 శాతం పోషకాహార లోపంతో ఉన్నారని, కనీసం 38శాతం అనారోగ్యకరమైన ఆహారాన్ని తింటున్నారని ఈ యేడాది మే 29న విడుదల చేసిన గ్లోబల్ ఫుడ్ పాలసీ రిపోర్టు 2024 తెలిపింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023లో మనదేశం 111 వస్థానంలో నిలిచింది. పోషకాహార లోపం ఉన్న పిల్లలు తరుచుగా వ్యాధులకు గురవ్వడమే కాక మరణించే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా పిల్లల్లో శారీరక, మానసిక అభివృద్ధి జరగక అభ్యాస సామర్థ్యాలు, విద్యాపనితీరు సరిగా జరగదు. యుక్త వయస్సులో పోషకాహార లోపం వల్ల




ఉత్పాదకత తగ్గి దేశ జిడిపి తగ్గుతుంది. రక్తహీనత తల్లులు అనారోగ్య శిశువులకు జన్మనిచ్చి పోషకాహార లోపాల చక్రాన్ని శాశ్వతంచేస్తారు. పోషకాహార లోపం తరచుగా ఆర్థికంగా అట్టడుగు, వెనుకబడిన వర్గాలను ప్రభావితం చేస్తుంది. ఇది సామాజిక అసమానతలను పెంచుతుంది. కారణాలలో అత్యంత ప్రధానమైనది పేదరికం. వీరిలో కొనుగోలు శక్తి తక్కువగా ఉండడం వలన సంతులిత ఆహారాన్ని తీసుకోలేక పోతున్నారు. ఒకరి సంపాదనపైనే ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తారు. మలేరియా, అతిసారం వంటి అంటువ్యాధులు పోషకాహార లోపానికి కారణమవుతున్నాయి. గర్భంతో ఉన్నవారికి ఎక్కువ మోతాదులో పోషకాలు అవసరం. కాని వారికి సరైన అవగాహన లేక పోషకాహార లోపానికి గురవుతున్నారు. కొన్ని కుటుంబాలలో బాలురులతో పోల్చితే బాలికలకు తక్కువ ఆహారాన్ని అందచేయడం ఈ లోపానికి ఒక కారణం. అనాథ పిల్లలు, వృద్ధులు ఎక్కువ శాతంలో పోషకాహార లోపానికి గురవుతారు. గిరిజనులు, సామాజికంగా వెనుకబడినవారు. మురికివాడ నివాసితులు, సంచార జాతులు తదితర వారికి తగినంత ఆర్థిక పరిపుష్టి లేక సమతుల్య ఆహారాన్ని పొందలేకపోతున్నారు. పేలవమైన పారిశుధ్యం, పరిశుభ్రత పద్ధతులు వ్యాధులకు కారణమయ్యే పరాన్న జీవులకు గురికావడాన్ని పెంచుతుంది. ఇవి శరీరంలోని పోషకాల శోషణ వినియోగాన్ని ప్రభావితంచేసి పోషకాహారలోపాన్ని పెంచుతున్నాయి. జాతీయ ఆరోగ్యవిధానం 2025 నాటికి ప్రభుత్వ ఆరోగ్య వ్యయాన్ని జిడిపిలో ప్రస్తుతమున్న 1.2శాతం నుండి 2.5శాతానికి పెంచాలని సిఫార్సును అమలుచేయాలి. పోషకాహారం, ఆహారభద్రత, పేదరికం ఒకదానితో మరొకటి విడదీయరాని సంబంధం కలిగి ఉంటాయి. పేదరికాన్ని రూపుమాపడానికి కృషి చేయాలి. అందరికీ ఆహార భద్రతను కలిగించాలి. గిరిజనులకు, ఆర్థికంగా అట్టడుగు వర్గాలకు, పోషకాలు కలిగిన ధాన్యాలను, పదార్థాలతోపాటు పండ్లను పౌరసరఫరాల దుకాణాలద్వారా సబ్సిడీతో అందివ్వాలి. వ్యాధి నిరోధక టీకాలను ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. గ్రామీణ ప్రాంతాలలో వైద్యసౌకర్యాలు పెంచాలి. స్థానికసంఘాలను భాగస్వామ్యంచేయాలి. గ్రామీణ ప్రాంతాలలో ప్రసవానంతర సామాజిక మూఢనమ్మకాలు, కట్టుబాట్లను తెంచాలి. ప్రజలలో చైతన్యంపెంచాలి. స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా చేయూత అందించాలి. ఏదిఏమైనా ప్రతీ ఒక్కరం దీనిని రూపుమాపడానికి కృషిచేయాలి. •

# సమగ్ర జనగణనతోనే సంతులిత ఆర్థికాభివృద్ధి



డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

నేడు దేశంలో జరుగుతున్న ఆర్థిక వృద్ధి కొందరిది మాత్రమే. అదే ఆర్థికాభివృద్ధి జరిగితే అది అందరిదీ. సమ్మిళిత వృద్ధిగా అందరినీ కలుపుకొని ఉద్యోగితతో ఉపాధితో జరిగే ఆర్థిక అభివృద్ధిలోమనుషులు సంతోషంగా ఉంటారు. సగందేశం చీకట్లో ఉంటే దేశం వెలిగిపోతుందని, 2047 కల్లా ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందని, దేశంలో కులాలే లేవని, ఉండేది నాలుగే నాలుగు కులాలని, ఒకటి పేదలు రెండు యువత మూడు స్త్రీలు, నాలుగు రైతులు అంటూ వినూత్నంగా సిద్ధాంతాలు చెప్పుకుంటూ కుబేరుల సామ్రాజ్యాన్ని స్థాపించుకుంటూ దానిని వృద్ధిచేసుకుంటూ ఇదే దేశాభివృద్ధి అంటే లెక్కలు కుదురుతాయా? పేదలు ఎవరో నిరుద్యోగులు ఎవరో వారి ఆర్థిక స్థితిగతులు ఏమిటో తేల్చాలి కదా? అందరి అభివృద్ధి కదా మహాత్ముడు కోరుకున్నది. కొందరి అభివృద్ధి మాత్రమే దేశాభివృద్ధి కాదన్నారనేది పాలకులు మరిచిపోతే ఎలా? దేశ అభివృద్ధిలో ఎవరు పాలుపంచుకుంటున్నారో లేరో తెలిసేది కులగణనతోనే అని ఎప్పటి నుంచో ఎందరో చెబుతుంటే ప్రభుత్వాల తాత్సారం ఎందుకు? దేశంలో ఎవరు ఏ మేరకు స్వదేశీ పాలనలో అభివృద్ధి ఫలాలు అందుకున్నారు. ఎవరు అభివృద్ధిలో సమ్మిళితమైనారో, వృద్ధిఫలాలు ఎవరు పొందలేకపోయారు ఇలాంటి వాటిని అంచనా వేయడానికి కులాల వారీగా జనాభా సేకరణ దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టితే దేశ ప్రజల ఆర్థిక పరిస్థితి తెలుసుకునేందుకు వీలవుతుంది. ప్రపంచ దేశాలలో మనది అయిదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అంటే సరిపోదు. జనాభా రీత్యా కూడా మనం ప్రపంచంలో మొదటిస్థానంలో ఉన్నాం. అందుకే మనం జనాభా రీత్యా అందరి ఆర్థిక పరిస్థితి తెలుసుకోవాలి. గత నాలుగు సంవత్సరాలుగా భారత ప్రభుత్వం 85కోట్ల మందికి ఉచితంగా రేషన్ పంపిణీ చేసిందని మరువరాదు. విభజించు పాలించు విధానంతో కులాలమధ్యచిచ్చు పెడుతూ మతాల మధ్య చిచ్చుపెడుతూ పాలన సాగించే విధానానికి స్వస్తిచెప్పి ఏ కులంవారు ఏమతం వారు వృత్తి ఉద్యోగ ఆదాయాలలో వెనుకబడిపోయారో లేదో ముందంజలో ఉన్నారు అనేదాన్ని తెలుసుకోవాలంటే కుల, జనగణన సేకరణను చేపట్టడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం. వెనుకబ



డిన కులాలతోపాటు అగ్రవర్ణాల వారికి కుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి అన్నివర్గాల వారికి అభివృద్ధి అనేది తెలుసుకోవాలి. ఇప్పటికీ దేశంలో ఎన్నో సామాజిక వర్గాలకు కనీస సదుపాయాలు అందడం లేదనే వాస్తవాన్ని గ్రహించాలి. ఇది తెలియ చేయాలంటే కులాలవారీగా లెక్కలుకావాలి. ముఖ్యంగా జనాభాలో 52 శాతం ఉన్న బిసిల ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలి. 2011లో యూపిఏ ప్రభుత్వం కులాల జనాభా లెక్కల సేకరణ ఆక్షేపంగా లేకుండా శాస్త్రీయంగా చేపట్టగా 2016 గ్రామీణ అభివృద్ధి పార్లమెంటరీ జనాభా లెక్కలు ఎటువంటి తప్పులు లేవనితేల్చింది. అయితే ఎన్డీయే ప్రభుత్వం ఈ జనాభా లెక్కలను బయట పెట్టకపోగా ఆ జనాభా లెక్కలు తప్పులు అని సుప్రీంకోర్టుకు తెలియచేసింది. కొత్తగా జనాభా లెక్కల సేకరణ చేపట్టను లేదు. 2011లో సామాజిక ఆర్థిక కులాల లెక్కల్లో 46 లక్షల కులాల పేర్లు ఉన్నాయి. ఒక్కో కులానికి ఎన్నో ఉపకులాలు ఉన్నా ఇన్ని కులాలు ఎలా ఏర్పడ్డాయో ఈ కులాల గణన ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు లెక్కించకపోతే మన పాలకులు ప్రజలు ఎలా అభివృద్ధిలో మమేకం చేయగలరు. దేశంలో అనేక కులగణాంకాల వివరణ ప్రకారం కులసంఘాల ప్రకారం 80శాతం జనాభా ప్రభుత్వ రాయితీలతో అభివృద్ధిలోకి రావాలని తాపత్రయపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం పెరుగుతున్న జాతీయ ఆదాయాలు అందరికీ అందడంలేదు. ప్రభుత్వ ఉద్యోగాలు గణనీయంగా తగ్గిపోయాయి పేదరికం పెరిగిపోయింది. మానవ అభివృద్ధి అత్యంత అల్పంగా ఉన్న దేశం మనది. స్థూల జాతీయోత్పత్తి రీత్యా ప్రపంచంలో అయిదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పటికీ మానవ అభివృద్ధి 2022లో ఐక్యరాజ్యసమితి వారుచేపట్టిన నివేదిక ప్రకారం 191దేశాల్లో మనదేశం ర్యాంకు 132గా ఉన్నదంటే మన దేశ పౌరులు విద్యావైద్యం, విద్య ఉపాధి అవకాశాల రీత్యా వారి జీవన ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంగా జీవించడం లేదని తెలుస్తున్నది. ఐదుట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థవైపుగా మనదేశం ఎదుగుతున్నదంటే ఇలా పెరుగుతున్న ఆదాయాలు ఎవరు జేబులోకి పోతున్నాయో పాలకులు తెలియదా? లోపభూయిష్టమైన ఆర్థిక అభివృద్ధి ఫలితం ఇది. కావున కులాల జనాభా లెక్కల సేకరణతో వారి ఆర్థిక స్థితిగతులు లెక్కించకపోతే మన పాలకులు ప్రజలు ఎలా అభివృద్ధిలో మమేకంచేయగలరు. కులం అనేది సామాజిక వర్గం. అది వెనుకబడిపోతే ఆర్టికల్ 16(4) ప్రకారం ప్రభుత్వం వెనుకబడిన కులంగా ప్రకటించాలి. ఆర్టికల్ 15(4), 15(5) ప్రకారం సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన వారిని షెడ్యూల్ కులాల తెగల వారుగా గుర్తించి వారికి ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందించి అభివృద్ధి పరచాలి. వెనుకబడిన కులాలను గుర్తించడం లెక్కించడం రాజ్యాంగం పరిధిలోనిది. జనాభా లెక్కల ద్వారా వారి విద్యా, ఉద్యోగ ఆదాయ రాజకీయ తదితర అంశాల పరిశీలన ఎప్పటికప్పుడు చేయాలి. •

# ఆ మూడు దేశాలు మధ్యవర్తిత్వం నెరపగలవు

## రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో, సెప్టెంబరు 5:** దాదాపు రెండున్నరేళ్లుగా ఎడతెరిపిలేని దాడులతో ఉక్రెయిన్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న రష్యా తాజాగా శాంతి చర్చల ప్రస్తావన తెచ్చింది. భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు మాస్కో-కీవ్ మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించగలవని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. ఇప్పటికే యుద్ధం మొదలైన తొలి వారంలోనే తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో కుదిరిన ప్రాథమిక ఒప్పందాన్ని ఉక్రెయిన్ అమల్లోకి తేలేదని ఆయన విమర్శించారు. ఆ ఒప్పందం ఆధారంగానే భవిష్యత్తులో శాంతి చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. వ్లాదివాస్తోక్‌లో జరుగుతున్న ఈస్ట్రన్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సు సందర్భంగా పుతిన్ ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం వెల్లడించారు. తాము ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధంగానే ఉన్నమన్నారు. తాము ఎన్నడూ వాటిని తిరస్కరించలేదని గుర్తు చేశారు. అసంబద్ధ డిమాండ్ల ఆధారంగా వీటిని చేపట్టలేమని పుతిన్ చెప్పారు. 'ఇస్తాంబుల్‌లో జరిగిన చర్చల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడి ప్రతినిధుల బృందం ఒప్పందంపై సంతకం చేసింది. అంటే ఆ షరతులపై ఉక్రెయిన్ సంతృప్తిగానే ఉన్నట్లే లెక్క. అమెరికా, ఐరోపాల ఒత్తిడి కారణంగానే ఇది అమలులోకి రాలేదు. రష్యాను వ్యూహాత్మకంగా ఓడించాలని కొన్ని ఐరోపాల దేశాలు కలగంటున్నాయి' అని పుతిన్ వివరించారు. మరోవైపు క్రెమ్లిన్ పుతిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ శాంతి ప్రక్రియలో భారత్ కీలకమని పేర్కొన్నారు. ఆయన ఈస్ట్రన్ ఎకనామిక్ ఫోరం వద్ద ఓ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ భారత ప్రధాని మోడీ-పుతిన్ మధ్య నిర్మాణాత్మక, స్నేహ పూర్వక సంబంధాలున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రధాన భాగస్వాములతో నేరుగా మాట్లాడే అవకాశం ఉందన్నారు. ఇక మోడీకి మాస్కో, కీవ్, వాషింగ్టన్‌తో సత్సంబంధాలు ఉన్నాయని, ఢిల్లీ ఈ సౌలభ్యాన్ని వినియోగించుకొని శాంతికి బాటు వేయవచ్చన్నారు. మరోవైపు ఈ యుద్ధంలో తమ వైఖరిని కూడా క్రెమ్లిన్ తేల్చిచెప్పింది. ఉక్రెయిన్‌లో తన లక్ష్యాలు సాధించేంత వరకు రష్యా సైనిక చర్యను కొనసాగిస్తుందని పెస్కోవ్ పేర్కొన్నారు. అమెరికా, ఐరోపా దేశాలకు దౌత్య పరిష్కారంలో ఆసక్తి లేదని విమర్శించారు. విదేశీ సైనిక నిపుణులు ఉక్రెయిన్‌లో చేపట్టిన యుద్ధ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని ఆరోపించారు.

అమెరికా ఎన్నికలపై పెస్కోవ్ మాట్లాడుతూ ట్రంప్‌తో పోలిస్తే కమలాహారిస్‌ను అంచనా వేయడం తేలికని పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్ మంత్రివర్గంలో జరుగుతున్న మార్పులను జాగ్రత్తగా గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవేవీ శాంతి చర్చలపై పెద్దగా ప్రభావం చూపించవని అభిప్రాయపడ్డారు.

## కొత్త నేరచట్టాల కింద తొలిశిక్ష..

# 48 రోజుల్లోనే ఇద్దరికి జీవితఖైదు



**పాట్నా, సెప్టెంబరు 5:** భారత న్యాయవ్యవస్థలో ఇటీవల నూతన అధ్యాయం మొదలైంది. ఈ యేడాది జులై1 నుంచి భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంక్షిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్ (బిఎస్ఎ) అమల్లోకి వచ్చాయి. కాగా.. ఈ కొత్త నేర చట్టాల కింద తాజాగా తొలి శిక్ష పడింది. ఓహత్య కేసుకు సంబంధించి బీహార్‌లో ఇద్దరికి న్యాయస్థానం జీవితఖైదు విధించింది. ఘటన జరిగిన 48రోజుల్లోనే వారిని దోషులుగా తేల్చి శిక్షఖరారు చేయడం గమనార్హం. బీహార్‌లోని శరణ్ జిల్లాలో జులై 17న మూక హత్యలు జరిగాయి. ధనాదిహ్ గ్రామానికి చెందిన తారకేశ్వర్‌సింగ్ కుటుంబంపై దుండగులు దాడి చేశారు. డాబాపై నిద్రిస్తున్న వారిని విచణారహితంగా పొడిచారు. ఈ ఘట నలో తారకేశ్వర్, ఆయన ఇద్దరు కుమా ర్తెలు ప్రాణాలు కోల్పోగా భార్య తీవ్రంగా గాయ పడ్డారు. ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే దాడికి పాల్పడిన సుధాన్షు కుమార్, అంకిత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఘటన జరిగిన 14 రోజుల్లోనే వీరిపై ఛార్జిషీటు దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిపిన న్యాయ స్థానం వీరిద్దరినీ దోషులుగా తేలుస్తూ తీర్పు వెలువరించింది. గురువారం వీరికి జీవిత ఖైదు విధిస్తూ సెషన్స్ కోర్టు శిక్ష ఖరారలు చేసింది. దీనిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ కొత్త నేర చట్టాల కింద దేశంలో తొలి శిక్ష ఇదేనని తెలిపారు.

# భారత్‌లో ఉండి రాజకీయ వ్యాఖ్యలు వద్దు!

## షేక్ హసీనాపై బంగ్లా సారథి మహమ్మద్ యూనస్ ఆగ్రహం



**ఢాకా, సెప్టెంబరు 5:** భారత్‌లో కూర్చొన్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెను అప్పగించాలని బంగ్లా ప్రభుత్వం కోరే వరకు ఆమె భారత్‌లో మౌనంగా ఉండాలన్నారు. లేకపోతే ఆమె వ్యాఖ్యలు ఇరు దేశాల సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. రాజధాని నగరం ఢాకాలో తన అధికారిక నివాసంలో యూనస్ మీడియాతో మాట్లాడారు. 'హసీనాను తిరిగి స్వదేశానికి పంపాలని బంగ్లాదేశ్ అడిగేవరకు ఆమె భారత్‌లోనే ఉండిపోతే.. మౌనంగా ఉండాలి. ఆమె అక్కడ ఉండి మాట్లాడటం ఇబ్బందిగా మారుతుంది. ఆమె మౌనంగా ఉంటే.. మేం దానిని మర్చిపోతాం. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ సూచనలు చేయడాన్ని ఎవరూ ఇష్టపడరు. దేశంలో దురాగతాల నుంచి ప్రజలకు న్యాయం అందించేందుకు తాత్కాలిక ప్రభుత్వం కట్టుబడి ఉంది. న్యాయం జరగాలంటే తిరిగి ఆమెను వెనక్కి తీసుకురావాలి. లేకపోతే బంగ్లాదేశ్ ప్రజలు శాంతించరు. ఆమె పాల్పడిన దురాగతాలను అందరి ముందు విచారించాల్సిందే' అని యూనస్ అన్నారు. అలాగే భారత్‌తో సంబంధాల గురించి మాట్లాడారు. తాము భారత్‌తో సత్సంబంధాలను కోరుకుంటున్నామన్నారు. అయితే, హసీనా నాయకత్వంతోనే బంగ్లాదేశ్‌లో స్థిరత్వం ఉంటుందనే ధోరణిని భారత్ విడనాడాలంటూ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు కేవలం అవి రాజకీయ ప్రేరేపితమైనవేనని యూనస్ ఈ సందర్భంగా అన్నారు. మైనారిటీ హిందువులు గల ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారని, అది కూలిపోవడంతో అవామీ లీగ్ (హసీనా పార్టీ) మద్దతుదారులుగా ఉన్నవారిపై కొన్నిచోట్ల దాడులు జరుగుతున్నాయని తెలిపారు. వీటిని మతపరమైన దాడులుగా చెప్పడం సరికాదని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఆశ్రయం పొందుతోన్న హసీనా.. కొన్ని రోజుల క్రితం బంగ్లా పరిణామాలపై తొలిసారి స్పందించారు. తనకు న్యాయం కావాలని డిమాండ్ చేశారు. 'ఇటీవల కాలంలో ఆందోళన పేరిట కొంతమంది విధ్వంసానికి దిగారు. హింసాత్మక దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈ నెల 15న బంగబంధు భవన్ వద్ద మృతులకు నివాళులర్పించాలని దేశ ప్రజలకు పిలుపునిస్తున్నారు. అదేవిధంగా.. ఇటీవల హత్యలు, విధ్వంస చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి, తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నా' అని హసీనా పేర్కొన్నారు.

ఇదిలా ఉంటే.. షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండి తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్‌కు ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తం చేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయతం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

# బిడ్డల మృతదేహాలతో 15 కి.మి నడిచిన తల్లిదండ్రులు



**ముంబయి, సెప్టెంబరు 5:** మహారాష్ట్రలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. సకాలంలో వైద్యం అందక ఒకేసారి ఇద్దరు బిడ్డల్ని కోల్పోవడంతో ఆ తల్లిదండ్రులు బాధతో విలవిల్లాడారు. అది చాలదన్నట్లు ఆసుపత్రి నుంచి వారి మృతదేహాలను ఇంటికి తీసుకెళ్లడానికి కనీస సౌకర్యం లేకపోవడం మరింత వేదనకు గురిచేసింది. కిలోమీటర్ల మేర భుజాలపై బిడ్డల మృతదేహాలను మోసుకెళుతున్న దృశ్యాలు ప్రతి ఒక్కరిని కలవరానికి గురిచేశాయి. మహారాష్ట్రలోని గడ్చిరోలిలోని అహేరి తాలుకాకు చెందిన ఓ జంట తమ బిడ్డల మృతదేహాలన మోసుకెళుతున్న వీడియోను కాంగ్రెస్ నేత విజయ్ వాడెట్టివార్ ఎక్స్‌వేదికగా షేర్ చేశారు. 10యేళ్లు కూడా లేని ఇద్దరు అన్నదమ్ములు జ్వరం బారిన పడ్డారు. కానీ వారికి సకాలంలో చికిత్స అందలేదు. దాంతో ఆరోగ్యం క్షీణించింది. తర్వాత ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. చివరకు వారి మృతదేహాలను తరలించడానికి అంబులెన్స్ కూడా అందుబాటులో లేదు. చనిపోయిన పిల్లల్ని మోసుకుంటూ ఇంటికి చేరుకోవడానికి ఆ తల్లిదండ్రులు బురదనేలలో 15 కిలోమీటర్లు నడవాల్సి వచ్చింది. ఈ ఘటనతో గడ్చిరోలిలోని ఆరోగ్యవ్యవస్థ దుస్థితి మరోసారి వెలుగులోకి వచ్చింది అంటూ సంకీర్ణ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రమంతా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందంటూ బిజెపి నేత దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపి నేత ధర్మారావ్ బాబా ఆత్రమ్ ప్రకటనలు చేస్తున్నారని, కానీ వారు క్షేత్రస్థాయి పరిస్థితులను గమనిస్తే వాస్తవాలు వెల్లడవుతాయని మండిపడ్డారు. అయితే ఆ తల్లిదండ్రుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే విదర్భ ప్రాంతంలో ఈ వారంలో ఇలాంటి ఘటనే ఒకటి చోటు చేసుకుంది. అంబులెన్స్ రావడం ఆలస్యం కావడంతో ఒక గర్భిణి ఇంటివద్ద మృతశిశువుకు జన్మనిచ్చింది. తర్వాత నొప్పులు తాళలేక ఆ తల్లి కూడా ప్రాణాలు వదిలింది. ఈ వరుస ఘటనలతో మహారాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆ చిన్నారుల వయసు ఆరు, మూడు సంవత్సరాలని జమిల్‌గట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తెలిపారు. తీసుకొచ్చే దారిలోనే వారు మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం చేయాలని చెప్పినప్పటికీ వినకుండా ఆ మృతదేహాలను తీసుకుని వెళ్లిపోయారని చెప్పారు. తర్వాత వారిని వెనక్కి రప్పించి పోస్టుమార్టం నిర్వహించినట్లు వెల్లడించారు.



# సీఎం కేజ్రీవాల్ బెయిల్ పిటీషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మరింత కాలం జైల్లో ఉండనున్నారు. ఆయన బెయిల్ పిటిషన్‌తో పాటె తన అరెస్టును సవాల్ చేస్తు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీం కోర్టు గురువారం విచారణ జరిపింది. అందుకు సం బంధించిన తీర్పు రిజర్వ్ చేసింది. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఇంకా లభించలేదు. ఈ వ్యవహారానికి సంబంధించిన సీబీఐ కేసులో ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం సెప్టెంబర్ 10న తీర్పు వెలువరించనున్నట్లు వెల్లడించింది. సీఎం కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయన్‌తో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారించంది. అనం తరం ఈ కేసులో తీర్పును మంగళవారానికి ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బెయిల్‌తోపాటు తనను అరెస్టు చేయడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీం కోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లను దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్లపై విచారించిన సుప్రీం కోర్టు తన తీర్పును సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది. ఈ ఏడాది మార్చి 21న ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీల్యాండరింగ్ వ్యవహారంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. అనంతరం తీహార్ జైలుకు ఆయన్ని తరలించింది. జూన్ 26న ఆయన్ని సీబీఐ అరెస్టు చేసింది. ఈ క్రమంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సుప్రీం కోర్టు సీఎం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కానీ అప్పటికే ఆయన్ని సీబీఐ అరెస్టు చేయడంతో కేజ్రీవాల్ తీహార్ జైల్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# నా కుమారుడే 'సీక్రెట్ వెపన్': ట్రంప్



**వాషింగ్టన్, సెప్టెంబర్ 5:** మరికొద్ది నెలల్లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు కమలాహారిస్, డొనాల్డ్ ట్రంప్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈసారి ఎన్నికల్లో జనరేషన్ జీ ఓటర్లు కీలక పాత్ర పోషించనున్నారు. దీంతో 41 మిలియన్ల మంది యువ ఓటర్లపై అభ్యర్థులు ప్రధానంగా దృష్టి సారించారు. సోషల్ ఇన్‌ఫ్లు యెన్సర్లతో వీరిని ఆకట్టుకునేందుకు కమ లాహారిస్ ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జనరేషన్ జీను ఆకట్టుకునేందుకు తన వద్ద ఓ సీక్రెట్ వెపన్ ఉందన్నాడు. మరి ఆయన చెప్పిన సీక్రెట్ వెపన్ ఎవరంటే స్వయానా ఆయన కుమారుడు బారన్ ట్రంప్! ఈ ఎన్నికల్లో తన 17 ఏళ్ల కుమా రుడే తనకు ట్రంప్ కార్డ్ అని అంటున్నారీ మాజీ అధ్యక్షుడు ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన సీక్రెట్ వెపన్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బారన్ ఓ మంచి కుర్రాడు. నా దృష్టిలో అతడు ఎప్పటికీ చిన్న పిల్లాడే. నా కుమారుడు ఓ మంచి అథ్లెట్. చాలా తెలివైన వ్యక్తి. ప్రజల దృష్టిని ఆకర్షించాడు. యువతను ఆకట్టుకోవడం ఎలాగో అతడికి బాగా తెలుసు. జనరేషన్ జీ ఓటర్ల విషయంలో మేం విజయం సాధించినట్లే అని ట్రంప్ చెప్పారు. ట్రంప్, మెలానియాల కుమారుడైన బారన్ కొంతకాలంగా రాజకీయాల్లో చురుగ్గా ఉంటున్నాడు. ఆ మధ్య ఫ్లోరిడాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ఇదిలా ఉండగా తాజాగా వెలువడుతున్న సర్వేల్లో ట్రంప్, హారిస్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. అయితే యువ ఓటర్లలో మాత్రం హారిస్ కంటే మాజీ అధ్యక్షుడు నాలుగు పాయింట్లు ముందంజలో ఉన్నారు. అటు ప్రచారంలోనూ ట్రంప్ ఈ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించారు.

# ఐసి 814 హైజాక్ వెనుక పాక్ ఐఎస్ఐ హస్తం

## మాజీ దౌత్యవేత్త వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఐసి 814 హైజాక్ వెనుకాల పూర్తిగా పాకిస్తాన్ హస్తం ఉందని మాజీ దౌత్యవేత్త గోపాలస్వామి పార్థసారధి పేర్కొన్నారు. తాజాగా ఈ విమానం హైజాక్‌పై నెట్‌ఫ్లిక్స్‌లో వెబ్‌సిరీస్ విడుదలైంది. దీనిలో చూపించిన పలు అంశాలపై వివాదం చెలరేగిన నేపథ్యంలో గోపాలస్వామి స్పందన ప్రాధాన్యం సంతరించుకొంది. ఐసి 814 హైజాక్ సమయంలోఆయన పాకిస్తాన్‌లో భారత రాయబారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన తాజాగా ఇండియాటుడే పత్రికతో మాట్లాడుతూ నాడు పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఎలా స్పందించిందనే విషయాన్ని పార్థసారథి వెల్లడించారు. అది పూర్తిగా పాకిస్తాన్ పనే. దానిలో పాల్గొన్న ఉగ్రవాదులు ఆ దేశస్థులే. వారు విడుదల చేయించుకొన్నవారు అక్కడి పాకిస్థానీలనే. ఈ మొత్తం వ్యవహారంలో పాకిస్థాన్ ద్వంద్వ వైఖరి అవలంభించినందని పార్థసారథి అభిప్రాయపడ్డారు. మొదట తాము ఖచ్చితంగా వ్యవహరిస్తామని పాక్ తెలిపిందని, కానీ ఆ తర్వాత మాట తప్పిందని పేర్కొన్నారు. హైజాక్ జరిగిన కొన్నాళ్ల తర్వాత నేను మా అధికారిని కాందహార్ పంపించాలని భావించాను. కానీ, పాక్ అప్పటికే అన్ని రకాల గేమ్స్ మొదలుపెట్టింది. వాస్తవానికి విమానం లాహోర్ వైపు వస్తుంటే అది ల్యాండ్ అయిందని తెలిసి అక్కడికి వెళ్లేందుకు నేను సిద్ధమయ్యాను.

నాకు హెలిక్టాప్ కూడా కేటాయిం చారు. అందులో నేను బయల్దేరి సగం దూరం అ య్యాక అప్పటికే విమానం టేకాఫ్ అయినట్లు తెలిపారు. హైజాకర్లతో ఐఎస్ఐకు అత్యంత సన్నిహిత సంబం ధాలున్నాయి. ఈ వ్యవహారం మొత్తంలో వారితో ఆసంస్థ అంట కాగింది అని పేర్కొ న్నారు. ఈ వెబ్‌సిరీస్‌లో ఐసి814 హైజాక్ వ్యవ హారంలో పాక్ నిఘా సంస్థకు క్లీన్‌చిట్ ఇచ్చా రన్న విమర్శలు తీవ్రస్థాయిలో వచ్చాయి. అంతే కాదు ఈ మొత్తం వ్యవహారాన్ని అఫ్ఘానిస్తాన్, అల్‌ఖైదా మెడకు చుట్టేయత్నం జరిగిందన్న వాదన ఉంది.

# రాజస్థాన్‌లో మరో విద్యార్థి ఆత్మహత్య

## 13కు పెరిగిన కోటా ఆత్మహత్యలు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** రాజస్థాన్‌లోని కోటలో విద్యార్థుల ఆత్మహత్యలపరంపర కొనసాగుతూనే ఉంది. తాజాగా 21 ఏళ్ల వైద్య ప్రవేశపరీక్షల కోసం వచ్చిన అభ్యర్థి తన అద్దెకున్న గదిలోనే బుధవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కోటాలో ఈ తరహా కేసులు వరుసగా 13వ సంఘటన అని పోలీసులే చెపుతున్నారు. ఉత్తరప్రదేశ్ నివాసి అయిన ఈ విద్యార్థి మధురలోని బరసానా ప్రాంతానికి చెందినవాడు. పేరు పరశురామ్‌మని వారం రోజుల క్రితమే నీట్‌పరీక్షలో ప్రవేశంకోసం శిక్షణ పొందేందుకు రాజస్థాన్ వచ్చినట్లు తేలింది. అద్దెగది యజమాని అనూప్‌కుమార్ పోలీసులను రాత్రి 11.30 గంటలప్రాంతంలో అలర్ట్‌చేసాడని, పరశురామ్ కొన్ని గంటలనుంచి కనిపించడంలేదని తెలిపినట్లు ఎస్ఐ గోపాల్‌లాల్ బైర్వా తెలిపారు. ఈ విద్యార్థిని సాయంత్రంవేళ బట్టలు ఆరవేసుకుంటుండగా చూసానని తలుపుల వద్ద ఎలాంటి స్పందన లేకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తేలింది. పోలీసులు రంగప్రవేశం చేసి బాడీని స్వాధీనం చేసుకున్నారు. ఆధారాలకోసం ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. ఎంబిఎస్ ఆసుపత్రి మార్చురీలో మృతదేహాన్ని ఉంచారు. యుపినుంచి ఆతడి కుటుంబసభ్యులు వచ్చినవెంటనే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహం అప్పగిస్తామన్నారు. ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆతని ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాజస్థాన్‌లోని కోటలో కోచింగ్ కేంద్రాలకు హబ్‌గా మారింది. పోటీపరీక్షలు జెఇఇ, నీట్ వంటి ప్రవేశపరీక్షలకు కూడా ఇక్కడ శిక్షణ ఇస్తుంటారు. ఇప్పటివరకూ ఈ ఏడాదిలోనే 12 మంది ఆత్మహత్యలుచేసుకోగా ఈసంఘటనతో 13కు పెరిగింది. విద్యార్థుల మానసిక స్థితిపైనే తల్లితండ్రులుసైతం ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒత్తిడిని తగ్గించి ఆత్మహత్యలను కట్టడిచేసేందుకు పోలీసులు, స్థానిక అధికార యంత్రాంగం సానుకూల చర్యలు తీసుకుంటున్నా ఆత్మ హత్యలు ఎక్కడా తగ్గడంలేదు.

# విరాట్ కోహ్లీని అధిగమించిన బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ట్యాక్స్ పేమెంట్‌లో టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీని బాలీవుడ్ స్టార్ హీరో షారుక్‌ఖాన్ అధిగమించారు. 2023,24 ఆర్థిక సంవత్సరానికి గానువిరాట్ కోహ్లీ రూ.66 కోట్లు ట్యాక్స్ కడితే షారుక్ ఏకంగా రూ.92 కోట్లు ట్యాక్స్ కట్టినట్లు ఫార్చ్యూన్ ఇండియా తెలిపింది. విజయ్ రూ.80 కోట్లు, సల్మాన్ ఖాన్ రూ.75 కోట్లు చెల్లించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. భారతీయ సెలబ్రిటీలందరిలో రూ.92 కోట్లతో షారుఖ్ అత్యధికంగా పన్ను చెల్లించినట్లు నివేదిక పేర్కొంది. ఆ తర్వాత స్థానంలో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్, సల్మాన్ ఖాన్ బాలీవుడ్ బిగ్‌బి అమితాబ్ బచ్చన్ చెల్లించారు.

వారి తర్వాత రూ.66 కోట్లతో టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అయిదో స్థానంలో ఉన్నారు. ఆరులో అజయ్‌దేవ్‌గణ్, రూ. 38కోట్ల పన్ను చెల్లించి ఎంఎస్ ధోనీ ఏడో స్థానంలో ఉన్నారు.

రణ్‌బీర్ కపూర్‌రూ.36 కోట్లు చెల్లించి ఎనిమిదో స్థానంలో ఉండగా హృతిక్‌రోషన్, సచిన్ టెండూల్కర్‌లు రూ. 28 కోట్లతో తర్వాత స్థానంలో నిలిచారు.

కపిల్ శర్మ రూ.26 కోట్లు, సౌరవ్ గంగూలీ రూ.23 కోట్లు, షాహిద్ కపూర్ రూ.14 కోట్లు, మోహన్‌లాల్ రూ.14 కోట్లు, అల్లు అర్జున్ రూ.14 కోట్లు, హార్దిక్ పాండ్యా రూ.13 కోట్లు, కియారా అద్వానీ రూ.12 కోట్లు, కత్రినా కైఫ్ రూ.11 కోట్లు, పంకజ్ త్రిపాఠిరూ.11 కోట్లు, అమిర్ ఖాన్ రూ.10 కోట్లు, రిషబ్ పంత్ రూ.10 కోట్లు చెల్లించారు.

# అంబులెన్స్‌లో రోగి భార్యపై లైంగిక దాడికి యత్నం!



**లక్నో, సెప్టెంబర్5 :** అంబులెన్స్ డ్రైవర్ ఓ పేషెంట్ భార్యను లైంగికంగా వేధించి.. ఆమె భర్త మరణానికి కారణమైన ఘటన యూపీలోని ఘాజీపూర్‌లో చోటు చేసుకొంది. అంబులెన్స్ డ్రైవరే పేషెంట్ భార్యతో అసభ్యకరంగా ప్రవర్తించి, ఆమె భర్తకు పెట్టిన ఆక్సిజన్‌ను తొలగించిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఘాజిపుర్‌లో చోటు చేసుకొంది. ఈఘటనలో పేషెంట్ ప్రాణాలు కోల్పోయాడు. సిద్ధార్థ్ నగర్ జిల్లాలకు చెందిన ఓ మహిళ ఆగస్టు 28న ఘాజిపుర్ ఆరావళి మార్గ్‌లో ఉన్న సిద్ధార్థ్ నగర్ జిల్లాకు చెందిన ఓ మహిళ ఆగస్టు28న ఘాజిపుర్‌లోని ఆరావళి మార్గ్‌లో ఉన్న ఒక ఆసుపత్రిలో భర్తను చేర్పించింది. అక్కడ ఖర్చు తట్టుకోలేక తన భర్తను ఇంటికి తీసుకెళతానని వైద్యులను అభ్యర్థించింది. దీంతో వారు ఆమెకు అంబులెన్స్ డ్రైవర్ నెంబర్ ఇచ్చారు. సదరు మహిళ అంబులెన్స్‌లో తన భర్తను,సోదరుడిని తీసుకుని సిద్ధార్థనగర్‌లోని ఇంటికి బయల్దేరింది. ప్రయాణం ప్రారంభించే ముందు ఆ డ్రైవర్ ఆమెను తనతోపాటు ముందు సీట్లో కూర్చోవాలని అలా అయితే రాత్రివేళ పోలీసులు మధ్యలో ఆపారని చెప్పాడు. దీంతో ఆమె అలానే చేసింది. మార్గమధ్యంలో డ్రైవర్, అతడి సహాయకుడు ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించడం మొదలు పెట్టారు. దీనికి సదరు మహిళ అభ్యంతరం తెలిపింది. మరోవైపు వీరి ప్రవర్తనను గమనించిన భర్త,సోదరుడు కేకలు వేయడం మొదలు పెట్టారు. దీంతో చవానీ పోలీస్‌స్టేషన్ రోడ్డులో వారు అంబులెన్స్‌ను ఆపి ఆమె భర్తను రోడ్డు పక్కనే దించేసి. ఆక్సిజన్ తొలగించి వెళ్లిపో యారు. సదురు మహిళ వద్ద 10వేల నగదు, కొన్ని ఆభరణాలు లాక్కొని వెళ్లిపో యారు. దీంతో ఆమె సోదరుడు 112, 108 నెంబర్లకు ఫోన్ చేసి పరిస్థితి చెప్పడంతో తక్షణమే పోలీసులు స్పందించి అక్కడికి చేరుకున్నాడు. ఆమె భర్తను మరో ఆసుపత్రికి తరలించారు. కానీ, అక్కడ అతడి పరిస్థితి విషమించడంతో గోరఖ్‌పుర్ మెడికల్ కాలేజీకి తరలించారు. కానీ మార్గమధ్యలోనే అతడు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ఏడీసీపీ జితేంద్ర దూబే మాట్లా డుతూ తాము కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టమని వెల్లడించారు.

# గాయాలతో ఏడుస్తూ.. హత్యకు గురయ్యే ముందు రేణాకాస్వామి ఫొటోలు వైరల్



**బెంగళూరు, సెప్టెంబరు 5:** కర్ణాటకలో సంచలనం సృష్టించిన సినీ నటుడు దర్శన్ తూగుదీప అభిమాని రేణుకాస్వామి హత్య కేసులో కీలకమైన ఫొటోలు వైరల్‌గా మారాయి. హత్యకు గురికావడానికి ముందు దాడి జరిగిన సమయంలో వాటిని చిత్రీకరించినట్లు తెలుస్తోంది. అప్పటికే దర్శన్, అతడి అను చరులు అతడిని ఓ లారీ ఎదుట కూర్చోబెట్టి తీవ్రంగా కొట్టినట్లు అర్థమవుతోంది. రేణుకాస్వామి ఒంటిపై చొక్కా లేకుండా ఏడుస్తున్నట్లు కనిపిస్తోంది. మరో ఫొటోలో అతడు పడిపోయి ఉండగా అతడి చేతిపై తీవ్రమైన కోత గాయం ఉన్నట్లు కనిపిస్తోంది. కొన్ని పత్రికలకు ఈ ఫొటోలు అందడంతో అవి ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఫొటోలను అధికారులు ఛార్జిషీట్‌లో ప్రస్తావించారు. నిందితుల్లో ఒకరి సెల్‌ఫోన్ నుంచి ఈ చిత్రాలను దర్యాప్తు బృందం వెలికితీసినట్లు సమాచారం. వాస్తవానికి ప్రధాని నిందితుడికి వీటిని పంపడానికి కిరాయి గ్యాంగ్‌లోని వారే చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ఈ ఫొటోలు తీసిన మర్నాడు రేణుకాస్వామి మృతదేహాన్ని సుమనహళి వద్ద వరదనీటి కాలువ సమీపంలో గుర్తించారు. అతడి అవయవాలకు కరెంట్ షాక్ ఇచ్చి చంపినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడయింది. దాదాపు 231 సాక్ష్యాలతో బెంగళూరు పోలీసులు న్యాయస్థానంలో 3,991 పుటల అభియోగపత్రాన్ని దాఖలు చేశారు. ఫోరెన్సిక్‌ప్రయోగశాల నివేదికతో పాటు డిఎన్ఎ, మరణోత్తర పరీక్షల నివేదిక, స్థల మహాజరు, నిపుణుల సహాయంతో మొబైల్ డేటా, బెంగళూరు, హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ ప్రయోగశాలల నివేదిక, డిజిటల్ సాక్ష్యాలు అన్నింటితో సమగ్రంగా అభియోగ పత్రాన్ని సిద్ధం చేశారు. ఇక తామే హత్య చేశామని మొదట పోలీసులకు లొంగిపోయిన నిఖిల్ నాయక, కేశవమూర్తి, కార్తిక్‌లకు ఈ హత్యతో ఎటువంటి సంబంధంలేదని విచారణలో గుర్తించి వారిని పోలీసులు ముందే విడుదల చేశారు. ఇక ఇప్పటికే అదుపులోకి తీసుకున్న 17 మందిలో కొందరు నిందితుల దుస్తులపై రేణుకాస్వామి రక్తపు మరకలు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఇక హత్య సమయంలో దర్శన్ వాడిన దుస్తులు, బూట్లు, డబ్బు మొత్తం రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు.

# 27,867 విద్యాలయాలకు విద్యుత్ సరఫరా ఉచితం

## ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క



గురువారం రవీంద్రభారతిలో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొ. కోదండరామ్‌ను సత్కరిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క. చిత్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 27,862 విద్యాలయాలకు ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజాప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా అందిస్తుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. విద్యాసంస్థలకు ఉచితంగా ఇచ్చే విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ శాఖకు చెల్లిస్తుందన్నారు. రాష్ట్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, నర్సి రెడ్డి, రఘోత్తమరెడ్డి, ఎవిఎన్ రెడ్డి, ఉన్నత విద్యాశాఖ మండలి ఛైర్మన్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, కమిషనర్లు దేవసేన, శృతిఓజా, ఈవి నరసింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11,062 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ వేయడంతో పాటు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.

రాబోయే రోజుల్లో మరో ఆరు వేలకు పైబడి టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వేయడానికి భవిష్యత్తు ప్రణాళికను తయారు చేసి ముందుకు వెళుతున్నామని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల పాలనలో ఉపాధ్యాయులు పదోన్నతులకు, బదిలీలకు నోచుకోలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 45 వేల మంది పాధ్యాయులకు బదిలీలు చేశామని, 30 వేల మంది ఉపాధ్యాయులకు పతోన్న తులు కల్పించామని తెలిపారు.

ప్రపంచంలో పోటీపడే విధంగా విద్యా విధానం మారాలని పాఠశాలలో వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు వేసి వాటి నిర్వహణ స్వయం సహాయక సంఘాల సభ్యులకు అప్పగించి ప్రభుత్వం 667 కోట్ల రూపాయులను వెచ్చించడం జరిగిందని ఉపముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో 63 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్‌గా ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక విద్యా బోధన అందిస్తున్నామని, గత పదేళ్ళుగా రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలను గత ప్రభుత్వం గాలికి వదిలివేసిందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పన కోసం ఈ ఆర్థిక సంవత్సరం 300 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమానికి పురుడు పోసిన ఉస్మానియా విశ్వ విద్యాలయానికి 100 కోట్లు కేటాయించామని, ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాలతో గురువుల ఆలోచనలను కచ్చితంగా తీసుకుంటామన్నారు.

ఉపాధ్యాయులు, గురువులతో మాట్లాడిన తరువాతే విధానపరమైన నిర్ణయాలను తయారు చేస్తామన్నారు. ప్రగతిశీల రాష్ట్రంగా తెలంగాణ నిర్మాణం కావడానికి గురువుల పాత్ర కీలకంగా ఉపయోగపడాలన్నారు. సమాజ నిర్మాణంలో ప్రపంచంతో పోటీపడే విధంగా మానవ వనరులను తయారుచేయడానికి ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాలను అమలు చేయడానికి ఉపాధ్యాయులు సహకరించాలని ఆయన కోరారు. అభ్యుదయ భావాలతో గురువులు ఉండటం వల్ల ఆ స్ఫూర్తితో ఈ రాష్ట్రం ప్రగతిశీలంగా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో చాలా మంది గురువులు గొప్పవాళ్ల ఉండటం , ప్రగతిశీల ఆలోచనలు కలిగి ఉన్నందుకు సంతోషంగా గర్విస్తున్నా నని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి, రాష్ట్ర మంత్రి పొన్నం తదతరులు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, అనేక మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.



## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన ఖైరతాబాద్ గణేశ ఉత్సవ కమిటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 5:** గురువారం జూబ్లిహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఖైరతాబాద్ శ్రీ గణేశ ఉత్సవ కమిటీ ప్రతినిధులు కలిశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అర్చకులు ఆశీర్వచనం అందించారు.

## ఆదివాసీలకు మంత్రి సీతక్క క్షమాపణ చెప్పాలి

### ఆదిలాబాద్ ఎంపి నగేష్

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఆదివాసులకు మంత్రి సీతక్క క్షమాపణ చెప్పాలని ఆదిలాబాద్ ఎంపి నగేష్ డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆసిఫాబాద్‌లో ఆదివాసీ మహిళపై జరిగిన లైంగికదాడి ఘటన చాలా బాధాకరం అన్నారు. ఆసిఫాబాద్‌లో ఆదివాసీ మహిళలపై జరిగిన లైంగికదాడి ఘటన చాలా బాధాకరం అన్నారు. ఆగస్టు 31న సంఘటన జరిగితే రెండురోజుల తరువాత వెలుగులోకి వచ్చిందన్నారు. షేక్ మగ్దూం అనే వ్యక్తి తనపై అత్యాచారం చేసాడని బాధితురాలు స్పష్టంగా తెలిపినా పోలీసులు పట్టింపులేకుండా వ్యవహరించడం దారుణం అన్నారు. బిజెపి మహిళా మోర్చా నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి వాళ్ల కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారన్నారు. అయితే అత్యాచారం జరగలేదని రాష్ట్ర ప్రభుత్వం కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేయడం హేయనీయం అన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని బాధితురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిఎస్సీ పరీక్ష నిర్వహించాలని గత నెల 23న ఆదివాసి సంఘాలు ధర్నా చేస్తే వారిపై పోలీసులు దాడికి పాల్పడ్డారన్నారు. అమాయక ఆదివాసి మహిళలు, యువకులపై దాడుల జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చూసిచూడనట్లుగా వ్యవహరించడం హేయనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దోషులను రక్షించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని బాధితులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్న, రాష్ట్ర ప్రభుత్వం దోషులను కాపాడేలా వ్యవహరిస్తోందన్నారు. ఆదివాసి మహిలపై లైంగిక దాడి కేసుల పక్కదోవ పట్టించాలని చూడటం సరికాదని హెచ్చరిస్తున్నామన్నారు.

## జైనూర్‌లో సద్దుమణిగిన ఉద్రిక్తత

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో 45 యేళ్ల గిరిజన మహిళపై జరిగిన లైంగిక దాడి అనంతరం తలెత్తిన ఉద్రిక్తత క్రమేపి తగ్గుముఖంపడుతోన్నది. శనివారం రోజున ఆటోడ్రైవర్ షేక్ ముగ్ధూం మహిళపై లైంగిక దాడికి ప్రయత్నించి తీవ్రంగా గాయపరిచి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. ఆలస్యంగా ఈ విషయం వెలుగులోకి రాగా బుధవారం ఉదయం ఇరువర్గాలు పరస్పరదాడులు చేసుకోవడంతో జైనూర్‌లో కర్ఫ్యూను విధించారు. ప్రస్తుతానికి జైనూర్ మండలంలో ప్రశాతంత నెలకొంది. ముందు జాగ్రత్త చర్యగా పోలీసు బందోబస్తు పెంచడమే కాకుండా ప్రభావిత గ్రామాలలో పహారా కాస్తున్నామని డిజిపి జితేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. జైనూర్ మండలంలో అదనపు పోలీసు బలగాలను మోహరించామని ప్రజలు ఏలాంటి పుకార్లను నమ్మరాదని డిజిపి హితవు చెప్పారు. వదంతులు వ్యాప్తిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని ఆయన తెలిపారు. జైనూర్‌లో జనం ముగ్గురి కంటే ఎక్కువ మంది తిరగకుండా నియంత్రిస్తున్నామని అదే విధంగా ద్విచక్రవాహనంపై ఒకరి కంటే ఎక్కువ మంది ప్రయాణం చేయకుండా నియంత్రిస్తున్నామని డిజిపి తెలిపారు. జైనూర్‌లో వ్యాపారవాణిజ్య సంస్థలు పాక్షికంగా తెరిచి ఉంచారు.

## ఉత్తమ జాతీయ అవార్డుగా భార్య.. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా భర్త


### ఉత్తమ పిడియో డెంటిస్ట్రీలో మెంటర్‌గా జాతీయ అవార్డు!





అవార్డులు అందుకుంటున్న భార్యాభర్తలు

**సంగారెడ్డి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంఎన్ఆర్ ట్రస్టు సారథ్యంలో నిర్వహిస్తున్న మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పని చేస్తున్న భార్యాభర్తలకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు రావటం అభినంద నీయం. భార్యకు జాతీయ స్థాయిలో, భర్తకు రాష్ట్రస్థాయిలో అవార్డులు లభించాయి. సంగారెడ్డి జిల్లాలోని ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ నసీమున్‌కు జాతీయస్థాయి ఉత్తమ మెంటర్ (ఉపాధ్యాయిని) అవార్డు లభించింది. ఈ అవార్డును వర్చువల్ విధానంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందించారు. ఈ అవార్డును కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపిటెన్సి (సిఎస్‌సి) సంస్థ జాతీయ స్థాయిలో పిడియో డెంటిస్ట్రీలో ఆరుగురు డాక్టర్లను ఎంపిక చేసారు. వారిలో తెలంగాణ నుంచి ఎంఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు పంపిన డాక్టర్ నసీమున్‌ను ఎంపిక చేసారు. డాక్టర్ నసీమున్ ఓవైపు విద్యార్థులకు బోధన చేస్తూ కళాశాలలో జరిపే పరి శోధనల్లో యాక్టివ్‌గా పాల్గొంటూ, విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దటంలో ప్రధానపాత్ర వహిస్తూ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈమె విద్యార్థులను తీర్చిదిద్దటంలో ముందంజలో ఉండటంతో ఆమె పేరును జాతీయ స్థాయిలో సిఎస్‌సి నిర్వహించే 'జాతీయ ఉత్తమ మెంటర్ అవార్డుకు' పంపారు. దేశవ్యాప్తంగా అందిన దరఖాస్తులను పరిశీలించిన సంస్థ డాక్టర్ నసీమున్‌ను 'ఉత్తమ జాతీయ మెంటర్‌గా' ఎంపిక చేసారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో జరిగిన 'ఉపాధ్యాయ దినోత్సవం' సందర్భంగా విసి రవివర్మ సత్కరించారు. కాగా ఆమె భర్త రాష్ట్రంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవటం విశేషం. ఆయనను కూడా కళాశాల తరఫున దుశ్శా లువాతో సత్కరించి అవార్డును బహూకరించారు.



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సభ్యత్వ నమోదుపై నేతలతో జరిగిన సమావేశం మాట్లాడుతున్న రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్‌బన్సాల్

## అన్నివర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లండి

### సభ్యత్వ నమోదు కోసం క్షేత్రస్థాయిలో నేతలు పర్యటించాలి: బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్‌బన్సాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** బిజెపి సభ్యత్వ నమోదు విషయంలో అన్ని వర్గాలను కలుపుకుని వెళ్లి వేగవంతం చేయాలని రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సాల్ నేతలకు దిశానిర్దేశనం చేశారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో సభ్యత్వ నమోదుపై నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నేతలను పలు అంశాలపై దిశానిర్ధేశనం చేశారు. అన్ని వర్గాలు ప్రజలతో మమేకం కావాలన్నారు. అన్ని ప్రాంతాలలో నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించి సభ్యత్వ నమోదుపై దృష్టిసారించాలన్నారు. సభ్యత్వ నమోదుపై ఏవిధంగా ముందుకు వెళ్లాలన్న పలు అంశాలపై నేతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి పక్ష నాయకులు ఎన్.రాంచందర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్‌తివారి, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దుగ్యాల ప్రదీప్‌రావు, బంగారి శృతి, డా.కాసం వెంకటేశ్వర్వులు పాల్గొన్నారు.

# ఇక కరెంట్ సమస్యలకు చెక్

### పరిష్కారానికి డిస్కం కొత్త టెక్నాలజీ

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** వినియోగదారులు ఎదుర్కొంటున్న కరెంట్ సమస్యలకు చెక్ పెట్టే దిశాగా విద్యుత్ పంపిణీ సంస్థలు అడుగులు వేస్తున్నాయి. ఇందులో భాగంగా ఎస్పీడీసీఎల్ ప్రత్యేకంగా ఒక యాప్‌ను రూపొందించింది.

తద్వారా సాంకేతిక లోపాలను ఎప్పటికప్పుడు సరిచేయడమే కాకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించే అవకాశం ఏర్పడనుంది. ఇందుకు గాను సిస్టం యావరేజ్ ఇంటరాప్షన్ డ్యూరేషన్ ఇండెక్స్, సిస్టం యావరేజ్ ఇంటరాప్షన్ ఫ్రీక్వెన్సీ ఇండెక్స్ అనే అధునాతన సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టింది.

తద్వారా విద్యుత్ సరఫరా, వినియోగం తదితర అంశాలను తెలుసుకునేందుకు వీలు కలుగనుంది. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, అందుకు వినియోగించిన సమయం వంటి రియల్ టైం డేటాను క్రోడీకిస్తారు. వీటి ఆధారంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా తక్షణ చర్యలు చేపడతారు.

ఇందంతా యాప్ ద్వారానే సాధ్యం అయ్యేలా తీసుకొచ్చారు. ఈ యాప్ ద్వారా నేరుగా వినియోగదారులు తమ కరెంట్ సమస్యలను ఆన్ లైన్‌లో ఫిర్యాదు చేసే వీలుంటుంది. వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించడంతో పాటు, నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే కాకంఉడా, పేపర్ లెస్ విధానం, క్షేత్ర స్థాయిలో సిబ్బంది సమయం ఆదా అవుతుందని అంటున్నారు.

## వర్షాలతో పత్తి పంటకు వైరస్

### రాలిపోతున్న పూత, కాత

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** భారీ వర్షాల నేపధ్యంలో వాతావరణంలో వచ్చిన మార్పులు ఇప్పుడు పత్తి రైతులను నిద్ర పోనీయడం లేదు. పత్తి చేలో కాయ పడుతున్న సమయంలో పూత రాలిపోతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు నాలుగు రోజులు పాటు ఏకధాటిగా భారీ వర్షాలు పడడంతో పలు జిల్లాల్లో పత్తి చేలల్లోకి నీరు చేరింది. కొన్నిచోట్ల చేలు వరద నీటిలో మునిగి పోయాయి. దీంతో పంటలకు వైరస్ సోకిందని చెబుతున్నారు. ఆకులు పసుపు, ఎరుపు రంగులోకి మారిపోతుండటంతో ప్రభావం దిగుబడిపై తీవ్రంగా చూపుతుందని ఆందోళనచెందు తున్నారు. చేలలో నీరునిల్వ ఉండటం, వాతా వరణంలో తేమ పెరిగిపోవడంతో వైరస్ సోకు తోంది. పూత పూసి, కాయలు పడుతున్న తరుణంలో కాయలన్నీ రాలిపోతున్నాయి. మొక్కల మొదళ్లు కుళ్లిపోతున్నాయి. మరో నెల రోజుల్లో దిగుబడి ప్రారంభమయ్యే సమయంలో ఈ పరిస్థితి ఏర్పడటంతో పరిస్థితి దారుణంగా ఉందని అంటున్నారు. పంట దిగుబడి పడిపోయే ప్రమాదం రైతులు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సింగూరు ప్రాజెక్టులో జల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఆ భారీ వరదల నేపధ్యంలో సింగూరు ప్రాజెక్టులో జల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ జెన్కో ఆధ్వర్యంలో యూనిట్‌లో పూర్తి సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ఇందుకు గాను దీనికి సంబంధించి ప్రాజెక్టుల గేట్ల ద్వారా 2700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుండి భారీగా వరద నీరు వస్తుండటంతో అధికారులు 9 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. గేట్లు ఎత్తివేయడంతో నదీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## ముగిసిన మావోయిస్టు అగ్రనేత అంత్యక్రియలు

### నాలుగు దశాబ్దాల విప్లవ నేత యోసెబు

**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** భూమికోసం భుక్తి కోసం తాడిత పీడిత ప్రజల బాగుకోసం సమ సమాజస్థాపనే ధ్యేయంగా టేకులగూడెంలో పుట్టిన విప్లవ ధ్రువతార నాలుగు దశాబ్దాల విప్లవ ప్రయాణం నేటితో ముగిసింది. హన్మకొండ జిల్లా కాజిపేట మండలం టేకులగూడేనికి చెందిన మాచర్ల యోసెబు అలియాస్ రణదేవ్ దాదా అలియాస్ జగన్ 1980లో నాటి పీపుల్స్‌వార్ పార్టీ నేటి మావోయిస్టు పార్టీలో పోరుబాటను ఎంచుకొని అడవిబాట పట్టారు. కాగా, మంగళవారం ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. కాగా గురువారం ఉదయం ఛత్తీస్‌గఢ్ పోలీసులు ఆయన మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పచెప్పగా గురువారం కాజిపేట మండలంలోని పలు ప్రాంతాల నుండి వేలాదిమంది కడచూపు కోసం టేకుల గూడెం తరలివచ్చారు.

అమరవీరుల బంధుమిత్ర కమిటీ ఆధ్వర్యంలో బంధువులు, చిన్ననాటి స్నేహితులు విప్లవ సానుభూతిపరులు అనేక వర్గాల ప్రజలు యోసెబు అంతిమయాత్రలో పాల్గొ న్నారు. బంధుమిత్రుల కమిటీ ఆధ్వర్యంలో మొదటగా యోసెబు మృతదేహంపై ఎర్రజెండా కప్పి బూటకపు ఎన్‌కౌంటర్లు ఆపాలని, ఇవన్ని ప్రభుత్వ హత్యలేనని నినాదిస్తూ యోసెబుకు నివాళులర్పించారు. గ్రామంలో కామ్రెడ్ యోసెబు అలియాస్ జగన్, రణదేవ్‌దాదా అంతిమయాత్ర కొనసాగింది.



యోసెబు కూతుళ్లు, కుమారుడు, గ్రామమంతా దుఃఖసాగరంలో మునిగింది. 40 సంవత్సరాల క్రితం అటవి బాట పట్టిన మాచర్ల యోసెబు ఒక్క రోజు కూడా తన గ్రామానికి తిరిగి రాలేదని విప్లవ యోధునిగా తాను ఎంచుకున్న విప్లవబాటలోనే తనువు చాలించాడని చిన్ననాటి స్నేహితులు, బంధువులు గుర్తు చేసుకున్నారు. టేకుల గూడెంలో ఐదవ తరగతి వరకు చదువుకొని ధర్మసాగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుకున్నాడని నాటి పీపుల్స్ వార్ పార్టీలో ఆకర్షితుడై మొదటా రైతు కూలీ సంఘం నేతగా ఎదిగి కొద్దికాలం టేకుల గూడెంలో దొరల వద్ద పాలేరుగా పనిచేశాడని, నాడు భూస్వా ములు, ధనవంతులకు వ్యతిరేకంగా విప్లవబాట పట్టిన మావోయిస్టు అగ్రనేత మాచర్ల యోసెబు కేంద్ర కమిటీ సభ్యునిగా మహారాష్ట్ర ఛత్తీస్‌గడ్ బార్డర్ మిటరీ కమెండర్‌గా, కేంద్ర మిలటరి ఇంచార్జిగా అంచెలంచెలుగా ఎదిగాడని బంధు మిత్రుల కమిటీ సభ్యులు యోసెబు ఉద్యమ ప్రస్థావాన్ని గుర్తు చేసుకు న్నారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం దంతెవాడలో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని అరెస్టు చేసే అవ కాశం ఉన్నా ఏకపక్షంగా కాల్పులు జరిపి ఎన్ కౌంటర్‌గా సృష్టిస్తున్నా రని, విప్లవ సానుభూతి పరులు, బందుమిత్రుల కమిటీ చర్చించుకోవడం గమనార్హం. మహారాష్ట్ర ఛత్తీస్‌గడ్ బార్డర్ ఇంచార్జిగా రెండు రాష్ట్రాల మిలటరీ బాద్యునిగా, కేంద్రకమిటీ సభ్యులుగా విప్లవోద్యమంలో అలు పెరగని పోరాటం చేశాడన్నారు.



దివాకరబాబుకు రంగస్థల పురస్కారం, కల్చరల్ గోల్డ్‌మెడల్‌ను బహూ కరిస్తున్న దైవజ్ఞశర్మ, కృష్ణారెడ్డి, హర్షవర్ధన్ తదితరులు

## వైభవంగా తెలుగు వ్యవహారభాషా దినోత్సవం

### నాటక, సినీరచయిత దివాకరబాబుకు రంగస్థల పురస్కారం, కల్చరల్ గోల్డ్‌మెడల్ బహూకరణ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, తెలంగాణ సహకారంతో శ్రీకళానికేతన్, హైదరాబాద్ 60 వసంతాల వజ్రోత్సవాలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్.వి.కృష్ణారెడ్డి, విశిష్ట అతిథులు అచ్చిరెడ్డి, మాడభూషి హర్షవర్ధన్, తడకమళ్ల రామచందర్‌రావు, కృష్ణసాయి, దైవజ్ఞశర్మ తదితరులతో కలిసి ప్రసిద్ధ నాటక సినీ రచయిత మాడభూషి దివాకరబాబును ఘనంగా సత్కరించి జాగృతి-శ్రీకళానికేతన్ వజ్రోత్సవ రంగస్థల పురస్కారం, సాధుశాంప్రసాద్ కల్చరల్ గోల్డ్‌మెడల్‌ను బహూకరించి ఎంతగానో అభినందించారు.

అనంతరం శ్రీకళానికేతన్ 60 వసంతాల ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. సంస్థ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని మాడభూషి దివాకరబాబు రచన; వాసు దర్శకత్వం; యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్, విజయవారి వన్ ప్లస్ వన్ నాటిక జనరంజకంగా ప్రదర్శింపబడి ఆహుతులను అలరించి ఆకట్టుకుంది.



## మంత్రి సీతక్కతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గురువారం పంచాయతీరాజ్ మంత్రి సీతక్కతో సమావేశమయ్యారు. స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి కలిశారు. తన నివాసంకు వచ్చిన ఉత్తమ్‌కు సీతక్క శాలువతో సత్కరించారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చానని ఉత్తమ్ తెలిపారు. ఉత్తమ్ తన ఇంటికి రావడం సీతక్క ఆనందం వ్యక్తం చేశారు.

## నేడు వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రుల పర్యటన

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను బిజెపి నేతలు సందర్శించనున్నారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఖమ్మం జిల్లాలో కేంద్ర ప్రభుత్వం తరుపున వరద బాధిత ప్రాంతాలలో పర్యటించనున్నారు. మరో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వరద ప్రాంతాలను సందర్శించేందుకు రెండు బృందాలను ఏర్పాటు చేశారు. వాటిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ నేతృత్వంలో ఉదయం 9గంటలకు ఖమ్మం, సాయంత్రం కోదాడ ప్రాంతాలలో, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, శాసనసభ్యులు పైడి రాకేష్‌రెడ్డిలు పర్యటించనున్నారు. జాతీయ కార్యవర్గ సభ్యుల పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ నేతృత్వంలో ఉదయం 10గంటలకు ములుగులో, ఆ తరువాత మహబుబాబాద్ ప్రాంతాలలో బిజెపి శాసనసభపక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, శాసనసభ్యులు రామారావు పాటిల్‌లు పర్యటించనున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కాసం వెంకటేశ్వర్వులు తెలిపారు.

## రోడ్డుప్రమాదం కేసులో నిందితుడికి శిక్ష ఖరారు

### యేడాదిన్నర జైలు శిక్ష.. వెయ్యి రుపాయల జరిమానా

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఆరు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి గురువారం న్యాయస్థానం శిక్షను ఖరారు చేసింది. రాచకొండ కమీషనరేట్ పరిధిలోని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం క్రైమ్ నెంబర్. 189/2018 కేసులో నిర్లక్ష్యంగా వాహనం నడిపి రోడ్డు దాటుతున్న ఒక వ్యక్తిని ఢీకొట్టి అతని మరణానికి కారణమైన నిందితుడు జనగామ జిల్లా లింగాల ఘనాపూర్‌కు చెందిన గుర్రం శ్రీనివాస్ (29)కు కోర్టు ఏడాదిన్నర కఠిన కారాగార శిక్ష విధించింది. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈకేసులో ఐపీసీ 304-ఏ సెక్షన్ కింద సీసీ నెంబర్.2622/2018 లో ఎల్‌బి నగర్ 5వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్-మేడ్చల్ మల్కాజ్‌గిరి న్యాయమూర్తి నిందితుడిని దోషిగా నిర్ధారించి ఏడాదిన్నర కఠిన కారాగార శిక్షతో పాటు వెయ్యి రుపాయల జరిమానా విధించారు. అప్పటి ఎస్ఐ సిహెచ్.శేఖర్ కేసు దర్యాప్తు పూర్తి చేయగా ఏపీపీ శంబోజీరావు, సీడీఓ కాశీంసాహెబ్‌లు కోర్టుకు హాజరై మృతుని పక్షాన వాదించి నిందితుడికి జైలు శిక్ష పడేలా పనిచేశారని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు.

## గాంధీభవన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం గురువారం గాంధీభవన్‌లో జరిపారు. కాంగ్రెస్‌పార్టీకి చెందిన రిటైర్డు ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తలితండ్రులు జన్మఇస్తే గురువు విద్యా బుద్దులు నేర్పిం అజ్ఞానపు చీకట్లు తొలగించి జీవితాన్ని ఇస్తాడని టిపిసిసి అధికార ప్రతినిధి శ్రీరంగం సత్యం, శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ నాయకుడు గజ్జెల కాంతం, అధికార ప్రతినిధిలు భవానిరెడ్డి లింగంయాదవ్ ఉపాధ్యాయుడిని కొనియాడారు.పిసిసి అధికార ప్రతినిధి శ్రీరంగం సత్యం మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో తెలంగాణలో విద్యారంగంను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. కెజి టు పిజి వాగ్దానంతో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ విద్యార్థుల తలితండ్రులను మోసగించారని దుయ్యబట్టారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి విద్యాకమిషన్ వేసి విద్యావ్యస్థను ప్రక్షళనకు అడుగు వేశారని ఆయన కొనియాడారు. ప్రీస్కూల్ నుంచి యూనివర్సిటీ వరకు సంస్క రణలు తీసుకొని వచ్చే ప్రయత్నం మొదలు పెట్టారని ఆయన తెలిపారు.

## ఎపి ఎమ్మెల్యే ఆదిమూలంపై లైంగిక వేధింపుల ఆరోపణలు

### సస్పెండ్ చేసిన టిడిపి

కుట్రలో భాగమంటున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**సత్యవేడు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూ లం పలుమార్లు లైంగికంగా వేధించి తనపై అఘాయిత్యానికి పాల్పడ్డాడంటూ ఓ మహిళ విడుదల చేసిన సంచలన వీడియో ఆయనపార్టీ నుండి సస్పెండ్‌కు దారి తీసింది. ఏకంగా టిడిపి మహిళ ఆరోప ణలతో చేసిన వీడియో అధినేత ,ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపడంతో ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన అధిష్టానం కొన్నిగంట ల్లోనే చర్యలకు ఉపక్రమించింది.పార్టీ నుండి ప్రస్తుతానికి సస్పెండ్ చేశారు.పార్టీని నమ్ముకుని కొన్నేళ్ళుగా క్రియాశీలకంగా ఉంటున్న ,మహిళా అధ్యక్షురాలైన తనను ఎమ్మెల్యే హోదాలో ఆదిమూలం తనను వేధించాడని, తన కోరిక తీర్చాలంటూ బెదిరించాడంటూ లేఖలో తెలి పింది. ఎమ్మెల్యే తనకు ఫోన్ చేసిన వాట్సప్ స్క్రీన్‌షాట్లను కూడా ఆమె బయటపెట్టింది. ఆయనగతంలో వైసిపిలో ఉన్నప్పుడు తనకు వ్యతిరేకంగా పనిచేశానని కక్ష గట్టి ఇప్పుడు ఆయన టీడిపిలోకి వచ్చాక తనపై అసభ్యంగా ప్రవర్తిస్తూన్నాడని లేఖలో వెల్లడించింది.

అర్ధరాత్రులు కూడా ఫోన్‌చేసి మానసికంగా వేధించేవాడని వాడని భాదితురాలు వాపో యింది. దీనిపై తనభర్త తనను నిలదీయగా విషయం మొత్తం చెప్పానని తన భర్త ఆదేశాల మేరకు రాసలీలల వీడియోలను రికార్డు చేసినట్లు లేఖలో పేర్కొంది. అయితే బాధిత మహిళ ఆరో పణలపై ఆదిమూలం పార్టీనుండి సస్పెండ్ అయ్యాడు. మరోవైపు ఈఘటనపై భాదిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

**స్పందించిన ఎమ్మెల్యే ఆదిమూలం:**
తాను 24గంటలూ ప్రజాసేవకుడినని, ఆమె పార్టీలో ఒక మహిళ అద్యక్షురాలుమాత్రమేనని, ఎన్నికల సమయంలో తనతోబాటు ప్రచారంలో పాల్గొం దన్నారు. ఇప్పుడు కావాలనే కుట్రపూరితంగా కొందరు టీడిపి నాయకులే తనపై ఆరోపణలు చేశారని ఆయన స్పందించారు. ఆమెను తాను ఎక్కడా వేధించలేదని, ఆమెను ఓ సోదరిలాగే భావించానని వెల్లడించాడు. ఆమెకు తనకు ఎలాంటి సంబంధం లేదని ఆవీడియో మార్ఫింగ్ చేసినట్టు కనబడుతోందని తెలిపారు. తానేంటో తన నియోజకవర్గ ప్రజలకు తెలుసునని చెప్పారు. తాను తప్పుచేస్తే ఆ భగవంతుడు శిక్షిస్తాడని చెప్పడం కొసమెరుపు.

## బెదిరించి ఎమ్మెల్యే అత్యాచారం

### సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బాధితురాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ఆదిమూలం బెదిరింపులతో జూలై 6న తిరుపతిలోని భీమాస్ ప్యారడైజ్ హోటల్‌కు వెళ్ళానని తెలిపింది. రూమ్‌నెంబర్ 109లో సాయంత్రం 4గంటలకు ఆదిమూలం తనపై అఘాయిత్యం చేశాడని, మళ్ళీ 17న మరోమారు అదేహోటల్ రూమ్ నెంబర్ 105లో మధ్యాహ్నం 3గంటలకు అఘాయిత్యం చేశాడని తెలిపింది. తనకు ఇష్టం లేకపోయినా నిత్యం తనను కలవాలని లేకుంటే నీకుటుంబం లేకుంటా చేస్తానని బెదిరించేవాడని తెలిపింది.

**పెన్‌కెమెరాతో రికార్డు చేసి..** ఎమ్మెల్యే ఆదిమూలం కు బుద్ధి చెప్పేందుకు తనభర్త సూచనల ప్రకారం..ఎమ్మెల్యే పిలవడంతో ఆగస్టు 10న భీమాస్ ప్యారడైజ్ హోటల్‌కు పెన్ కెమెరాతో వెళ్ళానని బాధితురాలు చెప్పింది. రూమ్ నెంబర్ 105లో మధ్యాహ్నం తనపై జరిగిన అఘాయిత్యాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం కామక్రీడను పెన్ కెమెరాలో రికార్డు చేసి భర్తకు అప్పగించినట్లు వివరించింది. ఈ వీడియోను తాజాగా బయటపెట్టానని, మీడియా సమక్షంలో చంద్రబాబుకు పంపిస్తున్నాని చెప్పింది.

# మా ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారు

### ప్రభుత్వం బిఆర్ఎస్ నేతల, పోలీసు ఉన్నతాధికారుల ఫోన్‌లు ట్యాపింగ్ చేస్తోంది

### సర్కారు తీరుపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీవ్రఆగ్రహం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత వ్ం ఇష్టానుసారంగా రాజ్యమేలుతుందని, నిబంధనలకు పాతరేసి, ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా.. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, పోలీస్ ఉన్నతాధికారుల ఫోన్‌లను ట్యాపింగ్ చేస్తూ.. వారి కదలికలపై దృష్టి పెడుతున్నారు.. పెట్టుబడుల కోసం చేతిలో చిల్లిగవ్వలేక రైతులు ఆంగోలిస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం విషయాన్ని పక్కాదారి పట్టిస్తూ.. ఫోన్ ట్యాపింగ్‌లపై దృష్టి సారించిందని, దానికి నిలువెత్తు సాక్షం.. బుధవారం రాత్రి మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారయణ హైద్రాబాద్‌లో రాష్ట్ర క్యాబినేట్ మంత్రి ఇంట్లో నిలబడి ఒక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్, మానకొండూర్ సిఐతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించడం లేదు కదా.. అంటూ ఒక బాధ్యతగల అధికార పార్టీ ఎమ్మెల్యే మాట్లాడడం పోలీసుల అంతర్గత రక్షణ విషయమని, సిపి, ఒక సిఐతో టెలికాన్ఫరెన్ నిర్వహించని విషయం ఎమ్మెల్యేకు ఎలా తెలిసిందని, ఫోన్ ట్యాపింగ్ పాల్పడితేనే కదా.. ? ఇంత నీచమైన చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని, వాళ్లు చేస్తే సంసారం.. మేము చేస్తే వ్యభిచారమా..? అంటూ హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి గురువారం జమ్మికుంటలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో వర్షాల వల్ల ప్రజలు అతలాకుతలం అవుతుంటే.. రైతుల రుణమాఫీ గాక.. రైతాంగం గగ్గోలు పెడుతుంటే.. వాటి మీద దృష్టి సారించకుండా ప్రతిపక్ష పార్టీల నేతల ఫోన్‌లపైన, జిల్లాలో ఉన్న ఉన్నతాధికారుల ఫోన్‌ల ట్యాపింగ్‌ల పైన దృష్టి పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనమని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనాడు బ్యాంకర్ల సమావేశంలో 49వేల కోట్ల రూపాయలు రుణమాఫీకి అవసరముంటుందని, బ్యాంకర్లు చెప్పినప్పటికి ఆ మొత్తాన్ని కట్ చేసి, రైతు రుణమాఫీకి 40వేల కోట్ల రూపాయలు సరిపోతాయని చెప్పిన కాంగ్రెస్ నేతలు, ఆ తర్వాత మాట మార్చి 31వేల కోట్ల రూపాయలు అని చెప్పి, రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం 26వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయింపు చూపించి, చివరకు 17వేల కోట్ల రూపాయలు మాత్రమే రుణమాఫీ చేసారని, అవికూడా ఇంతవరకు పూర్తి స్థాయిలో జరగలేదని, రేషన్ కార్డులు లేవంటూ, ఇతర సాంకేతిక కారణాలు చూపెడుతూ.. ఇప్పటికి కేవలం 40శాతం మాత్రమే రైతులకు రుణమాఫీ జరిగిందని, ఇంక 60శాతం మంది రైతులు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారని కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు. రాష్ట్రంలో వర్షాల వల్ల నష్టపోయిన ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పైన దృష్టి కేంద్రీకరించవల్సి ంది పోయి, కేటిఆర్ అమెరికా పర్యటనకు వెళ్లాడు.. ఆయనను కలిసాడు.. ఈయనను కలిసాడు.. అంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. కేటిఆర్ కుటుంబం ఆయన కుమారుని చదువుల కోసం కాలేజీలో జాయిన్ చేయడం కోసం అమెరికాకు వెళ్తే.. నీకు అవసరమా..? అంటూ కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీల ఫోన్‌లు కాంగ్రెస్ ప్రభుత్వం ట్యాపింగ్‌కు పాల్పడకపోతే.. మాకు సంబంధించిన పర్సనల్ ఇన్ఫర్మేషన్ ప్రభుత్వానికి ఎలా చేరుతుందో.. చెప్పాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎక్కడకు వెళ్లిన.. ఎవరిని కలిసిన.. ఏ కార్యక్రమం చేపట్టబోతున్నామో.. ఫోన్ ట్యాపింగ్‌ల వల్లనే తెలుస్తుందని కౌశిక్‌రెడ్డి అన్నారు. మానకొండూర్ శాసనసభ్యుడు హైద్రాబాద్‌లోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో పోలీస్ కమీషనర్, ఒక సిఐల గురించి, వారి టెలికాన్ఫరెన్స్ గురించి మాట్లాడడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం కాదా..? అంటూ కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. పోలీస్ రక్షణ కాన్ఫరెన్స్ ఎప్పుడైన గోప్యంగా ఉంటుందని, అలాంటిది పోలీసుల టెలికాన్ఫరెన్స్ శాసనసభ్యునికి అవసరామా అంటూ ఆయన ప్రశ్నించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో అధికారుల పోస్టింగ్‌లలో మా మాట వినడం లేదని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వాపోతున్నారని, మరికొన్ని చోట్ల ఓడిపోయిన ప్రజాప్రతినిధుల చేత ప్రభుత్వ చెక్కులు పంపిణీ చేయిస్తున్నారని, అది ప్రోటోకాల్‌కు విరుద్ధమని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సిబిఐ చేత విచారణ జరిపించాలి.. తెలంగాణ రాష్ట్రంలో ఒకనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతల టెలిఫోన్‌లు ట్యాపింగ్‌లు చేయకున్న తన టెలిఫోన్‌ను ట్యాపింగ్ చేస్తున్నారంటూ కరీంనగర్ ఎంపిగా ఉన్న బండి సంజయ్ అనాడు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు మీ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీంనగర్ సిపి.. సిఐల టెలికాన్ఫరెన్స్‌ను తెలంగాణ ప్రభుత్వం ట్యాపింగ్ చేస్తుంటే.. దేశానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తక్షణమే కరీంనగర్‌లో జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ విషయంపై సిబిఐ ఎంక్వైరికి ఆధేశించాలని, పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బండి సంజయ్‌ని డిమాండ్ చేసారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, వైస్ చైర్మన్ మామిడాల తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, సీనియర్ నాయకులు పోల్సాని మనోహార్‌రావు, కౌన్సిలర్లు గాజుల భాస్కర్, జుగురు సదానందం, దయ్యాల శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు పర్లపల్లి రమేష్, పొనగంటి శ్రీధర్, మొగిలి, మంద రాజేష్, బచ్చు శివకుమార్, జె కృష్ణమూర్తి, జమీర్‌లతో పాటు పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో భూ సమస్యలపై ధరణి కమిటీ అధ్యయనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 5:** కర్ణాటక రాష్ట్రంలో భూ సమస్యలకు అనుసరిస్తోన్న విధి విధానాలపై ధరణి కమిటీ అధ్యయనం చేస్తున్నది. బెంగుళూరులో ఆ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను,ఉన్నతాధికారులను ధరణి కమిటీ సభ్యులు ఎం,సునీల్ కుమార్, ఎం.కోదండరెడ్డిలు కలిశారు. ప్రధానంగా కర్ణాటక రెవెన్యూ శాఖ మంత్రి కృష్ణ బైరే డౌడతో భూమి సమస్యల పరిష్కారానికి చేపట్టిన కార్యక్రమాల గురించి మాట్లాడారు. ఆ రాష్ట్రంలో అమలవుతున్న భూమి, కావేరీ ప్రాజెక్టులు, రెవన్యూ కోర్టుల నిర్వహణ,భూముల సర్వే తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కర్ణాటక చిన్న నీటిపారుదల,సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి బోసు రాజుతోనూ అక్కడి విధానాలపై మాట్లాడారు. ఆర్వోఆర్ 2024 గ్రాఫ్ట్‌లో చేపట్టాల్సిన అంశాలపై అధ్యయనం చేశారు. అక్కడ విజయవంతంగా అమలవుతున్న అంశాలపై ఫోకస్ పెట్టారు. ప్రధానంగా 2008 నుంచి ప్రతి లావాదేవికి తప్పనిసరి చేసిన మ్యాప్ విధానంపై తలెత్తిన సమస్యలు,పరిష్కార మార్గాలపై మాట్లాడారు. జియో రెఫరెన్స్ పద్దతులు సక్సెస్‌గా అమలు చేస్తున్నారు. ఇప్పటికే భూదార్ నంబర్ అక్కడి సిస్టం జనరేట్ చేస్తున్న విషయాన్ని గుర్తించారు. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి అనుకున్నప్పటికీ కర్ణాటకలో ఇప్పటికే అమలు చేయడం విశేషం. కొత్త ఆర్వోఆర్ చట్టంలో ఈ అంశాన్ని పొందుపరిచి అమలు చేసినా దేశంలో రెండో రాష్ట్రంగానే మిగల నున్నది. ఇంకా పలు అంశాలపై కర్ణాటక మంత్రులు,సీనియర్ ఐఏఎస్ అధికారులతో చర్చించినట్లు ధరణి కమిటీ సభ్యులు భూమి సునీల్ తెలిపారు.

### ఎపి టిడిపి కార్యాలయంపై దాడి కేసు..

## వైఎస్సార్సీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్

### మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు రెండువారాల రిమాండ్



లేళ్ల అప్పిరెడ్డి



నందిగం సురేష్

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ శాసనమండలి సభ్యుడు లేళ్ళ అప్పిరెడ్డిని మంగళగిరి పోలీసులు అరెస్ట్ చేసారు.ఇదేకేసులో ఇప్పటికే మాజీ ఎంపీ నం దిగం సురేశ్‌ను పోలీసులు అరెస్ట్ చేసారు. వైకాంగ్రెస్ పార్టీ నేతలు దేవినేని అవినాష్, తలశిల రఘురామ్ తదితరుల కోసం గుంటూరు, పల్నాడు జిల్లాలతో కలిపి 12 బృందాలను ఏర్పాటు చేసారు.వీరందరికి నిన్న హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది,అంతేకాకుండా నిందితులు సుప్రీం కోర్టుకు అప్పిల్‌కు వెళ్ళేంత వరకు అరెస్ట్ చేయవద్దంటూ వారి న్యాయ వాదులు చేసిన అభ్యర్దనను హైకోర్టు తోసిపు చ్చింది. ఇక ఇప్పటికే అరెస్టయిన మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసులు గురువారం మం గళగిరి కోర్టులో హాజర పర్చారు.దీం తో సురేష్‌కు రెండు వారాల రిమాండ్ విదిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసారు. ఆయనను గుంటూరు జైలుకు తరలించే అవకాశం ఉంది.ఈ క్రమంలోనే ఈ కేసులో నందిగం సురేష్ న్యాయవాది న్యాయ స్దానంలో బెయిల్ పిటిషన్‌కు దాఖలు చేసారు.ఇక ఈ కేసులో నిందితులుగా ఉన్న పలువురు వైకాం గ్రెస్‌పార్టీ నాయకులు పరారీలో ఉన్నారు.

**అజ్ఞాతంలో మాజీ మంత్రి జోగి రమేష్,దేవినేని అవినాష్:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి జోగి రమేష్, వైకాం గ్రెస్‌పార్టీ నాయకుడు దేవినేని అవినాష్, ఇతర నేతలు అజ్ఞాతం లోకి వెళ్ళారు.ఈ ఈ కేసులో ముందస్తు బెయిల్‌కు ఏపీ హైకోర్టు నిరాకరించింది.అంతేకాకుండా వారు పై కోర్టు అప్పిల్‌కు వెళ్ళేందుకు వీలుగా అరెస్ట్ చేయ కుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ చేసిన అభ్య ర్దనను హైకోర్టు నిరాకరించింది. నిందితులుగా ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్,ఎంఎల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని ఇప్పటికే పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు.ఈ పరిస్థితుల్లో జోగి రమేష్ సహా ఇతర నిందితులు అజ్ఞాతం లోకి వెళ్ళిపోయారు. వారి కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది.టీడీపీ కార్యాలయంపై కేసులో నిందితులుగా ఉన్న పలువురు వైకాంగ్రెస్ నేతలు నేరుగా ఏపీ హైకోర్టులో లొంగిపోయే అవకాశం ఉందంటున్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, తెలంగాణ బ్రాహ్మణ సేవాసంస్థ అధ్యక్షుడు కె.సురేశ్‌చందర్‌రావు, ఆకెళ్ల వెంకటవరప్రసాద్ తదితరులు

## గురువులే సమాజానికి మార్గదర్శకులు

### శాసనమండలి సభ్యురాలు సురభి వాణిదేవి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** గురువులే సమాజానికి మార్గదర్శకులు అని రాష్ట్ర శాసనమండలి సభ్యురాలు సురభీవాణిదేవి అన్నారు. గురువారం సాయంత్రం నగరంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలోని సురభారతి సమితి వేదిక ప్రాంగణంలో తెలంగాణ బ్రాహ్మణ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ సురభీవాణి పదకొండు మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి ప్రసంగించారు. నేడున్న పరిస్థితులో సమాజాన్ని ప్రభావితం చేసిన మాజీ రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ వంటి గురువులు రావాలని అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపా ధ్యాయుల పాత్ర కీలకమని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. విద్యార్థి దశ నుంచి తాను ఏవిధంగా శిక్షణ పొందిన అనుభవాలను వివ రించారు. 'వార్త' తెలుగుజాతీయ దినపత్రిక అసోసియేట్ ఎడిటర్ ఆకెళ్ల వెంకటవరప్రసాద్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ సాధించిన విజయాలపై ప్రసంగించారు. సమాజాన్ని తీర్చిదిద్దిన రాధాకృష్ణన్ వంటి గురువులు రావాలన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన సురేశ్‌చందర్‌రావు అభినందనీయులు అని అన్నారు. టిబిఎస్ఎస్ అధ్యక్షుడు సురేశ్‌చందర్‌రావు మాట్లాడుతూ గురువులను సన్మానించుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఉస్మానియా విశ్వ విద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఆచార్య వేముగంటి కిషన్‌రావు, ఆధ్యాత్మిక రచయిత, ప్రవచనకర్త డాక్టర్ జి.శివప్రసాద్, బ్రాహ్మణ వసతి గృహట్రస్ట్ అధ్యక్షుడు మంత్రి రామారావు, హైకోర్టు న్యాయవాది జొన్నలగడ్డ వీరభద్ర రావు, తెలంగాణ బ్రాహ్మణ సేవాసంస్థ అధ్యక్షుడు కె.సురేశ్‌చందర్‌రావు, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గుండమరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సంపద 9.2 శాతం వృద్ధి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సంపద వృద్ధి దిశగా ముందుకెళుతోంది. ఇందులో భాగంగా గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సంపద (జీఎస్‌డీపీ) 9.2 శాతం వృద్ధి చెందింది. ఇది 8.2 శాతంగా ఉన్న జాతీయ సగటు వృద్ధి రేటు కంటే ఒక శాతం ఎక్కువ కావడం విశేషం. తద్వారా దేశంలో అత్యధిక ఆర్థిఖ వృద్ధి రేటు సాధించిన 10 పెద్ద రాష్ట్రాల జాబితాలో తెలంగాణ అగ్రగామిగా అవతరించింది. కేంద్రం విడుదల చేసిన నివేదిక ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో తెంగాణ 7.9 లక్షల కోట్ల రూపాయల వాస్తవిక జీఎస్‌డీపీతో దేశంలో 9వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది.

## తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ దిలీప్ కొణతం అరెస్ట్

### ప్రజాపాలన అంటే ప్రశ్నించే గొంతు నొక్కడమేనా? కెటిఆర్ నిలదీత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 5:** తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ దిలీప్ కొణతంను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వంపై సిఎం రేవంత్‌రెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా గురువారం సైబర్ క్రైం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, గతంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అనుచరుడిగా,బిఆర్ఎస్ ఐటీ వింగ్‌లో కీలక బాద్యతలు పోసించిన దిలీప్ కొణతం... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వంపై అబద్దాలు ప్రచారం చేస్తున్నారని పలు కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ లోగోను మారుస్తుందని సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని కేసు నమోదవగా, పూర్తి వివరాలు సమర్పించే దాకా అరెస్ట్ చేయరాదని హైకోర్టు నుంచి ఆర్డర్స్ తెచ్చుకున్నారు. మరోసారి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ అనుచిత పోస్టులు,వ్యాఖ్యలు చేశారని గురువారం సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. కాగా, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న తప్పులను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించినందుకు ఆయనను అక్రమంగా అరెస్ట్ చేశారని బిఆర్ఎస్ ఎక్స్ వేదికగా పేర్కొంది. ఆయన అరెస్టను బిఆర్ఎస్ నేతలు ఖండిస్తున్నట్లు ట్వీట్లు చేస్తున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కూడా దిలీప్ అరెస్టను తీవ్రంగా ఖండించారు. ప్రజాపాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా అని కెటిఆర్ ప్రశ్నించారు. దిలీప్‌ను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం కూడా తప్పుడు కేసులో ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తే హైకోర్టు చివాట్లు పెట్టినా రేవంత్ సర్కార్‌కు బుద్దిరాలేదన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని అక్రమ నిర్బంధాలు చేసినా ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్లు మరింతమంది పుట్టుకు వస్తారన్నారు. అక్రమంగా అదుపులోకి తీసుకున్న దిలీప్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సిఎం అంటే మహారాజు కాదు: సుప్రీం చురకలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 :** ఇప్పుడు నడుస్తున్నది ఫ్యూడల్ యుగం కాదనీ, ఈ రోజుల్లో ప్రభుత్వాధినేతలు పూర్వకాలపు రాజుల్లా ఇష్టారాజ్యంగా ప్రవర్తించకూడదని సుప్రీం కోర్టు హితవుపలికింది. ఉత్తరాఖండ్ రాజుల్లా ఇష్టారాజ్యంగా ప్రవర్తించకూడదని సుప్రీం కోర్టు బుధవారం హితవు పలికింది. ఉత్తరాఖండ్ అటవీశాఖ మంత్రి, ఆ రాష్ట్ర ఉన్నతాధికారులు వద్దంటున్నా వినిపించుకోకుండా ఒక ఐఎఫ్ఎస్ అధికారిని రాజాజీ పులుల అభయారణ్యానికి డైరెక్టర్‌గా నియమించడమేమిటని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీని నిలదీసింది. కార్బొట్ పులుల అభయారణ్యానికి డైరెక్టర్‌గా పనిచేసిన రాహుల్ రాజాజీ అభయారణ్య డైరెక్టర్‌గా నియమించడాన్ని సవాలు చేస్తూ ఒక పిటిషన్ సుప్రీం కోర్టులో దాఖలైంది. ఆయనపై శాఖపరమైన విచారణ జరుగుతోంది. అలాంటి వ్యక్తిని మళ్లీ డైరెక్టర్‌గా నియమించకూడదని అటవీశాఖ మంత్రి, ఉన్నతాధి కారులు చెప్పినా ముఖ్య మంత్రి పట్టించు కోలేదు. ఆ అధికారిపై ఆయనకు అంత అభిమాన మెందుకు? ముఖ్య మంత్రిని కాబట్టి



తనకిష్టమైనది చేయవచ్చని అనుకుంటున్నారా? అని ధర్మాసనం నిలదీసింది. ఆ అధికారి నియామకాన్ని రద్దు చేశామని రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. రాహుల్ మంచి అధికారిఅనీ, ఆయనపై ఎలాంటి ఆరోపణలు లేవని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది ఏఎన్ఎస్ నాడ్‌కర్ణీకోర్టుకు తెలపగా, అలాంటప్పుడు ఆయనపై శాఖాపరమైన విచారణ ఎందుకు జరుగుతోందని న్యాయమూర్తులు ప్రశ్నించారు. విచారణలో నిర్దోషి అని తేలనంతవరకు ఆయన మంచి అధికారి అని కితాబు ఇవ్వకూడదన్నారు.

# విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్

## వెంటనే అమలులోకి ప్రభుత్వ ఉత్తర్వులు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని ప్రభుత్వ విద్యాసంస్థలకు మేలు జరిగే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ మరో గుడ్‌న్యూస్ చెప్పింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం విద్యుత్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 27,862 ప్రభుత్వ విద్యా సంస్థలకు ఈ ఉచిత విద్యుత్ సరఫరా చేయనుంది. ఇక తెలంగాణలో ప్రభుత్వ విద్యా సంస్థ జాబితాను సంబంధిత శాఖ కార్యదర్శులు ఖరారు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ పథకం కింద అమలయ్యే విద్యా సంస్థల జాబితాలను ఆన్ లైన్లో పొందుపరచాలని తెలిపింది. ప్రతీ సంస్థకు నెలవారీ బిల్లింగ్ చేయబడుతుందని వివరించింది. విద్యుత్ వినియోగం, బిల్లింగ్, అందుకు అయియన మొత్తం వివరాలను సంబంధిత సంస్థ ఇన్‌చార్జికి కాపీ ఇవ్వబడుతుందని పేర్కొంది. విద్యాశాఖ తన పరిధిలోనే ఉన్నందున విద్యాశాఖపై నిర్ణయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో మాట్లాడి నిర్ణయాలు తీసుకుంటున్నారు. విద్యాశాఖలోని పాఠశాల విద్యలో గత కొన్నేళ్లుగా ఉపాధ్యాయులకి పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల సమస్యను పరిష్కరించి రాష్ట్రంలోని సుమారు 25వేల మందికిపైగా ఉపాధ్యాయులకి పదోన్నతులను కల్పించారు. అలాగే రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను సమూలంగా మార్పు చేయడం కోసమంటూ తెలంగాణ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థలన్నింటికీ ఉచిత విద్యుత్‌ను అందించాలని నిర్ణయించారు. గతంలో ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్రంలోనిన ప్రభుత్వ పాఠశాలలకి ఉచిత విద్యుత్‌ను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వారికి తప్పకుండా నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటికీ ఉచిత విద్యుత్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన జీవో ఎంఎస్ నంబర్ 20ని విద్యుత్ శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం జారీ చేశారు. తర్వాత క్రమంలో రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీలు, కేజీబీవీలు, గురుకులాలు, ఆదర్శపాఠశాలలకి వర్తించవచ్చునని తెలుస్తోంది. గత ఏడాది వరకు ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు 30,143 ఉన్నాయి. 424 ప్రభుత్వ జూనియర్ కాలేజీలున్నాయి. 123 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. 16 రాష్ట్ర యూనివర్సిటీలున్నాయి. అవికాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు ఉన్నాయి. కాగా, ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విద్యా సంస్థలకి చెందిన హెచ్‌వోడీలు వారి అధ్వర్యంలో కొనసాగే విద్యా సంస్థల వివరాలను.. వాటికి వచ్చే విద్యుత్ బిల్లులను విద్యుత్ శాఖ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అలా చేసిన వాటన్నింటికీ ఉచిత విద్యుత్ వెంటనే అమలు చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

# 'ఎఎన్ఆర్ 100' కింగ్ ఆఫ్ ది సిల్వర్ స్క్రీన్' ఫెస్టివల్

ఈ యేడాది సెప్టెంబర్ 20న

నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు 100వ జయంతిని పురస్కరించుకుని, నాట్ ఫర్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ ఫిల్మ్ హెరిటేజీ ఫౌండేషన్ 'ఎఎన్ఆర్ 100- కింగ్ ఆఫ్ ది సిల్వర్ స్క్రీన్' పేరుతో ఫిల్మ్ ఫెస్టివల్‌ని అనౌన్స్ చేసింది. ఇండియాన్ సినీ లెజండ్‌కు నివాళులు అర్పిస్తుంది. ఈ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో లెజెండ్ ఎఎన్ఆర్ యొక్క వెర్సటైల్, పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌లు మరోసారి బిగ్ స్క్రీన్ చూసే ప్రత్యేక అవకాశం దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులకు ఉంటుంది. ఆ 'దేవదాసు'(1953), 'మిస్సమ్మ'(1955), 'మయాబజార్', (1957), భార్యభర్తలు' (1961), గుండమ్మకథ(1962), 'డాక్టర్ చక్రవర్తి,'(1964), 'సుడిగుండాలు' (1968), 'ప్రేమనగర్' (1971), 'ప్రేమాభిషేకం' (1981)'మనం' (2014 సహా ఎఎన్ఆర్ ల్యాండ్ మార్క్ మూవీస్ ప్రదర్శించనున్నారు. ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్, అక్కినేని నాగేశ్వర రావు కుటుంబం ఎన్ఎఫ్‌డిసి- నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్ ఆఫ్ ఇండియా, వివిఆర్ సహకారంతో దేశవ్యాప్తంగా ఈ ఫెస్టివల్స్ నిర్వహిస్తోంది. ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్‌ఫిల్మ్ మేకర్స్, డైరెక్టర్ శివేంద్ర సింగ్ దుంగార్‌పూర్ మాట్లాడుతూ, 'అమితాబ్ బచ్చన్, దిలీప్‌కుమార్, దేవ్ ఆనంద్ రెట్రోస్పెక్టివ్‌ల భారీవిజయం తర్వాత, తెలుగు సినీ లెజెండ్ అక్కినేని నాగేశ్వరరావు గౌరవార్థం ఈ ఫస్ట ఆఫ్ ఇట్స్‌కైండ్ ఫెస్టివల్ ప్రదర్శించడం మాకు చాలా ఆనందంగా వుంది. 1953 నుండి 2014 వరకు సినిమాల ఎంపిక ఎఎన్ఆర్ బిగ్గెస్ట్ హిట్ ఉన్నాయి. అవి యాక్టర్‌గా ఎఎన్ఆర్‌గా అద్భుతమైన ప్రదర్శన చూసే అవకాశాన్ని ప్రజలకు అందిస్తాయి. ఈ సినిమాలు దశాబ్దాలుగా ప్రజలతో ప్రతిధ్వనిస్తున్నాయి. మన సినిమా వారసత్వాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. మేము అన్ని ప్రాంతాల నుండి భారతీయ సినిమా యొక్క విభిన్న వారసత్వాన్ని ప్రదర్శించడానికి కట్టుబడి ఉన్నాము. ఈ రెట్రో స్పెక్టివ్‌లలో మోడరన్ ప్రేక్షకులు క్లాసిక్ చిత్రాలను ఎంతగా ఇష్టపడుతున్నారో మేము చూశాము, అనేక స్క్రీనింగ్స్ హౌస్‌ఫుల్ కావడం ఆనందంగా వుంది అన్నారు.



# 'దేవర' 'దావుడి' వీడియో సాంగ్ రిలీజ్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'దేవర'. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అనేక సంచలనాలను క్రియేట్ చేస్తోంది. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సధాకర్, హరికృష్ణ కె. ఈ సినిమాను నిర్మిస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిసోన్న ఈ చిత్రంలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. 'దేవర' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన 'ఫియర్..' సాంగ్, చుట్టమల్లె..' సాంగ్ ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్‌ను రాబట్టుకోవడమే కాకుండా సినిమాపై ఉన్న అంచనాలను నెక్ట్స్ రేంజ్‌కు తీసుకెళ్లాయి. సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ సైతం ట్వీట్స్‌తో అంచనాలను పెంచేస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈచిత్రం నుంచి 'దావుడి..' అనే వీడియోసాంగ్‌ను విడుదల చేశారు. ఎన్టీఆర్ డాన్స్ గురించి ఆడియెన్స్‌కు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మరోసారి ఈ పాటలో తారక్ డాన్స్ ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టేశారు. దీంతో ఈ పాట సినిమాపై అంచనాలను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది. అనిరుధ్ కంపోజ్ చేసిన ట్యూన్ ప్రతి ఒక్కరినీ డాన్స్ చేసేలా చేస్తోంది. ఇన్‌స్టెంట్ ఛార్ట్‌బస్టర్‌గా నిలిచిన ఈ పాట మిగిలిన పాటలపై ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచేసింది. అనిరుధ్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. పెప్పీ బీట్స్‌కు ఆయనె లాంటి సంగీతాన్ని అందిస్తారో అందరికీ తెలిసిందే. దేవరలో దావుడి సాంగ్‌ను వావ్ అనిపించేలా కంపోజ్ చేశారు. రామజోగయ్యశాస్త్రి తెలుగులో రాసిన ఈ పాటను తమిళంలో విఘ్నేష్ శివన్, హిందీలో కౌసర్ మునీర్, కన్నడలో వరదరాజ్ చిక్‌బల్లాపుర, మలయాళంలో మాన్‌కొంబు గోపాలకృష్ణ రాశారు. పాటను అద్భుతంగా పాడిన వారి విషయానికి వస్తే నకష్ అజీజ్, ఆకాశ తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో ఆలపించారు. నకష్ అజీజ్, రమ్యా బెహ్రా తమిళ, మలయాళంలో పాటను పాడారు. మ్యూజిక్ ట్రాక్, పాటను తెరకెక్కించిన తీరు చూస్తుంటే పాన్ ఇండియా ఎక్స్‌పీరియెన్స్ కలుగుతోంది. ఎన్టీఆర్ డాన్స్‌లో గ్రేస్ ఓ ట్రీట్‌లా ఉంది. ఎన్టీఆర్ డాన్స్ ఎలా ఉండాలని అభిమానులు, ప్రేక్షకులు కోరుకుంటారో దాన్ని మించేలా శేఖర్ మాస్టర్ సాంగ్‌కు కొరియోగ్రఫీ అందించారు. జాన్వీ లుక్ చాలా బావుంది. తారక్, జాన్వీ మధ్య కెమిస్ట్రీ చూడచక్కగా అనిపిస్తుంది. అమేజింగ్ సినిమాటిక్ ఎక్స్ హై యాక్షన్ థ్రిల్లర్‌నురెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగం 'దేవర పార్ట్1'ను తెలుగు, తమిళ, హిందీ, మల యాళ, కన్నడ భాషల్లో సెప్టెంబర్ 27న విడుదల చేస్తున్నారు. 'దేవర'గాటైటిల్‌పాత్రలో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటిస్తోన్న ఈ చిత్రంలో ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, సరైన కీలక పాత్రలను పోషించారు. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె. ఈ సినిమాను నిర్మిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, ఆర్.రత్నవేలు సినిమాటోగ్రఫీ, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.



# 'తండేల్' న్యూ పోస్టర్ రిలీజ్



యువ సామ్రాట్ నాగ చైతన్య 2009 లో జోష్‌తోసినిమాస్‌లో అడుగుపెట్టి మోస్ట్ సక్సెస్ ఫుల్‌యాక్టర్‌గా ఎదిగి, స్ట్రాంగ్ ఇంపాక్ట్‌ని చూపించారు. విలక్షణమైన పాత్రలలో అనేక సూపర్ హిట్‌లను అందించిన నాగ చైతన్య తెలుగ ఫిల్మ్ ఇండస్ట్రీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈసందర్భంగా, నాగచైన్య మోస్ట్ ఎవైటెడ్ మూవీ తండేల్ మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో రగ్గడ్ అవతార్‌లో కనిపించిన నాగచైతన్య చిరునవ్వులతో కట్టిపడేశారు. చైతు సముద్రం దగ్గర ఫిషింగ్ బోట్ మీద నిలబడి కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. చందు మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్ బ్యానర్‌పై బన్నీవాసు ఈ సినిమా గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. నిజ జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈసినిమా రూపొందుతోంది. హైదరాబాద్‌లో శరవేగంగాషూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నాగచైతన్య సరసరన సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తుంది. షామ్‌దత్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు.

# 'జనక అయితే గనక' విడుదల వాయిదా..

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు, వాటి వ్లల ఏర్పడ్డ వరదలు, ప్రస్తుత పరిస్థితుల కారణంగా 'జనక అయితే గనక' విడుదలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతోన్న సినిమా 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. వెర్సలైట్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. సంగీర్తన హీరోయిన్‌గా నటించారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కావాల్సింది. అయితే వర్షాలు, వరదల కారణంగా సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ 'సెప్టెంబర్ 7న 'జనక అయితే గనక' మీ అందరి ముందుకొద్దామని అనుకున్నాం. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు, వాటి వల్ల ఏర్పడ్డ వరదలు, ప్రస్తుత పరిస్థితుల కారణంగా 'జనక అయితే గనక' విడుదలను వాయిదా వేస్తున్నాం. నవ్వుల వినోదం పండించే రోజును త్వరలోనే ప్రకటిస్తాం. మంచి కాన్సెప్టులతో సినిమాలు ఆడుతుంటే మాకొక కిక్ వస్తుంది. అలాంటి కిక్ ఇస్తుంది సినిమా. సందీప్ తన రియల్ లైఫ్‌లో చూసిన ఇన్సిడెన్స్ బేస్ చేసుకుని ఈ కథ సిద్ధం చేసుకున్నాడు. చాలా రోజుల తర్వాత ఓ మంచి సినిమా చూశామనే తృప్తి ప్రేక్షకులకు ఉంటుంది. కావల్సినంత హ్యూమర్ ఉంటుంది ఈ సినిమాలో. మిడిల్‌క్లాస్ అబ్బాయి సుహాస్ చక్కగా నటించారు. ఫైనల్ వెర్షన్ చూశాక సుహాస్.. యుఎస్‌ఏ హక్కులు తీసుకున్నారు. ప్రేక్షకులు అందరూ థియేటర్లలో చూసి ఆస్వాదించాల్సిన సినిమా కాబట్టి, త్వరలోనే మంచి రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తాం' అని అన్నారు. సుహాస్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మా నిర్మాత సినిమా విడుదలను వాయిదా వేశారు. మూవీ ఫైనల్‌వెర్షన్ చూశాను. చాలా బాగా నచ్చింది. ఆ వెంటనే యుఎస్‌ఏ హక్కులను తీసుకున్నారు. పక్కా ఎంటర్‌టైనింగ్ సినిమా అవుతుంది. ప్రతి దానికి ల్కెలు చెప్పే మిడిల్‌క్లాస్ అబ్బాయిగా ఈ సినిమాలో కనిపిస్తాను. తప్పకుండా ప్రేక్షకులు పడీపడీ నవ్వుకుంటారు. మా డైరెక్టర్ చాలా మంచి సినిమా చేశారు. దిల్‌రాజు సపోర్ట్, చేసిన తీరు మర్చిపోలేమని అన్నారు.





రష్మికా మందన్న నయా లుక్

# 'తిరుపతి ఎస్ఐటీ కాలేజీలో' ట్రైలర్ లాంచ్

సహస్ర ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై నిశాంత్, ఎంఎన్ఓపీ సమర్పణలో.. నిర్మాత నరేంద్ర బుచ్చిరెడ్డి, దర్శకుడుబసిరెడ్డి రానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం హైడ్‌న్ సిక్ ట్రైలర్ విడుదల అయింది. తిరుపతి ఎస్ఐటీ కాలేజీలో ఘనంగా హైడెన్‌సిక్ ట్రయిలర్ లాంచ్ కార్యక్రమం జరిగింది. కాలేజీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిత్ర కాస్ట్ అండ్ క్రూ, కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత నరేంద్ర బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, ఇంత మంచి అవకాశం ఇచ్చిన కాలేజీ యాజమాన్యానికి ముందుగా ధన్యవాదాలు తెలిపారు. చిత్రం అందరిని అలరించే ఓ సస్పెన్స్ అవుతుందని అందరూ కచ్చితంగా సెప్టెంబర్ 13న థియేటర్లో ఆదరించాలని పేర్కొన్నారు. హీరోయిన్ శిల్పా మంజునాథ్ మాట్లాడుతూ, హైడెన్‌సిక్ చిత్రం విద్యార్థుల నుంచి పెద్దవారి వరకు అందరినీ థ్రిల్‌కు గురిచేస్తుందని, ఖచ్చితంగా థియేటర్లో ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా ట్రైలర్ లాంచ్‌కు హాజరైన వారికి ధన్యవాదాలు తెలిపారు. హీరోయిన్ రియా సచ్దేవ్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 13న ఈచిత్రం థియేటర్లోకి రాబోతుందని, అందరూ చూసి ఆదరించాలి.



# 'మత్తువదలరా 2'లో మాచో యాక్షన్ క్యారెక్టర్

బ్లాక్‌బస్టర్ మత్తువదలరాకు సీక్వెల్‌గా 'మత్తువదలరా2' ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతోంది. శ్రీ సింహా కోడూరి లీడ్‌రోల్‌లో తన సైడ్‌కిక్‌గా సత్యనటిస్తున్న ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి(చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ ఫరియా అబ్దుల్లా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**'మత్తువదలారా2' ప్రాజెక్ట్‌లో ఎలా వచ్చారు? కథ విన్నప్పుడు ఏం అనిపించింది?** 'మత్తువదలరా2' ఒక థ్రిల్లర్. యాక్టర్స్ ట్రాజీడీ నుంచి కామెడీ జనరేట్ అవుతుంది. కథ చాలా నచ్చింది. విన్న వెంటనే ఇమిడియేట్‌గా ఒకే చేసేశా. మత్తువదలారా పార్ట్ 1 బిగ్ హిట్. సెకండ్ పార్ట్ ఫస్ట్ పార్ట్‌కి డిఫరెంట్‌గా వుంటుంది. శ్రీ సింహ, సత్య క్యారెక్టర్ డెలివరీ బాయ్స్ నుంచి స్పెషల్‌గా ఏజెంట్‌గా కనిపిస్తారు.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?**

-ఇందులో నా క్యారెక్టర్ పేరు సన్నిధి. తను కూడా ఒక స్పెషల్ ఏజెంట్. శ్రీ సత్య క్యారెక్టర్స్‌పై సాఫ్ట్‌కార్నర్ వుంటుంది. ఇందులో నా క్యారెక్టర్ యాక్షన్ వుంటుంది. మాచోరోల్. అది నాకు చాలా నచ్చింది. గన్స్‌తో యాక్షన్ ప్లే చేయడం చాలా ఎంజాయ్ చేశా. ఈ సినిమా లిరిక్స్ రాయడంతోపాటు సాంగ్ పాడాను. డైరెక్టర్ రితేష్‌కి ఈ ఆలోచన చెప్పినపుడు ఆయనకి చాలా నచ్చింది. అలాగే నా టీంతో సాంగ్ కొరియోగ్రఫీ కూడా చేశాను.

**శ్రీ సింహ, సత్యలది సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ కదా. ఆ కాంబోని మీరు ఎలా మ్యాచ్ చేశారు?**

-నేను అందరితో కలిసిపోతాను. వాళ్ల హైఎనీర్జ పెర్ఫార్మెన్స్‌కి నా క్యారెక్టర్ బ్యాలెన్స్ చేస్తుంది. ఇందులో నా క్యారెక్టర్ కాస్త స్మార్ట్‌గా వుంటుంది.

**డైరెక్టర్ రితేష్ రానా గురించి?** రితేష్ రానా చాలా క్లారిటీవున్న డైరెక్టర్. చాలా క్రియేటివ్ ఫ్రీడమ్ ఇచ్చారు. ఆయన అంత ఫ్రీడమ్ ఇవ్వబట్టే సాంగ్ కొలాబరేషన్ సాధ్యపడింది. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది.

**కల్కిలో రోల్ చేయడం ఎలా అనిపించింది?**

-చాలా ఎక్సయిటింగ్ ఎక్స్‌పీరియన్స్ అది. డైరెక్టర్ నాగ్ అశ్విన్ కిథాంక్‌యూ. ప్రభాస్‌తో బిగ్గర్ రోల్ వుండే సినిమా చేయాలని కోరుకుంటున్నాను. **శ్రీ సింహతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** శ్రీ సింహ వెరీ ట్యాలెంటెడ్, స్వీట్. చాలా హార్డ్‌వర్కింగ్ చేస్తారు. ఆయనతో మళ్లీ కలిసి పని చేయాలని వుంది. **సునీల్, వెన్నెల కిషోర్ పాత్రల గురించి?** వెన్నెలకిషోర్‌తో జాతిరత్నాల నుంచి పరిచయం ఉంది. సునీల్, జెమ్. వారి పాత్ర లు ప్రేక్షకులని చాలా ఎంటర్‌టైన్ చేస్తాయి. **కాలభైరవతో కలిసి పనిచేయడం ఎలా అనిపించింది?** కాల భైరవ మ్యూజిక్ సర్‌ప్రైజింగ్ గా వుంటుంది. నా సాంగ్‌ని నెక్ట్స్‌లెవెల్‌కి తీసుకెళ్లారు.

**క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాతల గురించి?**

చాలా సపోర్ట్‌చేశారు చాలా కంఫర్ట్‌బుల్ చూసుకున్నారు. వారితో పనిచేయడం బ్యూటీఫుల్ ఎక్స్‌పీరియన్స్. నాకు చిన్నప్పటి నుంచి రైటింగ్ పై ఆసక్తి వుంది. సినిమాలో పాట రాసిన అవకాశం కూడా ఇవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**'మత్తువదలారాకి పార్ట్2 కి ఎలాంటి పోలికలు వుంటాయి.?**

మత్తువదలరా ఫ్యాన్ బెస్ ఇందులో వుండే కంటెం ట్‌ని చాలా ఎంజాయ్ చేశారు. అలాగే స్టాండ్ లోన్ సినిమా కూడా ఈ మూవీ చాలా ఎంటర్టైన్ చేస్తుంది.



# 'హిట్ ది థర్డ్ కేస్' అనౌన్స్‌మెంట్

డిఫరెంట్ జోనర్లలో వరుస హిట్స్‌తో దూసుకు పోతున్న నేచురల్ స్టార్ నాని 'సరిపోదా శనివారం' తో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్స్‌ను కంప్లీట్ చేశా రు. తన 32వసినిమాతో మరో మైల్ స్టోన్ జర్నీ ప్రారంభించబోతున్నారు. నాని క్యారెక్టర్‌పై స్నీక్‌పీక్ అందిస్తూ, గ్రిప్పింగ్ గ్లింప్స్ ద్వారా హిట్: ది థర్డ్ కేస్ మూవీని అఫీషియల్‌గా అనౌన్స్‌చేశారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంవహిస్తున్న ఈ మూవీని వాల్‌పోస్టర్ సినిమా, యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్ ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. హంటర్స్ కమాండ్ గ్లింప్స్ హిట్ ఆఫీసర్ మంచు పర్వతాలలో కారు నడుపుతూ, అతనిని వెంబడిస్తున్న ఇద్దరు పోలీసు ఆఫీసర్స్‌తో ఇంటట్స్టింగ్ నోట్‌తో ప్రారంభమైంది. హిట్ ఆఫీసర్ డేంజర్‌లో ఉన్నారని ఒక అధికారి మరొకరు హెచ్చరించడంతో టెన్షన్ బిల్డ్ అయింది. అయితే డేంజ్‌ర్‌లో లేదని తనే డేంజర్ అని పోలీస్ ఆఫీసర్ చెప్పిన తర్వాత అర్జున్ సర్కార్‌గా నాని కనిపించడం టెర్రిఫిక్‌గా వుంది. నాని సిగార్ తాగుతూ, కారు నడుపుతూ రక్తపు చేతులు, గొడ్డలితో స్టైలిష్ అండ్ ఫెరోషియస్‌గా కనిపించారు. అర్జున్ సర్కార్ క్యారెక్టర్‌లో అదరగొట్టారు. అర్జున్ సర్కార్ క్యారెక్టర్ చాలా పవర్‌ఫుల్‌గా వుండబోతోంది. హిట్ ఫ్రాంచైజీలో మోస్ట్ సక్సెస్‌ఫుల్ మూవీస్‌ని అందించిన డైరెకటర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న హిట్ : ది థర్డ్ కేస్ మరింత ప్రతిష్టాత్మకంగా ఉండనుంది. టీజర్ సినిమా స్టైలిష్, ఇంటెన్స్, గ్రాండ్ నెస్‌ని ప్రజెంట్ చేస్తోంది. ప్రముఖ సినిమా టోగ్రాఫర్ సాను జాన్ వర్గీస్ సంగ్రహించిన విజువల్స్ బ్రేత్ టేకింగ్‌గా వున్నాయి. మిక్కీ జే మేయర్ పవర్‌ఫుల్ బీజీఎంతో ఇంటెన్సిటీ పెంచారు. ఈ మూవీకి కార్తీక్ శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీనాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. హంటర్స్ కమాండ్ గ్లింప్స్ అద్భుతంగా వుంది. హిట్ సిరిస్ థర్డ్ ఇన్స్టాల్‌మెంట్‌లో అర్జున్ సార్కర్ పాత్ర ఎంత ఇంటెన్స్‌గా ఉండబోతుందో తెలుసుకోవాలని క్యూరియాసిటీని పెంచింది. మే 1, 2025న వేసవిలో హిట్ 3 థియేటర్ల లో విడుదలకానుందని మేకర్స్ వీడియో ద్వారా అనౌన్స్ చేశారు. తారాగణం: నాని, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా.శైలేష్ కొలను, నిర్మాత, ప్రశాంతి తిపిర్నేని, బ్యానర్లు: వాల్‌పోస్టర్ సినిమా, యునామస్‌ప్రొడక్షన్స్, డీవోపీ: సానుజాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జేమేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్‌ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీనాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్.వెంకటరత్నం (వెంకట్), సౌండ్‌మిక్స్: సురేన్ జి, చీఫ్ కోడైరెక్టర్: వెంకట్ మద్దిరాల, కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు.



# '35 చిన్న కథ కాదు' ప్రీరిలీజ్ ఈవెంట్

నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్‌క్లీన్ ఎంటర్‌టైనర్. '35- చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. '35- చిన్న కథకాదు' సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. నేచురల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్‌గా హాజరైన ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్‌నాని మాట్లాడుతూ, '35- చిన్న కథకాదు' సినిమా చూశాను. నేను ఈ మధ్య కాలంలో చూసిన మోస్ట్ బ్యూటీఫుల్ తెలుగు సినిమా 35 - చిన్న కథ కాదు. ప్రతి అమ్మ ప్రతి నాన్న వాళ్ల పిల్లలను తీసుకువెళ్లాల్సిన సినిమా. అందరికీ పర్సనల్‌గా కనెక్ట్ అవుతుంది. ఒక రోజు స్కూల్ మిస్ అయినా ఫర్వాలేదు. ఈ రోజు స్కూల్‌లో నేర్చుకున్న దానికంటే ఈ సినిమాలో ఎక్కువ నేర్చుకుంటారు. అరుదుగా వచ్చే మంచి సినిమాలివి. తెలుగు ఆడియన్స్ ఇలాంటి పాజిటివ్, ఫ్రెష్‌నెస్‌ని చూసినప్పుడు ఎప్పుడూ ప్రోత్సహిస్తారు. ఈ సినిమాని కూడా గొప్పగా ఆదరిస్తారనే నమ్మకం వుంది. సెప్టెంబర్ 6 తర్వాత సినిమా సక్సెస్ స్టోరీ చిన్నకథకాదు. అందరూ గొప్పగా పెర్ఫామ్ చేశారు. నందకిషోర్ అద్భుతమైన యాక్టింగ్ రాబట్టాడు. సృజన్ సినిమా పిచ్చోడు. ఇలాంటి సినిమాలు మరో వంద సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. ప్రతి అమ్మనాన్న ఇది మనమే కదా అనుకుంటారు. పిల్లల్ని తీసుకొని థియేటర్స్‌కి వెళ్లండి. సెప్టెంబర్6న ఒక సక్సెస్‌స్టోరీ చూడబోతున్నారు. అది చిన్న కథ కాదు' అన్నారు. మూవీ ప్రజెంటరీ, హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ, '35' చిన్న కథకాదు' నాని బయోపిక్ అన్నారు కానీ కథ విన్నప్పుడు నా బయోపిక్ కూడా అనుకున్నానా మ్యాథ్స్ అస్సల్ వచ్చేది కాదు. 35 అనే హుున యజ్ టాస్క్‌వుండేది. ఈ సినిమాలో పార్ట్ కావడం ఆనందంగా వుంది. నేను స్కూల్‌లో వున్నప్పుడు మ్యాథ్స్ టీచర్ నచ్చేవారు కాదు. ఇందులో దర్శి ఎగ్జాట్‌గా అలానే వున్నాడు. నివేద, విశ్వని చూస్తే మా మదర్ ఏదో మూమెంట్‌లో గుర్తుకు వచ్చారు. ఇలాంటి మంచి కతలు చేస్తున్న ఈ సినిమా నిర్మాతలకు ఏప్పుడూ నా సపోర్ట్ వుంటుంది. నాని నేను కలిసి ఫేవరేట్ వర్శన్. నాని ఆల్వేస్ స్పెషల్. పెప్టెంబర్ 5న సినిమా విడుదలౌతుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూడాల్సిన సినిమా ఇది' అన్నారు. హీరోయిన్ నివేదా థామస్ మాట్లాడుతూ, మీరంతా నన్ను తెలుగు అమ్మాయని పిలవడం ఆ స్థాయి నాకు ఇవ్వడం చిన్న విషయం కాదు. మన్ఫూర్తిగా కృతజ్ఞతలు. 35- చిన్న కథకాదు నాకు చాలా స్పెషల్. నాకు సరస్వతి క్యారెక్టర్ ఇచ్చిన నందుకి థాంక్ యూ. ఇలాంటి క్యారెక్టర్ మళ్లీ వస్తుందో లేదో తెలీదు. ఈ క్యారెక్టర్‌లో నన్ను బిలివ్ చేసినందుకు థాంక్‌యూ. నికేత్, వివేక్ సాగర్‌కి థాంక్‌యూ. సినిమాకి పనిచేసిన అందరికీ థాంక్. ఈ సినిమాని ప్రపంచంలోని అమ్మలందరికీ, పేరెంట్స్ అంకితంచేస్తున్నాను. ఈసినిమా చూసిన తర్వాత మీ పేరెంట్స్‌కి గట్టిగా హగ్ ఇస్తారు. తప్పకుండా చూడండి అని అన్నారు. యాక్టర్ విశ్వదేవ్ మాట్లాడుతూ, 35 చిన్న కథకాదు సినిమాని చాలా ఆస్వాదించాను. ఈసినిమాలో పనిచేసిన అందరికీ ఒక యూనిక్ అప్రోచ్ వుంది. నందు ఈకథ చెప్పినప్పుడుచాలా ఎమోషనల్‌గా అనిపించింది. నందు చాలా అద్భుతంగా హానెస్ట్‌గా సినిమాతీశారు. నివేద పెర్ఫార్మెన్స్ బ్రిలియంట్ .ప్రియలదర్శి డైన్ టువర్త్. అందరూ తమ సినిమాగా హార్డ్‌వర్క్ చేశారు. 0



# గోళ్ల రంగుతో కోట్ల సంపాదన



మంచి ఉద్యోగం రావాలని పెద్ద పెద్ద చదువులు చదివేస్తారంతా.. తీరా కోరుకున్న కొలువు రాకపోతే జీవితమే వృథా అయినట్లు భావించేవారూ లేకపోలేదు. కానీ మనలోని సృజనను బయటకు తీస్తే అంతకు మించిన గుర్తింపునే తెచ్చుకోవచ్చని నిరూపిస్తోంది జెన్నీ. జెన్నీ గుయెన్‌ది వియత్నాం. విదేశీ కల నెరవేర్చుకోవడానికి న్యూయార్క్ చేరుకుంది. రైతు కుటుంబం. ఆర్థిక ఇబ్బందులు ఎదురై డిగ్రీ మధ్యలోనే ఆపేసింది. జెన్నీ. తోబుట్టువులకైనా మంచి జీవితాన్ని ఇవ్వాలని టీచర్‌గా మారింది. ఆ జీతంతో కుటుంబానికి అండగా ఉండలేనని అర్థమైందామెకు. తనకి నెయిల్ ఆర్ట్ అంటే ఇష్టం. లైసెన్స్‌నీ సాధించాక ఇన్‌స్టాలో 'జెన్‌పెయింట్ నెయిల్' పేరుతో తను వేసిన నెయిల్ ఆర్ట్ ఫొటోలను ఉంచడం మొదలుపెట్టింది. మీడియా, ఫ్యాషన్ ఫొటోగ్రాఫర్లకు ఉచితంగా ఆర్ట్ వేసి, తన పనిని ప్రమోట్ చేయమని కోరింది. జెల్ పెయింట్లు, నెయిల్ పాలిష్‌లు మిళితం చేసి, జెమ్‌స్టోన్స్, స్టిక్కర్స్‌తో వేసే తన డిజైన్లు వారినీ ఆకట్టుకున్నాయి. దీంతో ప్రచారం చేశారు. వాటికి హాలీవుడ్ తారలూ, ప్రముఖులూ ఫిదా అయ్యారు యాపిల్, ఛానెల్ సహా ప్రముఖ బ్రాండ్‌లూ తమ క్యాంపెయిన్‌ల కోసం ఆమె సేవలను వినియోగించుకున్నాయి. అలా పేరు ప్రఖ్యాతలు రావడంతోపాటు ఆదాయమూ పెరిగింది. ఇక వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. 2022లో జెన్‌పెయింట్ నెయిల్ లాంజ్‌ని తెరిచింది జెన్నీ. ఏడాదిలోనేరూ.5కోట్లు సంపాదించింది.ప్రతిభ ఉంటే ఏదీ అడ్డు కాదనడానికి 29 ఏళ్ల జెన్నీ ఓ ఉదాహరణలా అనిపించట్లేదూ.

# మహిళలకు ఉపాధి కల్పిస్తూ..



చిన్నప్పుడు అమ్మకు వంటల్లో సహాయపడుతుంటాం. పెద్దయ్యే కొద్దీ ఆమె చెప్పే పాకశాస్త్ర నైపుణ్యాల్ని ఒంట బట్టించుకుంటాం. అయితే వీటితో పాటు ఒక వయసొచ్చాక తన తల్లి ఫుడ్ బిజినెస్‌నీ భుజాలకెత్తుకుంది. కేరళకు చెందిన లక్ష్మి మురళీధర. రుచికరమైన వంటలకు పెట్టింది పేరైన తన తల్లి కరోనాతో కన్నుమూయడంతో.. ఆమె ఫుడ్ బిజినెస్ నిర్వహణ బాధ్యతల్ని లక్ష్మి తీసుకుంది. అంతేనా.. తన తల్లి చేతి రుచులకు ఏమాత్రం తగ్గకుండా విభిన్న సంప్రదాయ వంటకాల్ని ఫుడ్ లవర్స్‌కి అందిస్తోందామె. విభిన్న స్పెషల్స్ తయారీలో ప్రస్తుతం బిజీగా ఉన్నానంటోన్న లక్ష్మి వ్యాపార ప్రయాణం తెలుసుకుందాం..

**అమ్మచేతి వంట ...** లక్ష్మి చిన్నప్పట్నుంచి చదువులో ముందుండేది. ఆమెకు వంట చేయడమన్నా, విభిన్న వంటకాల రుచిని ఆస్వాదించడమన్నా చాలా ఇష్టం. ఇందుకు కారణం ఆమె తల్లి వినయ. కేరళ సంప్రదాయ వంటకాలు చేయడంలో ఆమె దిట్ట. అమ్మకు వంట చేయడమంటే చాలా ఇష్టం. ముఖ్యంగా స్నాక్స్, స్వీట్స్‌లో చాలా వెరైటీలు చేసేది. సీజనల్ పండ్లతో సిరప్స్ కూడా తయారుచేసేది. రోజూ అమ్మ ఏ వెరైటీ వంటకం చేసిందోనని ఆతృతగా ఎందురుచూసేదాన్ని. స్కూల్ నుంచి ఇంటికి తిరిగి రాగానే ఆ రోజు తను చేసిన రెసిపీ గురించి తెలుసుకునేదాన్ని. వంటల పట్ల మక్కువతో నాకు పదేళ్ల వయసున్నప్పుడు అమ్మ ఫుడ్ బిజినెస్ ప్రారంభించింది. ప్యాకింగ్, దగ్గరున్న వారికి డెలివరీ చేసే విషయాల్లో నేను అమ్మకు సహాయం చేసేదాన్ని. ఇక ఫుడ్ ఎగ్జిబిషన్లకు అమ్మతో కూడా వెళ్లేదాన్ని. దీంతో క్రమంగా నాకూ వ్యాపార మెలకువలు తెలిసాయి. అయితే 2021లో అమ్మకు కరోనా సోకింది. ఈ మహమ్మారితో పోరాడుతూనే తను కన్నుమూసింది. ఆఖరి క్షణంలో అమ్మ ఒక్కటే కోరుకుంది. తాను ఉన్నా, లేకపోయినా తాను ప్రారంభించిన వ్యాపారం కొనసాగాలని! అందుకే తన కోరిక నేను నెరవేర్చాలనుకున్నా.. అంటుంది లక్ష్మి.

**ఆ పుస్తకమే నాకు ఆధారం !** పై చదువులు చదివి ఆడిట్ మేనేజర్‌గా పనిచేస్తున్న సమయంలోనే తన తల్లి కన్ను మూయడంతో ఉద్యోగం వదిలేసి మరీ తనతల్లి ఫుడ్ బిజినెస్ బాధ్యతల్ని స్వీకరించింది లక్ష్మి. అమ్మ విభిన్న వంటకాలు తయారుచేయడమే కాదు. వాటికి సంబంధించి ఓ పుస్తకం కూడా రాసింది. అమ్మ పోయాక ఆ పుస్తకమే నాకు ఆధారమైంది. ప్రస్తుతం ఆ వంటల పుస్తకంలోని రెసిపీలను ఆధారంగా చేసుకొనే.. రుచి, నాణ్యతలో ఏ మాత్రం రాజీ పడకుండా బనానా చిప్స్, పచ్చళ్లు, పండ్లతో సిరప్స్, వంటి విభిన్న వంటకాల్ని తయారు చేస్తున్నాం. అలాగే వీటి తయారీలో అన్నీ సహజసిద్ధంగా పండించిన పదార్థాల్నే ఉపయోగిస్తున్నా... ప్రిజర్వేటివ్స్ వాడకుండా వీటిని తయారు చేయడం మా ప్రత్యేకత. అని చెబుతోంది లక్ష్మి.

**పాన్ ఇండియా స్థాయిలో...** ప్రస్తుతం తన తల్లి వ్యాపారాన్ని ఇంతింతై



అన్నట్లుగా అభివృద్ధి చేస్తోంది లక్ష్మి. ప్రతి నెలా 500ల మందికిపైగా కస్టమర్లకు తమ ఉత్పత్తుల్ని అందిస్తోన్న ఆమె.. పాన్ ఇండియా స్థాయిలో రాణించాలన్న అమ్మ కోరికను నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని చెబుతోంది. ప్రస్తుతం మా అమ్మ మా మధ్య భౌతికంగా లేకపోవచ్చు. కానీ తన వ్యాపారం రూపంలో తానెప్పుడూ మాతోనే ఉండి, మమ్మల్ని ప్రోత్సహిస్తోందన్న భావన కలుగుతోంది. తాను ప్రారంభించిన ఈ ఫుడ్ బిజినెస్‌ని దేశవ్యాప్తంగా విస్తరించాలనుకుంది అమ్మ. కానీ ఆ కోరిక తీరకుండానే చనిపోయింది. అందుకే అమ్మ కోరిక నేనె నెరవేర్చాలనుకున్నా. మొదట్లో కేరళలోని త్రిస్సూరుకే పరిమితమైన మా వ్యాపారాన్ని.. క్రమంగా కర్ణాటక, తమిళనాడు, ముంబయి, ఒడిశా.. రాష్ట్రాలకు విస్తరించగలిగాం. త్వరలోనే దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లో స్టోర్లు కూడా ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నాం. వీటికి తోడు సోషల్ మీడియా, ఆన్‌లైన్ వేదికగానూ మా ఉత్పత్తుల్ని కస్టమర్లకు చేరవేస్తున్నాం. అంటోన్న లక్ష్మి.. ఎంతోమంది స్థానిక మహిళలకు తన వ్యాపారం ద్వారా ఉపాధి కల్పిస్తోంది. పండుగలకు బనానా కాయండీ, ఇతర స్నాక్స్ పచ్చళ్ల తయారీలో నిమగ్నమైన ఈ ఫుడ్ లవర్.. ఏడాది తిరిగేసరికి తన వ్యాపారంలో సుమారు రూ.12 లక్షల వరకు సంపాదిస్తున్నానని చెబుతోంది.

# బోరింగ్ రూట్‌లో చిక్కుకున్నారా !

**ఉదయం నుంచి రాత్రి వరకు ఒకే సమయంలో ఒకే రకమైన పనులు చేస్తుంటాం. నిత్యం ఇదే పనులతో బిజీగా ఉండే అలవాటుపై అకస్మాత్తుగా వెగటు పుడుతుంది. ఏ పనీ చేయాలనిపించదు.** ఏం చేయాలనట తోచదు. ఇలా బోరింగ్ రూట్‌లో చిక్కుకుని దారి తెలియనప్పుడు చిన్న బ్రేక్ అవసరమంటున్నారు నిపుణులు. అది ఎందుకో చూద్దాం.



ఆల్బమ్.. చిన్నప్పటి ఆల్బమ్ ఎక్కడుందో వెతకండి. చదువుకున్నప్పుడు స్నేహితులతో కలిసి తీసుకున్న ఫొటోలు, ఆ అల్లరి, అనుభవాలన్నీ రీల్స్‌లా కళ్లముందు మెదులుతాయి. అలాగే పెళ్లైన కొత్తలో తీసుకున్న ఫొటోల నుంచి పిల్లల సందడితో ఉన్న పుట్టినరోజుల వరకు కాసేపు చూస్తే చాలు. మొత్తం జ్ఞాపకాలన్నీ తుమ్మెదల్లా వచ్చి ముందు వాలతాయి. మనసునంతా ఆహ్లాదంగా మార్చేస్తాయి.

**కథనం...** ఎక్కడో చూసిన ఓ సంఘటన మీకు ఏదైనా కథ రాయాలనే ఆలోచనను తెచ్చినప్పుడు దాన్ని టూకీగా ఓ చిన్న పుస్తకంలో రాసి ఉంచాలి. ఆ తర్వాత సమయాన్ని కేటాయించి మనసులోని ఆలోచనలకు అక్షరరూపం ఇవ్వాలి. రాసేకొద్దీ మరిన్ని ఆలోచనలు రావొచ్చు. కథారచన మీ కెరియర్‌నే మార్చేయొచ్చు. మనసులో దాగున్న అభిరుచిని బయటకుతేగలిగితే మన జీవితలక్ష్యాన్ని అదే నిర్దేశిస్తుంది.

**ప్రసంగం ..** స్ఫూర్తి ప్రసంగాలు వినండి. అటువంటివారి పుస్తకాలు చదవండి. ఆ జీవితకథలు మీలోని ప్రత్యేకతలను గుర్తించడమెలాగో నేర్పుతాయి. మనసుకు నచ్చిన మార్గాన్ని ఎంచుకోవడం ఎలాగో చెబుతాయివి. .

**సాయం..** చిన్నప్పుడు ఏదైనా సృజనాత్మకత మీలో ఉండే ఉంటుంది. దాన్నివెలికి తీయండి. వీలైతే కొందరికి నేర్పండి. తిరిగి అదే మిమ్మల్ని మరిన్ని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టేలా చేస్తుంది. అలాగే సామాజిక సేవలందిస్తున్నవారికి చిన్న సాయం చేస్తే, మీ మనసంతా సంతోషంతో నిండుతుంది. బోరింగ్ రూట్ మూసుకు పోతుంది.

# ఎముకల ఆరోగ్యానికి..

వర్షాకాలం వచ్చిందంటే చాలు మార్కెట్లో ఎక్కడ చూసినా ఆలూబుఖారా పండ్లే కనిపిస్తాయి. ఈ సీజన్‌లో మాత్రమే దొరికే వీటిని తినడం వల్ల ఎన్ని లాభాలున్నాయంటే..



✦. క్యాలరీలు తక్కువగా, నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవాళ్లూ, అధికబరువు ఉన్నవాళ్లు తరచూ తీసుకోవచ్చు.

✦. వీటిల్లో ఉండే పీచు పదార్థాలు జీర్ణక్రియను మెరుగుపరచడానికీ, పేగుల ను శుభ్రపరచడానికి తోడ్పడ తాయి.

✦రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా చేసి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

✦. వీటిల్లో ఉండే కరిగే పీచు..కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికీ, కాలేయంలో కొలెస్ట్రాల్ ఉత్పత్తిని నిరోధించడానికి సహాయపడుతుంది.

✦ వీటిల్లోని పోషకాలు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి. ముఖ్యంగా మెనోపాజ్ దశలో ఉన్న మహిళలు ఎక్కువగా తినడం వల్ల ఎముకలు దృఢంగా మారతాయి.

✦ వీటిల్లోని విటమిన్-ఎ కంటి సంబంధిత సమస్యల బారినపడకుండా కాపాడుతుంది.

✦. ఇవి రక్తహీనతను నియంత్రిస్తాయి.

✦. చర్మాన్ని మృదువుగా చేస్తాయి. అంతేకాదు వృద్ధాప్యఛాయలను దూరం చేస్తాయి కూడా.

# జుట్టు పెరిగేందుకూ మసాజ్ !

**గోరు వెచ్చని నూనెతో మాడుకు నెమ్మదిగా మర్దన చేసుకుంటుంటే ఎంత హాయిగా ఉంటుందో కదూ!** ఈ విధంగా మర్దన చేసుకోవడం వల్ల కేవలం మాడుకు రక్తప్రసరణ సక్రమంగా జరగడమే కాకుండా జుట్టు ఎదుగుదల కూడా బాగుంటుంది. ఈ క్రమంలో మర్దన చేసుకోవడం వల్ల కలిగే ఇతర లాభాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గుర్తించి తెలుసుకుందాం.



**కుదుళ్లకు పోషణ అందిస్తూ....** మాడుకు మర్దన చేసేటప్పుడు ఉపయోగించే నూనె జుట్టుకు పోషణనందించే జొజోబా లేదా బాదం వంటిదైతే మంచిది. దీనివల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సాఫీగా జరగడమే కాకుండా కురులకు పోషణ కూడా లభిస్తుంది. ఇలా తరచూ మర్దన చేయడం వల్ల జుట్టు ఎదుగుదల బాగుంటుంది.

**కురులు మెరిసేలా...** నూనెతో తరచూ మర్దన చేసుకోవడం వల్ల కురులు మిలమిలా మెరుస్తాయి. అలాగే ఒత్తుగా కూడా కనిపిస్తాయి. చివర్లు చిట్లడం వంటి సమస్యలను దూరంగా ఉంచడం లోనూ మసాజ్ ఉపయోగ పడు తుంది.

**చుండ్రు రానీయ కుండా..** తరచూ మర్దన చేసుకోవడం ద్వారా తలలో చుండ్రు చేరకుండా జాగ్రత్త పడచ్చు. శిరోజాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ప్రకాశవంతంగా మెరుస్తుంటాయి.



**ముఖం ప్రకాశవంతంగా....** తలకు మర్దన చేస్తే ముఖం ఎందుకు ప్రకాశవంతంగా కనిస్తుందాని ఆశ్చర్యపోతున్నారా? మాడుకు మృదువుగా మర్దన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి రక్తప్రసరణ సక్రమంగా ఉంటుందని చెప్పుకున్నాం కదా! అలాగే తలకు మర్దన చేయడం వల్ల ముఖానికి కూడా రక్తప్రసరణ సవ్యంగా జరిగి మోము కాంతివంతంగా మారుతుంది.

**ఈ జాగ్రత్తలు...** 1. మర్దన చేసే క్రమంలో ఎక్కువ మొత్తంలో నూనె ఉపయోగించి, ఆ తర్వాత సరిగా శుభ్రం చేసుకోకపోతే తల జిడ్డుగా మారడమే కాదు.. కేశ సంబంధిత సమస్యలను కూడా కొనతెచ్చుకున్నట్లు అవుతుంది. 2. మర్దన చేసే క్రమంలో స్ట్రోక్స్ సరిగా ఇవ్వకపోతే తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. 3. చేతివేళ్లతో మర్దన చేసుకుంటాం కాబట్టి వాటికి గోళ్లు లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే అవి మాడుకు గీసుకుపోయే అవకాశం ఉంటుంది.

4. తలకు మర్దన చేసుకున్న తర్వాత ముఖానికి కూడా కాస్త మృదువుగా మసాజ్ చేసుకుంటే మరిన్ని సత్ఫలితాలు పొందవచ్చు.

# కడుపు నొప్పా? ఈ సమస్యలుండచ్చు !

సాధారణంగా మహిళల్లో నెలసరి సమయంలో పొత్తికడుపులో నొప్పి వస్తుంటుంది. అయితే ఇలా పిరియడ్స్ సమయంలోనే కాకుండా.. అప్పుడప్పుడూ కూడా కడుపునొప్పి రావడం గమనిస్తుంటాం. పైగా ఇది చిన్న సమస్యే కదా అని అశ్రద్ధ చేస్తుంటాం. కానీ ఈ నొప్పి వివిధ రకాల అనారోగ్యా లకు సూచన కావచ్చంటున్నారు నిపుణులు. కాబట్టి నొప్పి వచ్చే ప్రదేశాన్ని బట్టి అది ఎలాంటి ఆరోగ్య సమస్యను సూచిస్తుందో తెలుసుకోవచ్చంటున్నారు.



**ఇన్ఫెక్షన్ కావచ్చు...** మూత్రనాళంలో మొదలై పొత్తికడుపు వరకు నొప్పి చేరుకొంటే దాన్ని మూత్రనాళ సంబంధిత ఇన్ఫెక్షన్లకు సూచనగా భావించాలంటున్నారు నిపుణులు. కడుపు నొప్పితో పాటు యూరిన్‌కి వెళ్లేటప్పుడు మంట, నొప్పి కూడా యూరిన్‌కి వెళ్లేటప్పుడు మంట, నొప్పి కూడా యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలే అంటున్నారు. కొంతమందిలో మూత్రంతో పాటు రక్తం కూడా పడుతుంటుంది. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. ఇన్ఫెక్షన్ ప్రభావం కిడ్నీల వరకు వ్యాపిస్తుంది. అప్పుడప్పుడూ మూత్రనాళం నుంచి పొత్తికడుపు వరకు నొప్పి వస్తున్నట్లయితే వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించడం మంచిది. మూత్రపరీక్ష ద్వారా వైద్యులు మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్ ఉందో, లేదో తెలుసుకొని.. దాన్ని బట్టి చికిత్స చేస్తారు.



**పొత్తికడుపు మధ్యభాగంలో...** కొంతమంది మహిళలకు పొత్తికడుపు మధ్య భాగంలో నొప్పి వస్తోంటుంది. అంటే.. గర్భాశయం, ఫెలోపియన్ ట్యూబ్స్, అండాశయాల్లో.. ఏదో ఒక దానిలో నొప్పి వస్తున్నట్లు భావించాలి. ఇది ఎండో మెట్రియోసిస్, ఫైబ్రాయిడ్స్, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్, **అండాశయాల్లో సిస్టులు..** వంటి సమస్యలకు సూచన కావచ్చంటున్నారు నిపుణులు. వీటిని నిర్లక్ష్యం చేస్తే.. గర్భస్రావం జరగడం లేదా ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ (పిండం గర్భాశయం బయట పెరగడం) వంటి క్లిష్టమైన సమస్యలు ఎదురుకావచ్చు. కాబట్టి పొత్తికడుపు మధ్య భాగంలో తరచూ నొప్పి వస్తేంటే మాత్రం వైద్యులను సంప్రదించి అసలు సమస్యేంటో నిర్ధరించుకోవాలి. బొడ్డు దగ్గర మొదలై ఛాతీ వరకు పాకుతుంది. దాంతో పాటు కడుపులో మంటగానూ అనిపిస్తే అది పెప్టిక్ అల్సర్‌కి సూచనగా భావించవచ్చు. ముఖ్యంగా ఇది రాత్రివేళల్లో ఇబ్బంది పెడుతూ ఉంటుంది. దీనితో పాటు ఒక్కసారిగా బరువు తగ్గడం, ఆహారం జీర్ణం కాకపోవడం, వాంతులవడం, ఛాతీ నొప్పి.. వంటి ఇతర లక్షణాలు కూడాకనిపిస్తాయి.



**కడుపుబ్బరంతోపాటు...** కడుపుబ్బరంతో పాటు తరచూ కడుపు నొప్పి వేధిస్తుంటే.. అది ఉదర సంబంధిత క్యాన్సర్లకు సూచన కావచ్చంటున్నారు నిపుణులు. కాబట్టి ఆలస్యం చేయకుండా సమస్యకు తగిన చికిత్స తీసుకోవాలి.

**కటిభాగంలో..** కొంతమంది స్త్రీలలో కటిభాగంలో నొప్పి వస్తుంటుంది. నొప్పి తీవ్రత తక్కువగా ఉన్నా నిర్లక్ష్యం చేయడం సరికాదంటున్నారు నిపుణులు. కానీ ఆరు నెలలకు మించి ఈ నొప్పిని భరిస్తున్నట్లయితే దాన్ని పెల్విక్ కంజెషన్ సిండ్రోమ్‌కి సూచనగా భావించాలంటున్నారు. దీనికి సత్వరమే చికిత్స తీసుకోవడం మంచిది.కాబట్టి నొప్పి తీవ్రస్థాయికి చేరుకోకముందే వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

# గజానుడు

ఆధ్యాత్మికం

వినాయక చతుర్థి క్రమంగా వినాయక చవితిగా మారిపోయింది. ఈ పర్వదినాన్ని మన దేశంలో విశేషంగా జరుపుకుంటారు. వినాయకుడు విద్యాధి దేవుడు విఘ్న వినాయకుడు. అందుచేత విద్యార్థులు మరింత భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకుంటారు. విఘ్నాలు పోగొట్టుకోవడం కోసం వినాయక పూజ మనకొక సంప్రదాయంగా మారింది. వినాయక చవితినాడు ఉదయాన్నే లేచి తలంటు పోసుకొని మట్టితో చేసిన విఘ్నేశ్వర ప్రతిమ బియ్యపు రాశి మీద ఉంచి, ఆవాహన చేసి పూజిస్తారు. కలువలతో తామర పూలతో వినాయకునిపై పాలవెల్లి కట్టడానికి పిల్లలు ఎంతో ఉత్సాహం చూపుతారు. ముఖ్యంగా 21 రకాల పత్రులంటే వినాయకుని చాలా ప్రీతి. గరిక, ఉమ్మెత్త, తులసి, మామిడి, గన్నేరు మొదలగు పత్రులు ఇంకా రకరకాల పువ్వులతో పూజిస్తారు. శివ పురాణంలో పార్వతీదేవి అభ్యంగన స్నానం తలపెట్టి, నలుగు పిండితో ఒక బొమ్మ చేసి ప్రాణ ప్రతిష్ట అయిన తరువాత ద్వారంలో కాపలాగా ఏర్పాటు చేస్తుంది. అతడే వినాయకుడు. అంతలోనే శివుడు లోపలికి రాబోతుంటే వినాయకుడు అడ్డగిస్తాడు. పరమేశ్వరుడు కోపించి, అతని శిరస్సు ఖండించి లోపలికి వెళ్లిపోతాడు. పార్వతీదేవి జరిగిన వృత్తాంతం విని బాధపడి తన కుమారుడిని బ్రతికించమని ప్రాధేయపడుతుంది. శివుడు అందుకు అంగీకరించి ఉత్తరం వైపు తలపెట్టి నిద్రిస్తున్న ప్రాణి శిరస్సు ఖండించి అతికించమని అజ్ఞాపిస్తాడు.



శివుని పరిచారకులు ఉత్తర దిశగా శిరస్సు ఉంచి నిద్రిస్తున్న ఒక ఏనుగు తల నరికి వినాయకుని మొండానికి అతికిస్తారు. అప్పటి నుంచి వినాయకుడు గజానుడయినాడు.

**- కాయల నాగేంద్ర,**


# అటుకుల లడ్డు



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, పంచదార-కప్పు, కొబ్బరితురుము-అర కప్పు, యాలకుల పొడి-అర చెంచా, నెయ్యి-తగినంత, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు.

**తయారీ :** కడియిలో కాస్త నెయ్యివేసి అటుకులు వేయించాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి ఇంకాస్త వేయించాలి. చల్లారాక గ్రైండ్‌చేసి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో జీడిపప్పు, కిస్మిస్, పంచదార పొడి, నెయ్యి వేయాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలియతిప్పి..చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. ఇంకా తియ్యగా కావాలనుకుంటే మిక్స్‌డ్ ఫ్రూట్ జామ్ కొద్దిగా కలపవచ్చు. ఇవి వారం పాటు తాజాగా ఉంటాయి.

# ఆసియా టేబుల్ టెన్నిస్‌కు భారత్ రెడీ



## కెప్టెన్లుగా మనిక బత్రా, శరత్ కమల్

**ఢిల్లీ:** ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే భారత్ జట్లు ఖరారయ్యాయి. మహిళల జట్టుకు సీనియర్ మనిక బత్రా, పురుషుల జట్టుకు వెటరన్ స్టార్ ఆచంట శరత్ కమల్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. ఈ టోర్నీ కజకిస్తాన్ రాజధాని అస్తానాలో వచ్చే నెల 7 నుండి 13 వరకూ జరుగుతుంది. ఇది ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌కు క్వాలిఫయింగ్ టోర్నీ కావడంతో ఐదు సార్లు ఒలింపిక్స్ క్రీడల్లో పోటీపడ్డ 42 ఏళ్ల శరత్ సహా అనుభవజ్ఞులైన హర్మీత్ దేశాయ్, సత్యన్ తదితరులతో భారత్ పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగనుంది. ఇక పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్నాక విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ స్టార్, భారత్ నంబర్ వన్ ఆకుల శ్రీజ ఈ టోర్నీతో మళ్లీ బరిలోకి దిగనుంది. ప్రస్తుతం జరుగుతున్న అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ లీగ్‌లో శ్రీజ పాల్గొనడం లేదు. ఇక మహిళల జట్టులో మనిక బత్రా (కెప్టెన్), ఆకుల శ్రీజ, ఐహిక ముఖర్జీ, దియా చిటాలే, సుతీర్థ ముఖర్జీ ఉండగా, రిజర్వ్ ప్లేయర్లుగా యశస్విని, పాయ్‌మంటీ బైస్యలు ఉన్నారు. పురుషుల జట్టులో శరత్ కమల్ (కెప్టెన్), మానవ్ ఠక్కర్, హర్మీత్ దేశాయ్, సత్యన్, మనుశ్ షా ఉండగా, రిజర్వ్ ప్లేయర్లుగా స్నేహిత్, జీత్‌చంద్ర వ్యవహరించనున్నారు.

# ఆస్ట్రేలియా రికార్డు బ్రేక్

## బద్దలైన దక్షిణాఫ్రికా వరల్డ్ రికార్డు

**ఢిల్లీ:** టీ20లో ఆస్ట్రేలియా సంచలనాల రికార్డు సృష్టించింది. ఎడిన్‌బర్గ్ వేదికగా స్కాట్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో ఆస్ట్రేలియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. స్కాట్లాండ్ నిర్దేశించిన 155 పరుగుల లక్ష్యాన్ని కంగారులు ఊదిపడేశారు. కేవలం 9.4 ఓవర్లల్లో మూడు వికెట్లు మాత్రమే కోల్పయి లక్ష్యాన్ని ఆస్ట్రేలియా ఛేధించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో ఓపెనర్ ట్రావిస్ హెడ్ విధ్వంసం సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 25 బంతులు మాత్రమే ఎదుర్కొనన హెడ్ 12 ఫోర్లు, 5 సిక్సర్లతో 80 పరుగులు చేశాడు. అతడితో పాటు, కెప్టెన్ మిచెల్ మార్ష్ 12 బంతుల్లో 39 పరుగుల చేసి. 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో రెచ్చిపోయాడు. ఇక ఈ మ్యాచ్‌లో పవర్ ప్లేలో అత్యధిక స్కోర్ సాధించిన జట్టుగా ఆస్ట్రేలియా రికార్డుల కెక్కింది. ఇందుకు ముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికా పేరిట ఉండేది. గత ఏడాది వెస్టిండీస్‌తో జరిగిన ఓ టీ20 మ్యాచ్‌లో సఫారీలు పవర్ ప్లేలో వికెట్ నష్టపోకుండా 102 పరుగులు చేశారు. ఇప్పటి వరకూ ఇదే అత్యధికం కాగా, తాజాగా జరిగిన ఈ మ్యాచ్‌తో ప్రోటీస్ ఆల్ టైమ్ రికార్డును ఆసిస్ బ్రేక్ చేసింది.




# భారత్‌కు చేరిన న్యూజిలాండ్ జట్టు

**ఢిల్లీ:** న్యూజిలాండ్-ఆఫ్గనిస్తాన్ మధ్య చారిత్రత్మక టెస్టు మ్యాచ్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ టెస్టు మ్యాచ్‌కు గ్రేటర్ నోయిడాలో జరగనుంది. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జరగనున్న ఈ మ్యాచ్ ఈ నెల 9వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ ఏకైక టెస్టు మ్యాచ్ కోసం ఆఫ్ఘానిస్తాన్ జట్టు ఇప్పటికే నోయిడాకు చేరుకోగా, తాజాగా న్యూజిలాండ్ జట్టు సైతం భారత్ గడ్డపై అడుగు పెట్టింది. కెప్టెన్ టీమ్ సౌథీ నేతృత్వంలోని న్యూజిలాండ్ జట్టు గురువారం తెల్లవారు జామున ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. అక్కడ నుండి గ్రేటర్ నోయిడాకు బస్సులో చేరుకున్నారు. ఇక శుక్రవారం నుండి బ్లాక్ క్లాప్స్ తమ ప్రాక్టీస్‌ను మొదలు పెట్టనుంది. కాగా ఈ మ్యాచ్ భారత్‌తో టెస్టు సిరీస్‌కు ముందు జరగనుండడంతో న్యూజిలాండ్‌కు ప్రాక్టీస్‌గా ఉపయోగపడనుంది.




# భారత్‌కు పతకాల జోరు

## ఆర్చరీలో తొలిసారి స్వర్ణం

## పురుషుల క్లబ్ త్రోలో మరో స్వర్ణం

## 24కు పెరిగిన ఇండియా పతకాలు




**ఢిల్లీ:** పారిస్ వేదికగా జరుగుతున్న పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్లు అంచనాలకు మించిపోయారు. వివిధ విభాగాల్లో సత్తా చాటి పతకాల పంట పండిస్తున్నారు. పారాలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్‌కు 24 పతకాలు దక్కాయి. వీటిలో 5 స్వర్ణం, 9 రజతం, 10 కాంస్య పతకాలు ఉన్నాయి. దీంతో అత్యధిక పతకాలు సాధించిన దేశాల్లో భారత్ 13వ స్థానంలోకి చేరింది. పారాలింపిక్స్‌లో జరిగిన పురుషుల క్లబ్ త్రో ఎఫ్ 51 ఈవెంట్‌లో ధరంబీర్, అర్చరీలో హర్వీందర్ సింగ్ స్వర్ణ పతకాలను సాధించగా, ప్రణవ్ సూర్మ రజతాన్ని సంపాదించడంతో అంతర్జాతీయ మల్టీస్పోర్ట్ ఈవెంట్‌లలో పాల్గొనే దేశాలలో భారత్ ఇప్పుడు 13వ స్థానంలో ఉంది. ధరంబీర్ విజయం భారత్‌కు చారిత్రాత్మకమైంది. పారాలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన భారతీయుడిగా రికార్డు సృష్టించాడు. పురుషుల క్లబ్ రతో ఎఫ్ 51 ఈవెంట్‌లో భారతదేశానికి మొట్టమొదటి బంగారు పతకాన్ని అందించాడు. సోనిపట్‌కు చెందిన 35 ఏళ్ల ఈ అథ్లెట్ తన ఐదో ప్రయత్నంలో 34.92 మీటర్లు విసిరి విజయాన్ని నమోదు చేసుకున్నాడు. ధరంబీర్ గతంలో 2022 ఆసియా పారా గేమ్స్‌లో రజత పతకాన్ని సాధించాడు. ఇక పారా అర్చర్ హర్వీందర్ సింగ్ అదరగొట్టాడు. టోక్యో పారాలింపిక్స్‌లో కాంస్యానికి పరిమితమైన అతను ఈ సారి పారిస్‌లో అద్భుత ప్రదర్శనతో స్వర్ణం సాధించాడు. ఆద్యాంతం నిలకడగా రాణించిన అతను పురుషుల రికర్వ్ ఓపెన్ విభాగంలో విజేతగా నిలిచాడు. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో హర్వీందర్ 6-0తో పోలెండ్ ప్లేయర్ సిస్జెక్ లూకాజ్‌పై ఘన విజయం సాధించాడు. అంతకు ముందుకు హర్వీందర్ సెమీస్‌లో 7-3తో ఇరాన్‌కు చెందిన అరబ్ అమేరి మహ్మద్ రెజాను ఓడించాడు. ఇక షాట్‌పుటర్ ప్లేయర్ సచిన్ ఖిలారి షాట్‌పుట్ ఎఫ్ 46 విభాగంలో ఆడిన ఈ ప్రపంచ ఛాంపియన్, గుండును 16.32 మీటర్ల దూరానికి విసిరి రజత పతకాన్ని ముద్దాడాడు. అయితే షూటింగ్ 50 మీటర్ల పిస్టల్ విభాగంలో పతకాలు సాధిస్తారని భారీ అంచనాలు పెట్టుకున్న నిహాల్ సింగ్, రుద్రాంశ్‌లకు నిరాశ తప్పలేదు. వీళ్లిద్దరూ అర్హత రౌండ్లలో విఫలమయ్యారు. 522 స్కోరుతో నిహాల్ 19వ స్థానంలో పరిమితమవ్వగా, 517 స్కోరుతో రుద్రాంశ్ 22వ స్థానంలో నిలిచాడు.

ఇక సైక్లింగ్‌లో అర్షద్ షేక్ 11వ, జ్యోతి గదారియా 16వ స్థానానికి పరిమితమయ్యారు. ఇది ఇలా ఉండగా, 2020 పారాలింపిక్స్‌లో సిల్వర్‌మెడల్ సాధించిన టేబుల్‌టెన్నిస్ ప్లేయర్ భవీనా బెన్ పటేల్ ఈ సారి నిరాశపరిచింది. మహిళల క్లాస్-4 క్వార్టర్ ఫైనల్‌లో 1-3తో చైనాకు చెందిన యింగ్ జౌ చేతిలో పరాజయం పాలైంది.

# కావ్యమారన్ వర్సెస్ నీతాఅంబానీ

## టీ20 లీగ్ తొలి మ్యాచ్‌కు సై

**ఢిల్లీ:** కావ్య మారన్ వర్సెస్ నీతా అంబానీ తొలి మ్యాచ్‌లో పోటీ పడేందుకు సై అంటున్నారు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాలో




జరగనున్న టీ20 లీగ్ ఎస్‌ఎ20 షెడ్యూ ఖరారు కావడంతో ఫ్రాంచైజీలు వాటి ఏర్పాట్లలో తలమునకలై ఉన్నాయి. ఈ సీజనులో ఇక్కడ జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కావ్య మారన్ జట్టు సన్ రైజర్స్‌కు, ఈస్టర్న్ కేప్ నీతా అంబానీకి చెందిన ముంబై ఇండియన్స్ కేప్ టౌన్‌కు మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ 2025 జనవరి 9వ తేదీన జరగనుంది. అప్పుడు ప్రారంభంకానున్న ఈ టోర్నీ ఫిబవరి 8తో ముగుస్తుంది. ఇప్పటి వరకూ ఈ లీగ్ రెండు సీజన్లు జరిగాయి. తాజాగా హైదరాబాద్, ముంబై టీమ్‌ల మధ్య జరిగే మ్యాచ్‌తో లీగ్ కొత్త సీజన్ కూడా ప్రారంభమవుతుంది. ఐపీఎల్ ఫ్రాంచైజీ యజమానులు ఈ లీగ్‌లో కూడా తమ ఉనికిని విస్తరించారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎస్‌ఎ20 జట్ల పేర్లు ఐపిఎల్ జట్లను పోలి ఉంటున్నాయి. ఇదే సమయంలో దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌కు కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఐపిఎల్ తర్వాత ఈ లీగ్ చూసేందుకు అభిమానులు ప్రాధాన్యతనిస్తున్నారు. దీనికి తోడు అంతర్జాతీయ స్టార్ క్రికెటర్లు ఈ లీగ్ ఆడేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు. న్యూజిలాండ్ మాజీ ప్లేయర్ కేన్ విలియంసన్, ఇంగ్లండ్ స్టార్ ప్లేయర్ బెన్ స్టోక్స్, రూట్ తదితరులు ఈ లీగ్‌లో పాల్గొంటుండంతో టోర్నీకి కళ రానుంది. ఇప్పటి వరకూ రెండు సార్లు జరిగిన ఈ టోర్నీని సన్ రైజర్స్ ఈస్టర్న్న క్యాపిటల్స్ టైటిల్ విజేతగా నిలిచింది.

# మలేసియా 10 పరుగులకే ఆలౌట్



## టాప్ స్కోర్ 2 రన్స్‌తో పెను సంచలనం

**ఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్ ఆసియా క్వాలిఫయర్-ఎలో క్రికెట్‌లో మరో సంచలనం నమోదైంది. ఈ టోర్నీలో భాగంగా మలేషియా వేదికగా, సింగపూర్‌తో జరిగిన మ్యాచ్‌లో మంగోలియా ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో మంగోలియా 10 ఓవర్లు ఆడి కేవలం 10 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టు బ్యాటర్లలో 5 డకౌట్లు కాగా, 4గురు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. మంగోలియా ఇన్నింగ్స్‌లో 2 పరుగులే టాప్ స్కోర్ కావడం గమనార్హం. ఇక సింగపూర్ బౌలర్లలో హర్ష భరద్వాజ్ 6 వికెట్లు పడగొట్టగా, అక్షయ్ పూరీ 2 వికెట్లు, రాహుల్, రమేశ్ తలా ఒక వికెట్ సాధించారు. 10 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని సింగపూర్ 0.5 ఓవర్లలో వికెట్ కోల్పోయి ఛేదించింది. ఇక ఈ మ్యాచ్‌లో 10 పరుగులకే ఆలౌట్ అయినమంగోలియా ఓచెత్త రికార్డును తమ పేరిట లిఖించుకుంది. టీ20ల్లో అత్యల్ప స్కోరు నమోదు చేసిన ఐస్లీ ఆఫ్ మ్యాన్‌రికార్డును మంగోలియా సమం చేసింది. గత ఏడాది స్పెయిన్‌పై ఐస్లీ ఆఫ్ మ్యాన్ జట్టు కూడా 10 పరుగులకే చాప చుట్టేసింది.

# బోనస్ షేర్లు ప్రకటించిన రిలయన్స్ బోర్డు

**ముంబై, సెప్టెంబరు 5:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన వాటాదారులకు ప్రతి షేరుకూ మరో షేరు ఉచితంగా లభించనుంది. ఈ మేరకు బోనస్ షేర్ల జారీకి కంపెనీ బోర్డు గురువారం ఆమోదం తెలిపింది. వాటాదారులకు 1:1నిష్పత్తిలో షేర్లు కేటాయించనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. బోనస్ షేర్ల జారీకి సంబంధించి ఇటీవల వార్షిక సాధారణ సమావేశంలోనే ముఖేష్ అంబానీ ప్రకటన చేసిన విషయం విదితమే. రిలయన్స్ వృద్ధిలో కీలక పాత్ర పోషించిన వాటాదార్లకు తదనుగుణంగా ఫలాలను పంచుతామని తన ప్రసంగంలో పేర్కొన్నారు. అయితే బోనస్ షేర్ల జారీకి సంబంధించిన రికార్డు తేదీని మాత్రం త్వరలో ప్రకటించనున్నారు. దీంతో పాటు అధీకృత మూలధనాన్ని రూ.15వేల కోట్ల నుంచి రూ.50వేల కోట్లకు పెంచుకునేందుకూ బోర్డు ఆమోదం తెలిపింది. బోనస్ షేర్లు జారీ అంటే వాటాదారుల వద్ద ప్రస్తుతం ఎన్ని షేర్లు ఉంటే అన్ని షేర్లు కేటాయిస్తారు. కంపెనీ




షేరు విలువ గణనీయంగా పెరిగినప్పుడు కంపెనీఉ బోనస్ షేర్లను జారీ చేస్తుంటాయి. దీనివల్ల రిటైల్ ఇన్వెస్టర్ల బేస్‌ను పెంచుకునేందుకు వీలు కలుగుతుంది. ప్రస్తుతం రిలయన్స్‌కు 35 లక్షల మంది వాటాదారులు ఉన్నాయి. వీరిలో రికార్డు తేదీ ఎంతమందికి ఎన్ని షేర్లు ఉంటే అన్ని షేర్లు ఉచితంగా లభిస్తాయి. ఉదాహరణకు వెయ్యి రిలయన్స్ షేర్లు ఉంటే, అవి 2వేలు అవుతాయన్న మాట. అంతమాత్రాన వారి పెట్టుబడి విలువ మారదు. దానికి తగ్గట్టు షేరు విలువ సర్దుబాటు అవుతుంది. దీని వల్ల ఇన్వెస్టర్లకు తక్షణ ప్రయోజనం ఉండనప్పటికీ, డివిడెండ్ చెల్లింపుల సమయంలో అదనపు ప్రయోజనం పొందొచ్చు.

# సెబి చీఫ్ చుట్టూ బిగుసుకున్న వివాదం..

**ముంబై, ఆగస్టు 5:** సెబి చీఫ్ మాధవి పురీ బుచ్‌ను వివాదాలు చుట్టుముడుతున్నాయి. మొన్నటికి మొన్న అదానీ గ్రూప్‌నకు చెందిన ఆఫ్‌షోర్ కంపెనీల్లో పెట్టుబడుల ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె, తాజాగా ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం అందుకుంటున్నారంటూ కాంగ్రెస్ నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వివాదం సమసిపోకముందే సెబీలో పనితీరుపై అక్కడి ఉద్యోగులు రాసిన లేఖ ఒకటి వెలుగులోకి రావడం, అది బయటి వ్యక్తుల పనేనంటూ సెబి వివరణ ఇవ్వడంతో ఈ వివాదం మరింత రాజుకుంది. దీంతో సెబి ప్రధాన కార్యాయం వద్ద సంస్థ ఉద్యోగులు కాసేపు నిరసన చేపట్టారు. మాధవి పురీ బచ్ సెబి చీఫ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంస్థ పని విధానం పూర్తిగా మారిపోయిందని ఆరోపిస్తూ గత నెల ఆర్థిక మంత్రికి కొందరు ఉద్యోగులు లేఖ రాశారు. భారీ లక్ష్యాలు నిర్దేశించడం, వాటిని అందుకోలేకపోతే నలుగురి ముందూ దూషించడం వంటివి షరా మామూలైపోయాయని పలువురు ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ తరహా పని విధానం ఇంతకుముందెన్నడూ చూడలేదని తెలిపారు. ఉద్యోగుల లేఖ అంశం మీడియాలో రావడంతో సెబి ఆ వార్తలను తోసిపుచ్చింది. బయటి వ్యక్తుల ప్రోద్బలంతో కొందరు ఉద్యోగులు సెబి పనితీరుపై ఆరోపణలు చేస్తూ లేఖ రాశారని పేర్కొంది. సెబి వివరణపై ఉద్యోగులు భగ్గుమన్నారు. సంస్థ వైఖరిని నిరసిస్తూ ఉద్యోగులు ప్రధాన కార్యాలయం వద్ద గురువారం ఉదయం శాంతియుత నిరసనకు దిగారు. తమ ఆందోళనపై బయటి వ్యక్తుల ప్రోద్బలం ముద్ర వేయడాన్ని తప్పుబట్టారు. ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మాధవి పురీ బుచ్ రాజీనామాకు డిమాండ్ చేసినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి.




# ట్రావెల్స్ అండ్ రెంటల్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబర్ 5:** ట్రావెల్స్ అండ్ రెంటల్స్ కంపెనీ ఐపిఒ ఎస్‌ఎంఇ కేటగిరీలో వచ్చిన ఐపిఒ గురువారం మార్కెట్లో అద్భుతమైన లిస్టింగ్ నమోదు చేసింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు 37.5శాతం ప్రీమియంధరతో ఒక్కోటి రూ.55వద్ద జాబితాఅయ్యాయి. అయితే దీని తర్వాత పెట్టుబడిదారుల నుంచి కొనసాగిన కొనుగోళ్ల కోలాహలంతో స్టాక్ 5 శాతం అప్పర్ సర్క్యూట్ చేరి రూ.57.75 వద్ద గరిష్టాన్ని ఇంట్రాడేలో చేరింది. దీంతో తొలిరోజే పెట్టుబడిదారులు దాదాపు 45శాతం రాబడిని అందుకున్నారు. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మొత్తంగా రూ.12.24 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి ఐపిఒ రిటైల్ పెట్టుబడిదారుల కోసం అక్టోబర్ 29న ప్రారంభించబడి సెప్టెంబర్ 2న ముగిసింది. ఈ క్రమంలో కంపెనీ దరఖాస్తుదారులకు ఒక్కో షేరుకు రూ.40రేటు వద్ద ఇష్యూ చేసింది. మూడు రోజులు కొనసాగిన ఐపిఒలో మొత్తం 608.46 సార్లు భారీ సభ్యత్వాన్ని ఐపిఒ పొందింది. ఇష్యూ ఆఫర్‌లో 29.07 లక్షల షేర్లను కంపెనీ విక్రయానికి ఐపిఒలో ఉంచగా, పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన రావడంతో 176.87కోట్ల ఈక్విటీషేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. ఈక్రమంలో రిటైల్ ఇన్వె స్టర్ల కేటగిరీ 429.90 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సమీకరించిన నిధులు వర్కింగ్ కేపిటల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ ఖర్చుల కోసం ఉపయోగించాలని నిర్ణయించింది. ఈక్రమంలో లాట్‌పరిమాణాన్ని 3వేలషేర్లుగా కంపెనీ ప్రకటించింది.

# 27వేల మందిని తొలగించిన టెక్ కంపెనీలు

**ముంబై, సెప్టెంబరు 5:** టెక్ కంపెనీలు తమ ఖర్చు తగ్గింపులు చేసుకోవడానికి భారీగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం, ఆగస్టు నెలలో కంపెనీలు దాదాపు 27వేల మందికిపైగా ఉద్యోగులను ఇంటికి సాగనంపాయి. ముఖ్యంగా ఇంటెల్, ఐబిఎం, సిస్కో వంటి పెద్ద కంపెనీలతో పాటు అనేక చిన్న స్టార్టప్‌లు ఈ జాబితాలో ఉన్నాయి. మొత్తం 40 కంపెనీలు ఒక్క నెలలోనే ఇన్ని లేఆఫ్‌లు చేపట్టడం విశేషం. అదే ఈ యేడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు దాదాపు 422 కంపెనీలు 1,36,000 కంటే ఎక్కువ మంది టెక్ ఉద్యోగులను తొలగించాయి. ఇది రంగంలో గణనీయమైన ఒత్తిడిని సూచిస్తుంది. కంప్యూటర్ చిప్‌లు తయారుచేసే ఇంటెల్ సంస్థ 15వేల ఉద్యోగాలను తొలగించింది. ఇది దాని శ్రామిక శక్తిలో 15శాతానికిపైగా సమానం. ఈ తొలగింపులు 2025 నాటికి 10 బిలియన్ల ఖర్చు తగ్గింపు ప్రణాళికలో భాగం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి అభివృద్ధి రంగాలపై దృష్టిసారించిన సిస్కో సిస్టమ్స్ దాదాపు 6వేల మంది ఉద్యోగులను లేదా దాని గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 7శాతం మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఐబిఎం చైనాలో తన పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను నిలిపివేయాలని నిర్ణయించుకుంది. దీంతో వెయ్యి మందికిపైగా తొలగింపులు చేసింది. జర్మన్ చిప్‌మేకర్ అయిన ఇన్ఫినియన్ 1,400ఉద్యోగాలను, యాక్షన్ కెమెరాతయారీదారు గోప్రో, దాని సిబ్బందిలో 15శాతం మందిని మొత్తం 140 మంది ఉద్యోగులను తగ్గించుకుంటుంది. ఈ తొలగింపులతో 2024 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన ఖర్చుల నుంచి నిర్వహన ఖర్చులను 50 మిలియన్లకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది.




# నష్టాల్లోనే స్టాక్ సూచీలు

**ముంబై, సెప్టెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో మన మార్కెట్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీఎయిర్‌టెల్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో నిఫ్టీ 25,150 పాయింట్లు దిగువన ముగిసింది. అమెరికా ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ఆగస్టు నెల జాబ్ డేటా త్వరలో వెలువడనుంది. దీనిపై ఇన్వెస్టర్లు దృష్టిసారించే అవకాశంఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తదనుగుణంగా వడ్డీరేట్లలో ఎంత శాతం కోత విధించాలనే దానిపై ఫెడ్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. సెన్సెక్స్ ఉదయం 82,469.79పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 82,130.44 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 151.48పాయింట్ల నష్టంతో 82,201.16పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ 53.60 పాయింట్లు నష్టపోయి 25,145.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.98గా ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటామోటార్స్, నెస్లేఇండియా, భారతీఎయిర్‌టెల్, ఎల్అండ్‌టి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, ఐటిసి, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73.32 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2544 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# వాణిజ్యం

## భారత్‌కు 10-20 చిప్ ప్లాంట్లు అవసరం: సెమీకాన్ సిఇఒ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** రాబోయే పదేళ్ల కాలంలో భారత్‌కు 10-20 చిప్‌ల తయారీ ప్లాంట్లు అవసరమని సెమికాన్ ఇండియా ఆర్గనైజర్ సెమీ ప్రెసిడెంట్, సిఇఒ అజిత్ మనోచా అన్నారు. ముఖ్యంగా భారత్‌లో ఫాక్స్‌కాన్, విస్ట్రాన్ సంస్థలు తయారీకి సిద్ధమవడంతో తైవాన్‌లో కూడా సెమి కండక్టర్ విభాగంలో పెట్టుబడులకు భారీగా ఆసక్తి పెరిగిందని మనోచా చెప్పారు. ఈ విభాగంలో పెరుగుతున్న వృద్ధిని గమనిఇస్తే మరో దశాబ్దంలో దేశీయంగా కనీసం 10-20 ఫ్యాబ్‌లు అవసరం అవ్వొచ్చని అంచనా కడుతున్నట్లు తెలిపారు. భారత్‌లో సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌కు మద్దతిచ్చేందుకు ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. మొదటిసారిగా అనేక కీలక కంపెనీలు భారత్‌కు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వ విధానాలు, భౌగోళిక రాజకీయ అంశాలు, పెట్టుబడి సామర్థ్యాలు భారత్‌కు అనుకూలంగా ఉన్న పరిస్థితిని




చూస్తున్నామని వివరించారు. ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులు భారత్‌కు వచ్చేందుకు వేఫర్ ఫాబ్రికేషన్ ప్లాంట్లు, చిప్ ప్యాకేజింగ్ ప్లాంట్ ఏర్పాటు వంటివి భారత్‌లో ప్రస్తుతం పెట్టుబడికి అనుకూలంగా ఉన్నాయి. టాటా ఎలక్ట్రానిక్స్, మైక్రాన్, సిజి పవర్, సుచి సెమికాన్, కేన్స్ టెక్నాలజీస్ వంటివి దేశంలో సెమికండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాయి. టాటా ఎలక్ట్రానిక్స్ దేశంలోనే మొట్టమొదటి పెద్ద వేఫర్ దేశంలో సెమీకండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాయి. టాటా ఎలక్ట్రానిక్స్ దేశంలోనే మొట్టమొదటి పెద్ద వేఫర్ ఫ్యాబ్రికేషన్ ప్లాంట్‌తో సహా రెండు యూనిట్లను ఏర్పాటు చేస్తున్న ఏకైక సంస్థ అని మనోచా వెల్లడించారు. కాగా సెమీ ఈ నెల 11-13 తేదీల్లో మొదటి ప్రపంచ సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ సెమికాన్ ఇండియా 2024 సదస్సును నిర్వహించనుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.